శ్రీ శంకరగురుభ్యో నమః

శ్రీశివానందలహరి

శ్రీ జగద్గురు శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారిచే
రచియింపఁబడినది.

బలిజేపల్లి లక్ష్మీకాంత కవిచే రచియింపఁబడిన
ఆంధ్రపద్యములతోడను
ప్రతిపదాంధ్రపదటీకాతాత్పర్యములతోడను
ముద్రింపఁబడినది.

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

1916

వెల 1—0—0]

[కాపీరైట్.

పుస్తకములు వలయువారు:—

గుంటూరు చంద్రికాముద్రాక్షరశాల, మేనేజరుగారికిగాని, లేక "క్రోవి వెంకటసుబ్బారావు, బుక్కుసెల్లరు, గుంటూరు" వారికి గాని వ్రాసి తెప్పించుకోవలయును.

పీఠిక

పీఠిక

శ్రీ జగద్గురు శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారిచే ముముక్షువులకుపయోగార్థమై రచియింపఁబడిన "శ్రీశివానందలహరి"లో నిక్కడకుఁ జిరకాలముక్రిందఁగొన్ని శ్లోకములఁదెనిగించితి. కార్యవశమున నేను ఓరుగల్లు (వరంగల్)నకుఁబోయినప్పుడు సంతతశివపూజాపరాయణులును నిరతాన్న ప్రదాతలును నుభయభాషాకవిమిత్రులును నగు శ్రీముదిగొండ శంకరార్యులవారిం దర్శించి వారికి నా తెనిఁగించిన పద్యముల వినిపింపఁగా నేతద్గ్రంథపరిసమాప్తికి వారు నన్నెంతయో

ప్రోత్సాహపఱచిరి. వారి ప్రోత్సాహమునకుఁదోడు మా యీజిల్లాలోఁ దహశ్శీల్దారుగారును ఆస్తికశిఖామణులునునగు బ్రహ్మశ్రీ పెద్దిభొట్ల నాగేశ్వరముగారీగ్రంథముద్రణమునకై కొంతసహాయముచేసి నా కుత్సాహముంగూర్చినందులకు వారికి నాకృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాఁడను. ఇఁక నాభాషాంతరీకరణమునఁగల గుణాగుణములను బండితులైన చదువరులే నిర్ణయింతురుగాక.

ఇట్లు,

గుంటూరు.

పండిత విధేయుఁడు,

[illegible]

శ్రీమచ్ఛంకరసద్గురుభ్యోనమః.

ప్రతిపదాంధ్రవ్యాఖ్యానపద్యసహితా

శివానందలహరీ.

శ్లో॥ కలాభ్యాం చూడాలంకృతశశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే
శివాభ్యా మస్తోకత్రిభువనశివాభ్యాం హృది పున
ర్భవాభ్యా మానందస్ఫురదనుభవాభ్యాం నతిరియం॥

టీక॥ కలాభ్యాం = వేదప్రసిద్ధసకలవిద్యాస్వరూపులును, చూడాలంకృతశశికలాభ్యాం; చూడా = శిఖలచేతను, అలంకృత = అలంకరింపఁబడిన, శశి=చంద్రునియొక్క, కలాభ్యాం=కళలుగలవారును, (అనఁగాఁజంద్రకళాతిశాయిశిఖావిశిష్టులని తాత్పర్యము) నిజతపఃఫలాభ్యాం; నిజ=స్వకీయములయిన, తపః=తపస్సులయొక్క

ఫలాభ్యాం= ఫలభూతులైనవారును (అనఁగాఁ బగస్వరతపఃఫలభూతులని తాత్పర్యము) భక్తేషు=స్వభక్తులయందు, ప్రకటితఫలాభ్యాం-ప్రకటిత = ప్రకటనచేయఁబడిన, ఫలాభ్యాం=ధర్మాదిఫలములు గలవారును, అస్తోకత్రిభువనశివాభ్యాం; అస్తోక = అతిశయమైన, త్రిభువన = ముల్లోకములకు, శివాభ్యాం= మంగళములు కలుగఁజేయువారును (అనఁగా మూఁడులోకములకు విశేషముగా శుభములను గలుగఁజేయువారలని తాత్పర్యము) హృది = మనస్సునందు, పునర్భవాభ్యాం= ధ్యానముచేయుటచేతఁ బుట్టుచుండువారును (అనఁగా ఎప్పుడెప్పుడు ధ్యానముచేయుచున్నారో అప్పుడప్పుడునూతనముగాఁ బుట్టుచుండెడువారని తాత్పర్యము) ఆనందస్ఫురదనుభవాభ్యాం- ఆనంద = ఆనందముతోడను, స్ఫురత్ =ప్రకాశించుచునుండెడు, అనుభవాభ్యాం = స్వరూపబోధకలిగినవారును అగు, శివాభ్యాం= పార్వతీపరమేశ్వరుల కొఱకు, ఇయం= ఈ నా సంబంధమయిన, నతిః = నమస్కారము, భవతు= అగును గాక,

శా॥ లలితామ్నాయకలాకలాపులు, శిఖాలంకారతారేట్కలా
కలితుల్ స్వీయతపఃఫలాయితులు భక్తవ్యక్తధర్మక్రియా
ఫలు లానంద రసానుభావులును, శశ్వద్విశ్వభద్రప్రదా
తలు హృద్ధ్యానపునర్భవుల్, శివులకు౯ దార్తు౯ నమోవాకముల్॥

తా. తమలోఁ దాము చేసిన యుగ్రతపస్సుచేత నొకరికొకరు ఫలముగా నర్ధనారీశ్వరమూర్తులై యెల్లలోకములకు శుభదాయకులై కర్మఫలప్రదాయకులై భక్తులు ధ్యానముచేయుపట్ల నిమిష నిమిషమునను వారలహృదయములయం దావిర్భవించుచు ముముక్షువుల కానందసాక్షాత్కారముల నొసఁగుచు సమస్తవిద్యాస్వరూపులయి యున్న యాగౌరీశంకరులకు నమస్కారము.

శ్లో॥ గళంతి శంభో! త్వచ్చరితసరితః కిల్బిషరజో
దళంతీ ధీకుల్యాసరణిషు పతంతీ విజయతామ్।
దిశంతీ సంసారభ్రమణ పరితాపోపశమనం।
వసంతీ మచ్చేతోహ్రదభువి శివానందలహరీ॥

టీక॥ హేశంభో = ఓసుఖకారణా! త్వచ్చరితసరితః—త్వత్ = నీయొక్క, చరిత = చరిత్రమనియెడు, సరితః = ప్రవాహమునుండి, గళంతీ = జారుచున్నదియును కిల్బిషరజోదళంతీ; కిల్బిష = పాపములనియెడు, రజః = పరాగమును, దళంతీ = ఛేదించుచున్నదియును, ధీకుల్యాసరణిషు; ధీ = బుద్ధులనియెడు, కుల్యా = కాలువలయొక్క, సరణిషు = మార్గములయందు, పతంతీ = పడుచున్నదియును, సంసారభ్రమణపరితాపోపశమనం; సంసార = జననమరణరూపమైన సంసారమందు, భ్రమణ = తిరుగుటచేఁబుట్టిన, పరితాప = దుఃఖముయొక్క, ఉపశమనం = శాంతిని, దిశంతీ = ఇచ్చుచున్నదియు, మచ్చేతోహ్రదభువి; మత్ = నాయొక్క, చేతః = చిత్తమనియెడు, హ్రద = మడుగుయొక్క, భువి = భూమియందు, వసంతీ = ఉండునదియునగు, శివానందలహరీ; శివ = పార్వతీపరమేశ్వరులచేతఁబుట్టింపఁబడిన, ఆనంద = సంతోషముయొక్క, లహరీ = ప్రవాహము, విజయతాం = సర్వోత్కృష్టముగానుండుగాక.

మ॥ కుశలత్వచ్చరితాపగల్ వెడలుచున్, ఘోరాఘపాంసుచ్ఛటా
ప్రశమప్రౌఢివహించి, బుద్ధియనుకాల్వంబారి, సంసారదు
ర్వ్యశసంతాపమడంచి, మామకమనఃపద్మాకరంబందు ని
ల్చు శివానందసుధాప్రవాహము రహించున్ శ్రీజయోత్కృష్టతన్॥

తా. ఓశంకరా! భక్తపరిపాలనాది రూపములగు నీచరిత్రములు మహానదులు. వానినుండి స్రవించి పాఱుచు పాపములనియెడు దుమ్ములనణఁచుచున్న యీశివానందలహరి బుద్ధియను పిల్లకాలువగుండ వచ్చి సంసారసంతాపము శాంతిపఱచుచు నాహృదయమను పెద్దచెఱువులోఁబడినది. ఇది యిఁకనెన్నఁడును వీడకుండ స్థిరముగానుండునట్లనుగ్రహింపుము.

శ్లో॥ త్రయీవేద్యం హృద్యం త్రిపురహర మాద్యం త్రిణయనం
జటాభారోదారం చలదురగహారం మృగధరమ్
మహాదేవం దేవం మయి సదయభావం పశుపతిం
చిదానందం సాంబం శివమతివిడంబం హృదిభజే॥

టీక॥ అహం=నేను, త్రయీవేద్యం; త్రయీ = వేదత్రయముచేతను, వేద్యం = తెలుసుకొనఁదగినవానిని, హృద్యం = మనోజ్ఞుఁడైనవానిని, త్రిపురహారం = స్థూలాదిశరీరత్రయనాశకుఁడైనవానిని, ఆద్యం = ఆదియందుఁబుట్టినవానిని, త్రిణయనం = మూడుకన్నులుకలిగినవానిని, జటాభారోదారం; జటా = జడలయొక్క, భార = భారముచేతను, ఉదారం = గంభీరుఁడైనవానిని, చలదురగహారం; చలత్ = కదలుచున్న, ఉరగ = సర్పములనియెడు, హారం = భూషణములుగలిగినవానిని, మృగధరం = లేడినిధరించినవానిని, మహాదేవం; మహత్ = గొప్పైన, దేవం = దేవుఁడైనవానిని, దేవం = ఆనందరూపుఁడైనవానిని,మయి= నాయందు, సదయభావం-సదయ = దయతోఁగూడుకొన్న, భావం = భావముకలిగినవానిని, పశుపతిం = బ్రహ్మాదిలోకపాలకుఁడైనవానిని, చిదాలంబం- చిత్ = స్వరూపజ్ఞానమునకు, ఆలంబం=సాధనుఁడైనవానిని, సాంబం = పార్వతీదేవితోఁగూడియున్నవానిని, అతివిడంబం = ప్రాప్తకాలానుకారియైనవానిని, శివం = ఈశ్వరుని, హృది=మనస్సునందు, భజే = సేవించుచున్నాను.

సీ॥ ప్రాఁబల్కుల నెఱుంగఁబడువానిఁదొలివానిఁ
దనివిదీరఁగఁజూడఁ దగినవాని
పెంజడల్దాల్చి యొప్పిదముసూపెడువానిఁ
జిలువపేరులఁబూని చెలఁగువాని
మూఁడుకన్నులవాని, లేడిఁదాల్చినవానిఁ
ద్రిపురంబులహారించు తేజువాని
ఆనందమయమైన యాకృతిగలవానిఁ
గరుణామతిఁ నన్ను గాచువాని
గీ॥ అఖిలభూతంబులకుఁ బతియైనవాని
వేల్పులకునెల్ల వేల్పుగా వెలయువానిఁ
దనదుసామేన సత్తితోఁ దనరువాని
నతివిడంబుఁజిదాలంబు నాత్మఁదలఁతు॥ 3

తా॥ అనఁగా శివునియొక్క సంతోషమునకు ఆయనను భజనసేయుటయే మూలమవుటవలన తద్భజనమును జేయుచున్నానని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ సహస్రం వర్తంతే జగతి విబుధాః క్షుద్రఫలదా
నమన్యే స్వప్నే వా తదనుసరణం తత్కృతఫలమ్
హరిబ్రహ్మాదీనామపి నికటభాజా మసులభం
చిరంయాచే శంభో! శివ! తవపదాంభోజ భజనం॥ 4

టీక॥ జగతి=లోకమందు, క్షుద్రఫలదాః-క్షుద్ర = తుచ్ఛమైన, ఫలదాః=ఫలమునిచ్చెడు, విబుధాః=దేవతలు, సహస్రం=వేలకువేలు, వర్తంతే=ఉండుచున్నారు, అహం = నేను, స్వప్నేవా=కలయందైనను, తదనుసరణం-తత్ = ఆదేవతలయొక్క, అనుసరణం = అనుసరణమును, తత్కృతఫలం-తత్ = ఆదేవతలచేతను, కృత=చేయఁబడిన, ఫలం=ఫలమును, నమన్యే = తలఁపను, కింతు = ఇఁకనేమన, నికటభాజాం; నికట = సమీపమును, భాజాం=పొందుచున్నట్టి, హరి

బ్రహ్మాదీనామపి ; హరి = విష్ణువు, బ్రహ్మ = బ్రహ్మయును, ఆదీనామపి = మొదటఁగలిగిన దేవతలకు, అసులభం = దుర్లభమైనట్టి, హేశంభో = ఓసుఖకరుఁడవైన ఈశ్వరుఁడా, తవ = నీయొక్క, పదాంభోజభజనం = పదాంభోజ = పాదారవిందములయొక్క, భజనం = సేవను, చిరం = తడవుగాను, యాచే = యాచనసేయుచున్నాను.

మ॥ తలఁపన్ వేల్పులకేమి? క్షుద్రఫలదాతల్ పెక్కుఱున్నారు నే
ఁగలనే దత్పులకున్ తదీయభజనన్ గాంక్షింప నిత్యంబు చెం
తల సేవించు విరించికైన హరికైనన్ దుర్లభంబౌ భవ
ల్లలితంపుంజరణాబ్జదాస్యమున కాలంబించెదన్ శంకరా॥ 4

తా॥ అనఁగా సమస్తదేవతలకంటె శివోత్కృష్టము అతిశయమయినదని యెంచి ఆయనయొక్క పాదసేవను జేయుటకు ఆశివుని నే యాచించుచున్నానని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ స్మృతౌ శాస్త్రే వైద్యే శకునకవితాగానఫణితౌ
పురాణే మంత్రే వా స్తుతినటనహాస్యేష్వచతురః

కథం రాజ్ఞాం ప్రీతిర్భవతిమయికోహం పశుపతే!
పశూంమాం సర్వజ్ఞ ప్రథితకృపయా పాలయవిభో॥ ౧౪

టీక॥ స్మృతౌ = మన్వాదిస్మృతిసమూహములయందును, శాస్త్రే = తర్కవ్యాకరణాదిశాస్త్రములయందును, వైద్యే = వైద్యశాస్త్రమునందును, శకునకవితాగానఫణితౌ; శకున = ప్రయాణాదికాలములయందుఁ గాకగరుడజంబుకాదులయొక్క స్వవ్యాప సవ్యగమన విధినిషేధశాస్త్రముయొక్కయు, కవితా = కవిత్వముయొక్కయు, గాన = సంగీతముయొక్కయు, ఫణితౌ = వాక్కునందును, పురాణే = శైవవైష్ణవాదిపురాణములయందును, మంత్రేవా = మంత్రశాస్త్రమునందును, స్తుతినటనహాస్యేష్వచతురః స్తుతి = ముఖస్తవములయందును, నటన = నాట్యములయందును, హాస్యేషు = హాస్యములయందును, అచతురః = అసమర్థుఁడను.(తస్మాత్ = అందువలన) రాజ్ఞాం = రాజులకు, మయి = నాయందు, కథం = యేప్రకారముగా, ప్రీతిః = ప్రేమ, భవతి = అగుచున్నది (అతః = అందువలన) హేపశుపతే = ఓసర్వప్రభుఁడవైనఈశ్వరా;

హే ప్రథిత = ఓయిసుప్రసిద్ధుఁడా; పశుం = పశుస్వరూపుఁడనైన, మాం = నన్ను, కృపయా = కరుణచేత, పాలయ = రక్షింపుమా.

ఉ॥ స్మృతిశాస్త్రశ్రుతిహాస్యగానకవితానృత్త్యాదితంత్రంబులన్
జతురత్వంబు నెఱుంగ నన్నునృపు లేచందానఁ బ్రేమింతురో
పతి! సర్వజ్ఞ! శ్రుతిప్రథా! నను బశుప్రాయున్ గృపావైభవో
న్నతిఁ బాలింపఁగదయ్య శ్రీపశుపతీ! జ్ఞానప్రసన్నాకృతీ! ॥ 5

తా॥ అనఁగా సకలశాస్త్రములనభ్యసించిఁ రాజులయొక్క యాశ్రయముసంపాదించుకొని, కుటుంబపోషణముచేసికొనవలయునను తాత్పర్యములేదు. శాస్త్రపరిజ్ఞానహీనుఁడనగు అసమర్థుఁడను కాననాయందు రాజులకుఁ బ్రీతికలుగనేరదు. నీకటాక్షము నే యపేక్షించుచున్నాను. రక్షింపుము అని తాత్పర్యము.

శ్లో॥ ఘటోవా మృత్పిండోప్యణురపిచ ధూమోగ్నిరచలః
పటోవా తంతుర్వా పరిహరతికిం ఘోరశమనం

వృథాకంఠక్షోభంవహసి తరసాతర్కవచసా
పదాంభోజం శంభోర్భజ పరమసౌఖ్యం వ్రజ సుధీః॥౬

టీక॥ హేసుధీః = ఓయిమంచిబుద్ధిగలవాఁడా, ఘటోవా = కుండగాని, మృత్పిండోపి = మట్టిముద్దగాని, అణురపి = పరమాణువుగాని, ధూమః = పొగగాని, అగ్ని = అగ్నిగాని, అచలః = పర్వతముగాని, పటోవా = వస్త్రముగాని, తంతుర్వా = దారముగాని, తర్కశాస్త్రమునందువ్యవహరింపఁబడియెడునివి, ఘోరశమనం = ఘోర... భయంకరుఁడైనట్టి, శమనం = యముని, పరిహరతికిం = పరిహరించుచున్నదా యేమి, తర్కవచసా = తర్కశాస్త్రవాక్కుచేతను, వృథా = వ్యర్థము, కంఠక్షోభం = గళశ్రమమును, త్వం = నీవు, వహసి = వహించుచున్నావు, శంభోః = శివునియొక్క పదాంభోజం = అంఘ్రికమలమును, భజ = సేవింపుమా. తరసా = శీఘ్రముగాను, పరమసౌఖ్యం = మోక్షసామ్రాజ్యసౌఖ్యమును, వ్రజ = పొందుమా.

మ॥ ఘటమో మృణ్మయపిండమో యణువులో గాఁ వంబొ ధూమంబొ గ్నులో
పటమో దారమొ ఘోరకాలునిఁ హరింపఁ జాలునే ! యేటికీ
కటువక్రోద్భటతర్క వాదములచేఁ గంఠశ్రమంబొందఁ నిం
తటనైనన్ సుఖియింపుమా శివపదధ్యానంబునన్ సన్మతీ !॥ 6

తా॥ అనఁగా ఓయిమంచిబుద్ధిగలవాఁడా వృథాగాఁ దర్కవాక్యములచేతఁ గంఠశోభము జేయఁగా నావాక్యములు యమబాధనెట్లు శాంతిపొందించును పొందింపనేరవు గాన శివపాదభజనమును జేయుమా మోక్షమును బొందెదవని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ మనస్తే పాదాబ్జే నివసతు వచస్తోత్రఫణితౌ
కరశ్చాభ్యర్చాయాం శ్రుతిరపి కథాకర్ణనవిధౌ
తవధ్యానే బుద్ధిర్నయనయుగళం మూర్తివిభవే
పరగ్రంథాన్కైర్వా పరమశివజానేపరమతః॥ 7

టీక॥ హేపరమశివ = ఓయిసాంబశివుఁడా, తే = నీయొక్క, పాదాబ్జే = చరణకమలమందు, మనః = చిత్తము, నివసతు = ఉండుఁగాక, వచః = వాక్కు స్తోత్రఫణితౌ; స్తోత్ర = స్తుతియొక్క, ఫణితౌ = వాక్కునందు, నివసతు = ఉండుఁగాక, కరః = హస్తము, అభ్యర్చాయా = నీయొక్క పూజయందు, నివసతు = ఉండుఁగాక శ్రుతిరపి = శ్రవణమును, కథాకర్ణనవిధౌ; కథా = నీకథలయొక్క, ఆకర్ణన = వినటయొక్క, విధౌ = విధియందు, నివసతు = ఉండుఁగాక, బుద్ధిః = బుద్ధి, తవ = నీయొక్క, ధ్యానే = ధ్యానముసేయుటయందు, నివసతు = ఉండుఁగాక, నయనయుగళం; నయన = నేత్రములయొక్క, యుగళం = ద్వంద్వము, మూర్తి = నీస్వరూపముయొక్క, విభవే = వైభవమందు, నివసతు = ఉండుఁగాక, అతః = అందువల్లనుండి కైర్వా = ఏకారణములచేతనైన, పరగ్రంథాన్; పర = యితరములైన, గ్రంథాన్ = గ్రంథములను, జానే = గుర్తెఱుగుచున్నాను,

శా॥ నీపాదాబ్జములన్ మనంబు మఱియున్ నిన్నాడఁగా వాక్కులున్
నీపూజావిధియందుహస్తము చెవుల్ నీసత్కథాకర్ణన
వ్యాపారంబున బుద్ధిసంతతభవద్ధ్యానంబునన్ దృష్టి నీ
రూపశ్రీనివసింప నెల్లెఱుఁగ నేర్తున్ ద్వత్పరగ్రంథముల్॥

తా॥ అనఁగా మనస్సు మొదలైన ఆటింద్రియములాఱు విధముల నీసేవచేయుచుం డఁగా వేరేమరియొక గ్రంథార్థముల నే యింద్రియములచేతఁ దెలిసికొనుచున్నాను నామనస్సు మొదలగు నంతరింద్రియ బహిరింద్రియములన్నియు నీసేవదక్కమరియొండు సేవ సేయకయుండుఁగాక యని తాత్పర్యము.

శ్లో॥ గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే
విశాలే శైలేచ భ్రమతి కుసుమార్థం జడమతిః
సమర్ప్యైకం చేత స్సరసిజ ముమానాథ! భవతే
సుఖేనావస్థాతుం జనఇహ నజానాతి కిమహో॥

టీక॥ గభీరే = లోతైన, సాకారే = తటాకమునందును, విజనే = జనశూన్యమైన, ఘోరవిపినే = క్రూరమృగములచేభయంకరమైనయరణ్యంబునందును, విశాలే = విస్తీర్ణమైన, శైలేచ = పర్వతమునందును, జడమతిః; జడ = మూఢమైన, మతిః = బుద్ధిగలవాఁడు, కుసుమార్థం = పుష్పప్రయోజనముకలుగునట్లుగా (పుష్పములకొఱకై యనుట) భ్రమతి = తిరుగుచున్నాఁడు, హే ఉమానాథ, పార్వతీదేవికిఁబతివైన ఓఈశ్వరుఁడా, ఏకం = ఒకటైన, చేతస్సరసిజం; చేతః = మనస్సనియెడు, సరసిజం = పద్మమును, భవతే = నీకొఱకు, సమర్ప్య = సమర్పించి, సుఖేన = సుఖముతో, ఇహ = ఇచ్చటను, అవస్థాతుం = నిశ్చలుఁడుగానుండుకొఱకు, నజానాతి = ఎఱుఁగఁడు, కిమహో = ఏమాశ్చర్యము.

ఉ॥ ఊరక సంచరించు విజనోగ్రపుఁగానలఁ గోనలఁ గాసరో ౭
వారములందు నీకుఁ బ్రసవంబులఁ దేర జడుండహో! భవా

నీరమణీమనోహర! వినిశ్చలుఁడై యిటనుండియే మన
స్సారసమొంతు నీకొసఁగు సౌఖ్యపుదారియెఱుంగఁడేకదా॥ 8

తా॥ అనఁగా మూఢుఁడు తనమనఃకమలమును నీశ్వరార్పణముచేసిసుఖింపనేరక పుష్పార్థమై పర్వతములు అరణ్యములు మొదలగు ప్రదేశములసంచరించుచున్నాఁడు. బహుదేశసంచారముకన్న నేకదేశమునందుండి చిత్తముభగవదర్పితముచేసి కైవల్యంబునొందనగునని తాత్పర్యము.

శ్లో॥ యథాబుద్ధిశ్శుక్తౌ రజతమితి కాచాశ్మని మణిః
జలేపైష్టేక్షీరం భవతి మృగతృష్ణాసు సలిలం
తథా దేవభ్రాంత్యా భజతి భవదన్యం జడజనః
మహాదేవేశ! త్వాం మనసిచ నమత్వా పశుపతే! 9

టీక॥ హేమహాదేవ=ఓదేవాధిదేవా, హేఈశ=ఓపరమశివా, హేపశుపతే=ఓసకలభూతనాయకా, త్వాం=నిన్ను, మనసి=మనస్సునందు, నమత్వా=తెలి

నీకొనక, జడజనః = మూర్ఖజనుఁడు, శుక్తౌ=ముత్తెపుఁజిప్పయందు, రజతమతి = వెండియని, కాచాశ్మని = గాజురాతియందు, మణిః=మాణిక్యమని, పైష్టే=పిండిసంబంధమైన, నీరే = నీటియందు, క్షీరం = పాలని, మృగతృష్ణాసు=ఎండమావులయందు, సలిలం = నీరని, యథా=ఏప్రకారముగా, బుద్ధిః=మతి, భవతి = అగుచున్నదో, తథా=ఆప్రకారముగా, దేవభ్రాంత్యా=దేవుఁడనుభ్రాంతిచేత, భవదన్యం;భవత్ = నీకంటె, అన్యం = ఇతరుని, భజతి = భజించుచున్నాఁడు॥

మ॥ నిను నీశుఁగా మదిఁ దానెఱుంగక, భవానీనాథ! ముత్తెంపుఁజి
ప్పను రూప్యంబని, గాజురత్నమనియుఁ బైష్టంబునీరంబు పా
లని, నీరంబని యెండమావులను భ్రాంత్యాధీనుఁడౌరీతి నె
వ్వనినో యన్యుభజించు మూఢమతి దేవభ్రాంతి లోకేశ్వరా! ॥ 9

తా॥ మూర్ఖులు శివతత్త్వమెఱుంగక చిల్లరదేవతలను గొలుతురు. సర్వోత్కృష్టమైనది శివతత్త్వమే అని, తాత్పర్యము.

శ్లో॥ నరత్వం దేవత్వం నగవనమృగత్వం మశకతా
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాదిజననం
సదా త్వత్పాదాబ్జస్మరణపరమానందలహరీ
విహారాసక్తంచే ద్ధృదయ మిహకింతేన వపుషా॥ 10

టీక॥ నరత్వం = మనుష్యభావమును, దేవత్వం = దేవభావమును, నగవనమృగత్వం = పర్వతారణ్యమృగభావములనేదేనియు, మశకతా = దోమజన్మమును, పశుత్వం= పశుభావమును మొదలగు, జననం = పుట్టుక (మమ = నాకు) భవతు = ప్రాక్తనకర్మాధీనమువలననగుఁగాక (మే = నాయొక్క) హృదయం = చిత్తము, ఇహ = పూర్వోక్తములయిన ఈనరాదిజన్మములయందు, సదా = యెల్లప్పుడు, త్వత్పాదాబ్జస్మరణపరమానందలహరీవిహారాసక్తం ;త్వత్ = నీయొక్క = పాదాబ్జ = చరణారవిందములయొక్క, స్మరణ=స్మరించుటయను, పరమ= ఉత్కృష్టమైన, ఆనంద = సంతోషముయొక్క, లహరీ=ప్రవాహముయొక్క, విహార=విహరించుటయందు, ఆసక్తం=ఆస

_క్తిగలది, భవతు = అగుఁగాక (ఏవం = ఈప్రకారముగా) చేత్ = అయినచో, తే
న = ఆ, వపుషా = శరీరములచేత, కిం = ఏమిప్రయోజనము.

చ॥ నరసురశైలకీటకవనద్విజ గోమృగతాదిజన్మముల్
పరగిననేమి? చిత్తము భవత్పదపంకజసేవనాసుఖో
త్తరలహరీవిహారవిహితంబగునంత నిరూఢవృత్తియే
దొరకినఁగా శరీరములతోఁ బనియేమి? భవాబ్ధిపోతమా! ॥ 10

తా॥ అనఁగాఁబూర్వజన్మమునందుఁజేయఁబడిన పాపపుణ్యకర్మాధీనమువలనఁబ
శుపక్ష్యాదిజన్మములేని మనుష్యాదిజన్మములేనిసంభవించినను నేజన్మమునందైనఈశ్వరచర
ణారవిందధ్యానబ్రహ్మానందానుభవముకలిగియుండునేని యేపుట్టుకయైనను నొక్కటే
అని తాత్పర్యము.

శ్లో॥ వటుర్వా గేహీవా యతిరపి జటీవా తదితరో
నరోవా యఃకశ్చిద్భవతు భవ! కిం తేన భవతి

21

యదీయం హృత్పద్మం యది భవదధీనం పశుపతే!
తదీయ స్త్వం శంభో! భవసి భవభారంచ వహసి॥ 11

టీక॥ వటుర్వా=బ్రహ్మచారియైననేమి, గేహీవా=గృహస్థయిననేమి, యతిరపి=సన్యాసియైననేమి, జటీవా=జడదారియైననేమి, తదితరః=వీరుగాకమరియొకఁడైననేమి, కశ్చిత్ వా=ఒకానొకఁడు, భవతు=అగుఁగాక తేన=అందుచేత, హేభవ=ఓశంభుఁడా! కిం=ఏమి, భవతి=అగుచున్నది, హేపశుపతే=సకలభూతములకునాయకుఁడవైనఓఈశ్వరుఁడా, యదీయం=ఏసంబంధమైన,హృత్పద్మం=హృదయకమలము, భవదధీనంయది=నీయధీనమైనచో,తదీయః=ఆసంబంధుఁడవైనవాఁడవు త్వం=నీవు, భవసి=అగుచున్నావు, హేశంభో=సుఖకరుఁడవైనఈశ్వరుఁడా,త్వం=నీవు,భవభారంచ=(వాని) సంసారభారమును, వహసి=వహించుచున్నావు.

మ॥ వడుగో, గేహియొ, జోగియో, జటియొ యెవ్వండో యొకండేటికా
గొడవెవ్వానిమనస్సరోరుహము నీకుం బ్రాప్తమో వానినై

య్యుఁ డవై యుండుటె కాక, యింకను దదీయోదగ్రసంసారపుం
బెడదల్ నీవె భరింతువయ్య కరుణాబ్ధీ ! సర్వభూతేశ్వరా !॥ ॥

తా॥ బ్రహ్మచర్యమో, గార్హపత్యమో వానప్రస్థమో, సన్యాసమో, యీనాలుగాశ్రమములలోనే యాశ్రమమునందుండినవాఁడైన నేమి. యెవఁడు తనమనః పద్మమును భగవంతునకు సమర్పించుచున్నాఁడో వాఁడు కైవల్యముఁ జెందుచున్నాఁడు. ఆశ్రమములలో నేమియు లేదని తాత్పర్యము.

శ్లో॥ గుహాయాం గేహేవా బహిరపి వనేవాద్రిశిఖరా
జలేవా వహ్నౌవా వసతు వసతేః కింవద ఫలం
సదాయస్యైవాంతఃకరణమపి శంభో! తవపదే
స్థితంచే ద్యోగో సౌ సచ పరమయోగీచ స సుఖీ॥ 12

టీక॥ గుహాయాం = పర్వతగుహయందుఁ గాని, గేహేవా = గృహమునందుఁ గాని, బహిరపి = బాహ్యప్రదేశమునఁగాని, వనేవా = అరణ్యమునందుఁగాని, అద్రిశిఖ

రౌ = కొండకోనయందుఁగాని, జలేవా = జలమునందుఁగాని,వహ్నౌవా = అగ్నియం దుఁగాని, వసతు = వాసముచేయుఁగాక, వసతేః = వాసముచేయుటవలన, కింఫలం = ఏమిప్రయోజనము, వద = చెప్పుము, అంతఃకరణమపి = అంతరింద్రియమైనను, హేశంభో = ఓసుఖకరుఁడా, సదా = ఎల్లప్పుడు, తవ = నీయొక్క పదే = పదము నందు, స్థితంచేత్ = ఉన్నయెడల, అసౌ = ఇది, యోగః = శివయోగము, సచ = అట్లు నీపాదారవిందములయందుంచిన మనస్సుగల పురుషుఁడు, యోగీచ = నిర్వికల్పకసమాధిగలయోగియు (సచ = అతఁడు) సుఖీచ = బ్రహ్మానందానుభవముగలవాఁడును అగుచున్నాఁడు.

మ॥ గిరికూటంబునఁ,జిచ్చునన్,వనగుహాగేహంబులన్,నీళులన్
నరుఁడెందేని వసించుఁగాక ఫలమానాయంతమాత్రంబునన్?
నిరతం బెవ్వనియంతరింద్రియముగానీ త్వత్పదన్యస్తమై
తిరమై యుండునొ యోగ మూతఁడె కపర్ది! యోగియున్ భోగియున్ ।

తా॥ కొండగుహయందుగాని పంచాగ్నిమధ్యమందుగాని యరణ్యమునందుగాని యున్నంతమాత్రమున ప్రయోజనములేదు. ఎక్కడనున్నను మనస్సునీశ్వరార్పణముచే యుటే యోగము. అట్లుచేసినవాఁడే బ్రహ్మజ్ఞాని అని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ అసారే సంసారే నిజభజనదూరే జడధియా
భ్రమంతం మామంధం పరమకృపయా పాతుముచితం
మదన్యః కోదీన స్తవకృపణరక్షాతినిపుణః
త్వదన్యః కోవా మే త్రిజగతి శరణ్యఃపశుపతే! 13

టీక॥ హేపశుపతేఁ = ఓసకలభూతాధిపతీ, అసారే = సారహీనమైనట్టియు నిజభజనదూరే; నిజ=స్వస్వరూపుఁడైన యీశ్వరునియొక్క,భజన = ధ్యానించుటయే, దూరే=దూరముగాఁగలట్టియునగు, సంసారే = సంసారమునందు,జడధియా = వివేకశూన్యమైబుద్ధితో, భ్రమంతం = తిరుగుచున్నట్టి,అంధం = ఆత్మానాత్మపరిజ్ఞానశూన్యుడనయిన, మాం = నన్ను, పరమకృపయా = మిక్కిలిదయతో, పాతుం = రక్షించుటకొఱకు

ఉచితము = యుక్తము, దీనః = సంసారపరితప్తుఁడైనదీనుఁడు, మదన్యః; మత్ = నాకంటె, అన్యః = వేఱొకఁడు, తవ = నీకు, కః = యెవఁడు (అస్తి = కలఁడు) కృపణరక్షాతినిపుణః; కృపణ = దీనులయొక్క, రక్షా = సంరక్షించుటయందు, అతినిపుణః = మిక్కిలిసమర్థుఁడైనవాఁడు, త్వదన్యః; త్వత్ = నీకంటె, అన్యః = ఇతరుఁడు, మే = నాకు, త్రిజగతి = త్రిజగములయందు, శరణ్యః = రక్షింపఁదగినవాఁడు, కః = యెవఁడు (అస్థి = కలఁడు)

శా॥ సారంబేమియులేక, త్వద్భజనవాంఛాదూరమౌ, ఘోరసం
సారంబందు భ్రమించునంధుని ననున్ మన్నింపఁజెల్లున్ గృపన్
లేరేనీకిఁకనన్ను వంటికృపణుల్ నీకంటె దీనావన
ప్రారంభుల్ త్రిజగంబులన్ మనుపువారల్ నాకు లేరీశ్వరా!॥ 13

తా॥ అనఁగా సారహీనమైన సంసారమున మునింగిన నాకంటెనన్యుఁడు నీకెవఁడు రక్షింపఁదగినవాఁడు. లోకములయందు దీనులరక్షింప నీకంటెనన్యుఁడు నాకెవఁడుగలఁడు. కాబట్టి నన్నురక్షించుట యుక్తము అని తాత్పర్యము.

శ్లో॥ ప్రభుస్త్వం దీనానాంఖలు పరమబంధుః పశుపతే!
ప్రముఖ్యోఽహం తేషామపి కిముత బంధుత్వ మనయోః
త్వయైవక్షంతవ్యా శ్శివ! మదపరాధాశ్చ సకలాః
ప్రయత్నాత్కర్తవ్యం మదవనమియం బంధుసరణిః॥ 14

టీక॥ హేపశుపతే = ఓయీశ్వరుఁడా, త్వం = నీవు, ప్రభుః = (దీనభావనివర్త నుఁడవగు) ప్రభుఁడవు (కావుననే) దీనానాం = దీనులకు, పరమబంధుఃఖలు; పరమ = శ్రేష్ఠుఁడవైన, బంధుఃఖలు = బాంధవుఁడవుకదా, తేషాం = ఆదీనులలో, అహం = నేను, ప్రముఖ్యః = మొదటివాఁడను, అనయోః = మనకు, బంధుత్వం = చుట్టఱికము, కిముత = వేఱేచెప్పవలసినదేమి? హేశివ = ఓఆనందస్వరూపుఁడా, సకలాః = సమస్తములైన, మదపరాధాః; మత్ = నాయొక్క, అపరాధాః = నేరములు, త్వయైవ = నీచేతనే, క్షంతవ్యాః = క్షమింపఁదగినవి, మదవనం; మత్ = నాయొక్క, అవనం = రక్షణము, ప్రయత్నాత్ = యత్నమువలన, కర్తవ్యం = చేయఁదగినది, ఇయం = ఇది, బంధుసరణిః = చుట్టఱికపుపద్ధతి.

శా॥ ఆపద్బంధుఁడవౌ ప్రభుండవుగదా, యీలాటియాపన్నులం
దే ప్రాముఖ్యుఁడనే నీకన్ మనకుం దండ్రీ! బంధుభావంబు వే
ఱే పల్కంబనిలేదుగాన శివ! నీవే సైఁచినానేరముల్
కాపాడందగు నెట్టులైన నిదియే కా బంధుమార్గంబనన్॥ 14

తా॥ ఓ ఈశ్వరుఁడా నీవు దీనబాంధవుఁడవు ప్రభుఁడవు నేనో దీనులలో నగ్రేసరుఁడను, కాబట్టి మనచుట్టరికము చెప్పనక్కరలేదు. నేను నీకు చాలాదగ్గర చుట్టమును కాబట్టి నన్ను రక్షింపుము అని తాత్పర్యము.

శ్లో॥ విరించి ర్దీర్ఘాయు ర్భవతు భవతా!తత్పరశిర
శ్చతుష్కం సంరక్ష్యం సఖలు భువి దైన్యంలిఖితవాన్
విచారః కోవా మాం విశద!కృపయా పాతి శివ! తే
కటాక్షవ్యాపర స్స్వయమపిచ దీనావనపరః॥ 15

టీక॥ హేవిశద = ఓనిర్మలస్వరూపా, విరించిః = బ్రహ్మ, దీర్ఘాయుః = చిరాయుష్మంతుఁడు, భవతు = అవుఁగాక, భవతా = నీచేతను, తత్పరశిరశ్చతుష్కం; తత్ = ఆపంచమశిరస్సుకంటె, పర = యితరమైన. శిరః = శిరస్సులయొక్క, చతుష్కం = నాలుగు, సంరక్ష్యం = రక్షింపఁదగినవి, సః = ఆబ్రహ్మ, భువి = భూలోకమందు, దైన్యం = దీనభావమును, లిఖితవాన్ ఖలు = వ్రాసినాఁడుకదా, దీనావనపరః; దీన = దీనులయొక్క, అవన = రక్షించుటయందు, పరః = ఆసక్తమైన తే = నీయొక్క, కటాక్షవ్యాపారః; కటాక్ష=క్రేగంటిచూపులయొక్క, వ్యాపారః = వ్యాపారము, స్వయమపి=తనకుఁదానుగానే, మాం = నన్ను, రక్షతి=రక్షించుచున్నది, విచారః=విచారము, కోవా=యేమున్నది.

మ॥ భువి దైన్యంబులిఖించునాతనిశిరంబుల్ నాలుగేనిల్పి శ్రీ
శివ! దీర్ఘాయువుగా నొనర్చుము విరించిన్ మాకుఁగాసంత దా

నీ విచారంబదియేల సంతతము దీనత్రాణపారీణమౌ
భవదీయోరుకటాక్షపుంబ్రకృతియే పాలింపఁదా నైననుఁ ॥ 15

తా॥ ఎల్లప్పుడు స్వయముగా దీనులనురక్షించుటయందు. నాసక్తమైననీకటాక్షము ననురక్షించుచుండగా బ్రహ్మయొక్క దీనపువ్రాఁతనన్నేమిచేయఁగలదు బ్రహ్మ దీర్ఘాయువుగానుండనిమ్ము అని తాత్పర్యము.

శ్లో॥ ఉపేక్షానోచేత్ కిన్నహరసి భవద్ధ్యానవిముఖాం
దురాశాభూయిష్ఠాం విధిలిపి మశక్తోయది భవాన్
శిరస్తద్వైధాత్రం ననఖలు సువృత్తం పశుపతే!
కథంవా నిర్యత్నం కరనఖముఖేనైవ లులితం॥ 16

టీక॥ హేపశుపతే = ఓఈశ్వరా, (మదవనే = నారక్షణమునందు) ఉపేక్షా = అసక్త, నోచేత్ = లేకపోయినచో, దురాశాభూయిష్ఠాం; దురాశా = దుష్టవిషయేచ్ఛలచేత, భూయిష్ఠాం = మిక్కిలివిస్తారమైనదికనుక నే, భవద్ధ్యానవిముఖాం; భవత్ =

నీయొక్క, ధ్యాన = చింతననుండి, విముఖాం = మరలినదియగు, విధిలిపిం = బ్రహ్మ వ్రాతను, కిం = ఏల, నహరసి = తుడిచివేయకున్నావు, అశక్తోయది = (అందుకు)సమర్థుడవుకానిచో, భవాన్ = నీవు, ననఖలు = గోటితోగిల్లశక్యముకానిదియు, తత్ = ఆసుప్రసిద్ధమైన, వైధాత్రం = విధాతృసంబంధమైన, శిరః = (పంచమ)శిరస్సును, నిర్యత్నం = అప్రయత్నముగా, కరనఖముఖేనైవ; కర = హస్తముయొక్క, నఖ = గోటియొక్క, ముఖేనైవ = కొనచేతనే, కథంవా = యెట్లుగా, లులితం = గిల్లివేయఁబడినది.

మ॥ నను రక్షింప నుపేక్షయే కలుగకున్న న్నీకు,నత్యాశలన్
నిను ధ్యానింపఁగనీని బ్రహ్మలిపినేని న్మార్పవే? చేతగా
దనినన్ గోటికశక్యమై దృఢతరంబౌనల్వమో మెట్లుగా
న్స్వనఖాగ్రంబునగిల్లినాఁడవు మహేశా!నీవునిర్యత్నతన్?॥

తా॥ ఓపరమేశ్వరుఁడా నన్నురక్షించుటయందుపేక్షచేయుచున్నావు. లేనిచో దురాశాభూయిష్ఠమైన బ్రహ్మవ్రాతను నేలపోఁగొట్టవు. అట్లుచేయుటకు చేతగానివాఁడవందువేని బ్రహ్మశిరంబు నే గిల్లివేసినవాఁడవు. బ్రహ్మవ్రాతను తుడిచివేయఁజాలవా! నిగ్రహానుగ్రహ సమర్థుఁడవు. నీవునన్నురక్షింపవలయునని తాత్పర్యము.

శ్లో॥ ఫలాద్వా పుణ్యానాం మయికరుణయావా! త్వయి విభో
ప్రసన్నేపి స్వామిన్! భవదమల పాదాబ్జయుగళం
కథంపశ్యేయం మాం స్థగయతి నమస్సంభ్రమజుషాం
నిలింపానాం శ్రేణి ర్నిజకనకమాణిక్యమకుటైః ॥ 17

టీ॥ హేవిభో = ఓయిసర్వవ్యాపకుఁడా, మమ = నాయొక్క, పుణ్యానాం = పుణ్యములయొక్క, ఫలాద్వా = ఫలమువల్లనో, కరుణయావా = కరుణచేతనో, హేస్వామిన్ = సకలదేవతలకు ప్రభువైన ఈశ్వరుఁడా, మయి = నావిషయమై, త్వయి = నీవు, ప్రసన్నేసతి = అనుగ్రహముగలవాఁడవగుచుండగా, భవదమలపాదా

జ్జయుగళం; భవత్ = నీయొక్క, అమల = స్వచ్ఛములైనట్టి, పాదాబ్జ = కమలములవంటి పాదములయొక్క, యుగళం = ద్వంద్వమును, అహం = నేను, కథం = ఎట్లుగాను, పశ్యేయం = చూచెదను, నమస్సంభ్రమజుషాం; నమః = నమస్కారమందు, సంభ్రమ = సంతోషమును, జుషాం = పొందినట్టి, నిలింపానాం = దేవతలయొక్క, శ్రేణిః = పఙ్క్తి, నిజకనకమాణిక్యమకుటైః; నిజ = స్వకీయములైనట్టి, కనక = స్వర్ణవికారములైనట్టి, మాణిక్య = కెంపులు చెక్కబడ్డయు, మకుటైః = కిరీటములచేతను, మాం = నన్ను, స్థగయతి = కప్పుచున్నది.

ఉ॥ మామకపూర్వపుణ్యమహిమంబుననో భవదీయనైజపుం
బ్రేముడినో ప్రసన్నతను వేవహియించితిగాని యెట్టులో
స్వామి! త్వదీయపాదవనజంబులఁగాంతును? వందమాననా
నామరహేమరత్నమకుటావళి నాకనుగప్పుచుండఁగన్॥

తా॥ అనగా సకలబ్రహ్మాండములయందు నిండియున్నట్టి సకలదేవతలకు ప్రభువైనట్టి ఓపరమేశ్వరుఁడా నాపుణ్యఫలమువల్లగాని నీవాత్సల్యముచేతగాని నావిష

యమై నీవు ప్రసన్నుఁడవైనను నీదర్శనభాగ్యమునకై సంభ్రమంబు దేవతాసమూహముల సమ్మర్దముచే నీదర్శనము నాకు లభించుచుండుటలేదని తాత్పర్యము.

శ్లో॥ త్వమేకో లోకానాం పరమ ఫలదో, దివ్యపదవీం
వహంత స్త్వన్మూలాం పున రపి భజంతే హరిముఖాః
కియ ద్వా దాక్షిణ్యం తవ శివ! మదాశా చ కియతీ 18
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరితదృశా॥

టీక. హేశివ= సుఖస్వరూపుఁడవైన యీశ్వరుఁడా, లోకానాం= జనులకు, పరమఫలదః = మోక్షఫలము నిచ్చువాఁడవు, త్వం= నీవు, ఏకః=ఒక్కఁడవే, హరిముఖాః=విష్ణువు మొదలగువారు, త్వన్మూలాం = నీవే కారణముగాఁగలిగిన (నీవొసంగిన), దివ్యపదవీం=వైకుంఠము మొదలగు దివ్యస్థానమును, వహంతః = పొందుచున్నవారై, పునరపి=మరల (ఉత్తమఫలప్రాప్తికై), భజంతే = (నిన్నే) సేవించుచున్నారు, తవ=నీయొక్క, దాక్షిణ్యం=భక్తాభిప్రాయానుసరణము, కియద్వా=ఎంత

పరిమాణముకలది (పరిమితిలేనిదనుట), మదాశా చ=నాయొక్క ఆశయు, కియతీ = ఎంతటిది? (ఇంతయని యెఱుఁగననుట), మద్రక్షాం- మత్ = అహంకారమునుండి, రక్షాం=నా సంరక్షణమును, కరుణాపూరితదృశా = సంపూర్ణకటాక్ష వీక్షణముతో, కదా = ఎన్నఁడు, వహసి=చేయుదువు.

మ॥ అరయన్ నీవొకరుండవే జనులకామ్యార్థంబులన్ దీర్ప నా
హరిధాత్రాదులు నీవె మూలమగు దివ్యస్థానముల్ పొందియున్
మరలన్ నిన్నె భజింత్రు నీకరుణ యేమాత్రంబొ నాయాసకే
పరిమాణంబొ యెఱుంగఁ బ్రోతు నను దేవా! సత్కృపాదృష్టులన్॥

తా॥ అనన్యదృష్టాంతుఁడవైన ఓమహాదేవా, మోక్షమిచ్చు మహానుభావుఁడవు నీవొక్కఁడవే. విష్ణ్వాదులు నీదయచేతనే వైకుంఠ వాసులైరి. అయ్యును తనివి చెందక నీవలన మఱల పదవులను గోరుచుందురు. అహా! భక్తులమీఁద నీకెంతదయ? నాయాశ యెంతయని చెప్పుదు. సాంబశివా! సంపూర్ణకటాక్షము గలిగి అహంభావమును బాపి నన్ను రక్షించుము.

శ్లో॥ దురాశాభూయిష్ఠే దురధిపగృహద్వారఘటకే
దురంతే సంసారే దురితనిలయే దుఃఖజనకే,
మదాయాసం కిం న వ్యపనయసి కస్యోపకృతయే
వదేయం ప్రీతిశ్చేత్తవ ఖలుకృతార్థావయమపి॥ 19

టీక. దురాశాభూయిష్ఠే= దుష్టవిషయములయందలి యాశచే మిక్కుటమైనదియు, దురధిపగృహద్వారఘటకే=దుష్టప్రభువుల మందిరద్వారములకుఁ జేర్చునదియు, దురంతే = దురవసానముగలదియు, దురితనిలయే=పాపములకునికిపట్టును, దుఃఖజనకే= దుఃఖహేతువునైన, సంసారే = జననమరణ ప్రవాహరూపమైన సంసారమందు, మదాయాసం= నాపరిశ్రమమును, కస్య = బ్రహ్మదేవునియొక్క, ఉపకృతయే = ఉపకారము కొఱకు, నవ్యపనయసి కిం=పోఁగొట్టకుంటివాయేమి? వద=చెప్పుము, ఇయం= ఈ (భక్తులయుపకారమును గణించిన), ప్రీతిః=ప్రేమ, తవ = నీకు, చేత్ = కలిగియున్నచో, వయమపి = (నిన్నుభజించుచున్నవారమైన) మేమును, కృతార్థాః ఖలు= కృతార్థులమేగదా.

మ॥ దురితాలంబము, దుఃఖమూలము, దురుద్యోగంబనంతంబు, దు
స్తర దుష్కామనికామముం దురధిపద్వారానుసంధానమా
నురుసంసారములోని నావెతల శంభూ! బ్రహ్మకై మాన్పవే
స్థిరతద్భక్తపరత్వమే మముం గృతార్థీభూతులం జేయదే॥ 19

తా॥ మృత్యుంజయా! దురాశలచేత దుష్టప్రభువుల గృహద్వారములయందుం బడి కొట్టుకొనుచు పలుదుఃఖముల పాలుగావలసిన తుదిలేని సంసారమందలి నా పరిశ్రమల నేల నశింపఁజేయవు? నీ భక్తుఁడుగా నున్న బ్రహ్మదేవుని మీఁది వాత్సల్యము చేత వ్రాతని చేఁతలు చెఱుపనోల్లమిఁ గాబోలు. సరే నీవు భక్తవత్సలుఁడవై నప్పుడు మాకేమి లోపము? నిన్ను భజించి నేనును గృతార్థుఁడ నగుదుఁ గదా!

శ్లో॥ సదామోహాటవ్యాం చరతి, యువతీనాంకుచగిరా
నట, త్యాశాశాఖాస్వటతి, ఝుడితి స్వైరమభితః

కపాలిన్! భిక్షో! మేహృదయకపిమత్యంతచపలం
దృఢంభక్త్యాబద్ధ్వా శివ! భవదధీనంకురు విభో!॥ 20

టీక. కపాలిన్ = బ్రహ్మకపాలము ధరించినవాఁడవును, విభో = సర్వవ్యాపకుఁడవును, శివ = ఆనందస్వరూపుఁడవును, భిక్షో = ఆదిభిక్షుఁడవునగు నీ కేవా సదా = ఎల్లప్పుడును, మోహాటవ్యాం = సంసారవాంఛయను మహారణ్యమందు, చరతి = సంచరించుచున్నది, యువతీనాం = జవ్వనులయొక్క, కుచగిరౌ = స్తనములనియెడు పర్వతమందు, నటతి = ఆటలాడుచున్నది, ఆశాశాఖాసు = దారపుత్రాదులయందలి ప్రేమయను కొమ్మలయందు, అటతి = దుముకులాడుచున్నది, ఝడితి = శీఘ్రముగా, అభితః = నలువంకలను, అటతి = పరుగులిడుచున్నది, అత్యంతచపలం = మిక్కిలి చంచలమైన, మే = నాయొక్క, హృదయకపిం = మనస్సనియెడు కోఁతిని, దృఢం = గట్టిగా, భక్త్యా = భక్తియనెడు త్రాటిచే, బద్ధ్వా = కట్టి, = భవదధీనం = నీ వశముగా కురు = చేసికొనుము.

మ॥ వలపుం గానలసంచరించు, యువతీనక్షోజదుర్గంబులన్
సలుపు న్నాట్యము నిచ్చలున్ దుముకు నాశాశాఖలం దెల్లచోఁ
జెలఁగున్ స్వేచ్ఛగఁ జంచలంబయిన మచ్చిత్తంపుఁ బెంగ్రోఁతి, ని
స్తుల భక్తిచ్ఛలసూత్రబంధమున, భిక్షూ! దానిబంధింపుమీ॥ 20

తా॥ కోఁతివలె సంసారారణ్యమందు చంచలముగా దిరుగుచున్న నా చిత్తమును భక్తియను గట్టిత్రాటితో బిగియఁగట్టి నీ స్వాధీనపఱచుకొనుము. నా చిత్తమునకు త్వదేకశరణ మైన భక్తిననుగ్రహింపు మని భావము.

శ్లో॥ ధృతిస్తంభాధారాం దృఢగుణనిబద్ధాం సగమనాం
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివససన్మార్గఘటితామ్
స్మరారే! మచ్చేతస్స్ఫుటపటకుటీం ప్రాప్య విశదాం
జయ స్వామిన్! శక్త్యాసహ శివగణైస్సేవిత విభో!॥

టీక. హేస్మరారే = కామునికి శత్రువయినవాఁడా, భోస్వామిన్ = సకల లోకములను వశపఱుచుకొనినవాఁడా, గణైః = స్వరూపమును విచుర్పించెడు గణముచేత, సేవిత=ధ్యానింపఁబడువాఁడా, హేవిభో = ఓ సర్వవ్యాపకుఁడా, హేశివ= అఖండానంద స్వరూపుఁడవగు పరమేశ్వరా, ధృ...రాం= ధృతి = స్థైర్యము యొక్క, స్తంభ = నిట్రాటను, ఆధారాం=ఆధారము గాఁగలదియు, దృ...ద్ధాం-దృఢ= దృఢమైన, గుణ = త్రిగుణకార్యములగు దేహాదులనియెడు త్రాళ్లతో, నిబద్ధాం= నిలువఁబడినదియు, సగమనాం = ఎచ్చటికి కావలయునన్నను పోవునదియు, వి.త్రాం = విచిత్ర (వాసనలనియెడు) నానారంగులుగలదియు, పద్మాఢ్యాం = లక్ష్మీయుక్తమును, పద్మములవంటి చిత్తరువులతో నొప్పునదియు, ప్ర...తాం-ప్రతిదివస= ప్రతిదినమందును, సన్మార్గఘటితాం = బ్రహ్మవిచారమందు చేరికగలదియు, రాజమార్గమందుపోవఁ బడినదియు, విశదాం=నిర్మలమైనదియు, మ...టీమ్-మచ్చేతః = నా చిత్తమనియెడు, స్ఫుటపటకుటీం = స్ఫుటమైన డేరాను, ప్రాప్య = పొంది (ప్రవేశించి), శక్త్యాసహ=పార్వతీదేవితోఁగూడ, జయ = సర్వోత్కర్షతో నుండుము.

మ॥ ధృతియ స్తంబమె యూఁతగా, దృఢగుణా ప్తింబొల్చి పద్మాసమం
చితమై, సత్పథగామియై, విశదమై, చిత్రాద్భుతంబైన మ
త్కృతచేతఃపటమందిరంబున, స్మరారీ! గౌరితోఁగూడ సం
తతమానందమునన్ వసింపవె జగన్నాథా! గణ్రశేణితోఁ॥ 21

తా॥ కామజయము గలిగి సర్వస్వతంత్రుఁడవును సర్వవ్యాపకుఁడవును పర మానంద స్వరూపుఁడవును నగు నోపార్వతీ వల్లభా? నాచిత్త మిపుడొక గుడారము గా నున్నది. అదియెట్లన, గుడార మొక నిట్రాటికొయ్యపై నిలిచి యుండును, నా చిత్త కుటీరమును విషయ నిత్యత్వావధారణమనియెడు నిట్రాటిపై నిలిచియున్నది. గుడారము త్రాళ్లతో బిగియఁగట్టి నిలుపఁబడును. చిత్తమును సత్త్వరజస్తమోగుణముల వలని జనిం చిన దేహాదులతో నిలుపఁబడియున్నది. గుడార మెక్కడకు కావలయునన్నను దీసి కొని పోవచ్చును. చిత్తి మచ్చటచ్చటకుఁ బోవుచుండును గదా! గుడార మనేక రం గులును పద్మములకంటె చిత్రములును గలిగి మంచి మంచి రాజమార్గములయం దవుచ్చఁ

బడి యుండును. నాచిత్తము నానావిధములగు జన్మాంతర దుర్వాసనలతోఁ గూడి నిరతము సంపదను గోరుచున్నది. మఱియు బ్రహ్మవిచారమునందు ఘటింపఁబడి యున్నది. ఇట్టి నా చిత్తకుటీరమందు శక్తిసమేతుండవై నివసించియుండుము.

శ్లో॥ ప్రలోభాద్యై రర్థాహరణపరతంత్రో ధనిగృహే
ప్రవేశోద్యుక్తస్సన్ భ్రమతి బహుధా తస్కరపతే!
ఇమంచేతశ్చోరం కథమిహసహే శంకర! విభో!
తవాధీనంకృత్వా మయి నిరపరాధేకురుకృపాం॥

టీక. హేతస్కరపతే=చోరులకు ప్రభువైనవాఁడా, హేశంకర=భక్తులకు సుఖముగలుగఁ జేయువాఁడా, హేవిభో=ఓమహాప్రభో, ప్రలోభాద్యైః=వశీకరణము మొదలగు నుపాయములచేత, అ...త్రః- అర్థాహరణ=ధనాకర్షణమునందు, పరతంత్రః= ఆశక్తిగలవాఁడై, చేతశ్చోరః=చిత్తమనియెడు దొంగ, ధనిగృహే=ధనవంతుని యింటి యందు, ప్రవేశోద్యుక్తస్సన్=ప్రవేశింప నుద్యుక్తుఁడగుచు, బహుధా=అనేకవిధము

లుగా, భ్రమతి=తిరుగుచున్నాఁడు, ఇమం=ఈ, చేతశ్చోరం=చిత్తమనియెడు దొం
గను, కథం=ఎట్లుగా, సహే=సహింతును, ఇహ=ఇప్పుడు, తవ, అధీనం, కృత్వా=
నీవశము జేసికొని, నిరపరాధే=అపరాధములేనట్టి, మయి=నాయందు, కృపాం=దయ
ను, కురు=చేయుము, (దొంగను పట్టుట పక్కా—దొంగవలననే నెఱవేఱవలెను. కావున
నా చిత్తచోరుని గడిదొంగవగు నీవే పట్టవలెననియు, దొంగ దొంగల జట్టులోనే
యుండవలెగాన నీవే యుంచుకొమ్మనియుఁ జిత్రితము. దొంగను మంచిజేసికొనినచో
దొంగల భయములేదు)

మ॥ అకటా! యేగతిఁ జేసహించెద మహాత్మా! నామనశ్చోరుఁడో
డక ద్రవ్యాహరణప్రవృత్తి ధనియింటంగన్న పెట్టాగ నూ
రక తారాడుచునున్నవాఁ డతనిఁ జేరందీసి బంధించి యె
ద్దికమై తస్కరనాథ! నన్నిరపరాధిఁ జేసి రక్షింపుమా॥ 22

తా॥ లేనిపోని కల్లబొల్లిమాటలు చెప్పి ధనికుల చిత్తమును వశపఱచుకొనుట
మున్నగాఁ గొన్ని దుష్టోపాయములు పన్ని ధనాకర్షణమునకుఁగా ధనవంతులయింద్లఁ

దూఱుచు తిరుగులాడుచున్న యీనాచిత్తం బనుచోరుని నేనోర్వలేను. నీ కప్పగించె దను. నీ వశముజేసికొని నిరపరాధి నగునన్ను దయతో రక్షింపుము.

శ్లో॥ కరోమి త్వత్పూజాం సపదిసుఖదో మే భవ విభో!
విధిత్వం విష్ణుత్వం దిశసి ఖలు తస్యాఃఫల మితి
పునశ్చత్వాంద్రష్టుం దివిభువివహన్ పక్షిమృగతా
మదృష్ట్వాతత్ఖేదం కథమిహసహే శంకరవిభో!॥

టీక. హేవిభో=ఓమహాదేవా! త్వత్పూజాం=నీయారాధనమును, కరోమి=చేయుదును, సపది=తత్క్షణమే, ఓశంకర=ఓసుఖకరమైనవాఁడా, మే=నాకొఱకు, సుఖదః=నిత్యసుఖము నిచ్చువాఁడవు, భవ=అగుము, తస్యాః=ఆపూజకు, విధిత్వం=బ్రహ్మయగుట, విష్ణుత్వం=విష్ణువగుట, ఫలమితి=ఫలమని, దిశసిఖలు=ఇచ్చుచుంటివి, పునశ్చ=మరల నిటుమీఁదను, దివి=ఆకాశమందును, భువిచ=భూమియందును, త్వాం=నిన్ను, ద్రష్టుం=చూచుటకు, పక్షిమృగతాం=హంసపక్షిరూపము

గానీ వరాహరూపము గానీ, వహన్ = ధరించుచు, అదృష్ట్వా = చూడలేక, తత్ఖేదం = పక్షిమృగములుగాఁ బుట్టుటవలని దుఃఖమును, కథం = ఎట్లుగా, సహే = సహింతును, విభో = మహాప్రభో.

శా॥ ధ్యాసింతున్ సినుఁ దత్ఫలంబుగను బ్రహ్మత్వంబొ విష్ణుత్వమో
కానీ యొల్ల, దివిన్ భువిన్ ఖగమృగాకారంబులన్ బొల్చి నిన్
గానఁ జాలని జాలిలో మునిఁగి వేగంజాల వేయేల ని
త్యానందానుభవంబు నాకొసఁగుమయ్యా యయ్య భద్రప్రదా!

తా॥ ఓ సాంబశివా! నిన్నారాధింతును. నాకు పూజాఫలముగా మోక్షానంద మొసంగుము. కాని బ్రహ్మత్వమో విష్ణుత్వమో దానికి ఫలమని మాత్రమియ్యవద్దు. అక్కడనుండి హంసగానో పందిగానో పుట్టి నీపాదములను శిరస్సును కనుఁగొనుటకు పదునాలుగు లోకములుం దిరిగి శ్రమపడలేను. ఆమీఁద తుదకు నిన్ను కన్గొననేరక క్షుద్రజన్మవలని యవమానమును సహింపనేరను. కాన బ్రహ్మవిష్ణు లోకానందముల కన్న నధికమైన సాయుజ్యముక్తి యను పరమానందము దయచేయుమని తాత్పర్యము.

శ్లో॥ కదా వా కైలాసే కనకమణిసౌధే సహగణై
ర్వసన్ శంభోరగ్రే స్ఫుటఘటితమూర్ధాంజలిపుటః
విభో! సాంబ! స్వామిన్! పరమ! శివ పాహీతినిగదన్
విధాతౄణాం కల్పాన్ క్షణ మివ వినేష్యామి సుఖతః॥

టీక. కైలాసే=శివనివాసస్థానమగు కైలాసమందు, కనకమణిసౌధే=బంగారు రత్నాలమిద్దెమీఁద, సహగణైః=ప్రమథగణములతోఁగూడ, శంభోః= పరమశివుని యొక్క, అగ్రే=ముందర. వసన్ = ఉన్నవాఁడవై స్ఫు...టః- స్ఫుటఘటిత=దృఢముగా కూర్చఁబడిన, మూర్ధాంజలిపుటః = శిరస్సునందలి అంజలిబంధముగలవాఁడవగుచు, భోవిభో, భోసాంబా, భోస్వామిన్, భోపరమశివ, పాహి=రక్షింపుము, ఇతి = ఇట్లు, నిగదన్=పలుకుచున్నవాఁడనై, సుఖతః=అట్టి యానందానుభవమువలన, విధాతౄణాం కల్పాన్=అనేక బ్రహ్మకల్పములను. క్షణమివ=నిమేషమాత్రముగా, కదావా=ఎప్పుడు, వినేష్యామి=గడుపుదునో,

మ॥ అల కైలాసనగంబులోఁ గనకమణ్యాకల్ప సౌధంబులో
పల సద్భక్తగణంబులో శివపురోభాగంబునన్ మోదస్వఁగై
యలరన్ సాంబ! శివా! పరాత్పర! మహేశా! పాహియం చెప్పుడి
మ్ముల వెళ్లించెదనో క్షణంబటు సతంబున్ బ్రహ్మకల్పంబులన్ ॥ 24

తా॥ శివస్థానమైన కైలాసమునకుఁ జేరి ప్రమథగణములతోఁ గూడ పరమేశ్వరుని యెదుట హే విభో, హే సాంబ, హే స్వామిన్, హే పరమశివ, పాహి, పాహి యని పలుకుచు సంతోషముతో అనేక బ్రహ్మకల్పములు నిమేషంబులుగాఁ గాలమెప్పుడు కడపుదునో గదా!

శ్లో॥ స్తవైర్బ్రహ్మాదీనాం జయజయవచోభి ర్నియమినాం
గణానాం కేళీభి ర్మదకలమహోక్షస్య కకుది
స్థితం నీలగ్రీవం త్రినయన ముమాశ్లిష్టవపుషం
కదా త్వాం పశ్యేయం కరధృతమృగం ఖండపరశుం॥

టీక. బ్రహ్మాదీనాం=బ్రహ్మ మొదలగువారియొక్క, స్తవైః = స్తోత్రములతోడను, నియమినాం = నియమవంతులగు మహాత్ములయొక్క, జయజయవచోభిః = జయజయధ్వనులతోడను, గణానాం = ప్రమథగణములయొక్క, కేళీభిః = క్రీడలతోడను, మదకలమహోక్షస్య = సంతోషాతిశయమున సొంపుగా నున్న వృషభముయొక్క, కకుది=మూఁపురమునందు, స్థితం = ఉన్నట్టివాఁడును, నీలగ్రీవం=నల్లని కంఠముగలవాఁడును, త్రినయనం=మూఁడుకన్నులు గలవాఁడును, ఉమాశ్లిష్టవపుషమ్ =పార్వతీదేవిచేత నాలింగనము చేసికొనఁబడిన దేహము గలవాఁడును, కరధృతమృగం=చేతితో పట్టుకొనఁబడిన లేడిగలవాఁడును, ఖండపరశుం=ఖండమైన గండ్రగొడ్డలి గలవాఁడును నగు, త్వాం = నిన్నును, కదా=ఎప్పుడు, పశ్యేయం = చూతును.

మ॥ పరమేష్ఠిప్రముఖామరుల్ నిలిచి కైవారంబు సేయన్, మునీ
శ్వరకోటుల్ జయవెట్టగాఁ బ్రమథు లిచ్ఛాకేళిఁదేలంగఁ బీ
వర నందీశ్వరుపై నుమారమణితో భాసిల్లుమానీలకం
ధరు సారంగధరున్ నినున్ గనుల నెన్నండింపుగాఁ జూతునో॥ 25

తా॥ స్తోత్రపాఠములతో బ్రహ్మాదులును జయజయధ్వనులతో మహర్షులును ఆటపాటలతో బ్రమథగణంబులుం గొలువ పార్వతీసమేతుండవై వృషభవాహనము మీఁద వేంచేసియున్న నీసందర్శనము జేయు భాగ్యము నాకెన్నఁడు లభించునోగదా!

శ్లో॥ కదా వా త్వాం దృష్ట్వా గిరిశ! తవ భవ్యాంఘ్రియుగళం
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్
సమాశ్లిష్యాఘ్రాయ స్ఫుటజలజగంధాన్ పరిమళా
నలభ్యాం బ్రహ్మాద్యైర్ముద మనుభవిష్యామి హృదయే

టీక. హేగిరిశ=పర్వతశాయివగు నోయీశ్వరా, త్వాం = నిన్ను, దృష్ట్వా = చూచి, తవ=నీయొక్క, భవ్యాంఘ్రియుగళం = క్షేమకరమైన పాదములను, హస్తాభ్యాం = చేతులతో, గృహీత్వా = పట్టుకొని, శిరసి = శిరస్సునందును, నయనే = నేత్రమందును, వక్షసి = వక్షస్స్థలమందును, వహన్ = చేర్చుకొనుచున్నవాఁడనై, సమాశ్లిష్య=కౌఁగిలించుకొని, స్ఫుటజలజగంధాన్=వికసించిన పద్మములయొక్క

సుగంధమువంటి సుగంధముగల, పరిమళాన్ = పరిమళములను, ఆఘ్రాయ = మూర్కొని, బ్రహ్మాద్యైః = బ్రహ్మ మొదలగువారిచేత, అలభ్యం = పొందశక్యముగాని, ముదం = సంతోషమును, హృదయే = హృదయమునందు, కదావా = ఎప్పుడు, అనుభవిష్యామి = అనుభవింతును.

మ॥ కనుగొంచున్ భవదీయభవ్యపదయుగ్మంబంటి చేదోయితోఁ
గనులందున్ దలయందు నక్కునను జక్కందాల్చి వే కౌఁగిలిం
చి నినున్ విస్ఫుటపద్మగంధరుచిర శ్రీసౌరభం బానుచున్
మనమం దెన్నడుగాంతునో నలువకైనన్ దుర్లభంబౌసిరిన్॥ 26

తా॥ దేవా! నినుఁ జూచి నీపాదములను చేతులతోఁ బట్టి శిరస్సునందును నేత్రములయందును ఱొమ్మునను జేర్చి కౌఁగిలించుకొని అందలి పద్మగంధముల నాఘ్రాణించి బ్రహ్మాదులకును దొరకని యానందము నెప్పుడు పొందుదునో గదా!

శ్లో॥ కరస్థే హేమాద్రౌ గిరిశ! నికటస్థే ధనపతౌ
గృహస్థే స్వర్భూజామరసురభి చింతామణిగణే
శిరస్స్థే శీతాంశౌ చరణయుగళస్థేఽఖిలశుభే
కమర్థందాస్యేఽహంభవతు భవదర్థం మమమనః॥

టీక. హేగిరిశ = పర్వతశాయివగు నోయీశ్వరుఁడా! హేమాద్రౌ = మేరు పర్వతము (బంగారుకొండ), కరస్థే = చేతిలోనుండఁగా, ధనపతౌ = కుబేరుఁడు (ధనవంతుఁడు), నికటస్థే = దగ్గఱనుండఁగా, స్వ...ణే-స్వర్భూజ = కల్పవృక్షములయొక్కయు, అమరసురభి = కామధేనువుయొక్కయు, చింతామణి=చింతామణులయొక్కయు, గణే = సమూహము, గృహస్థే=ఇంటిలోనుండఁగా, శీతాంశౌ = చంద్రుఁడు, శిరస్స్థే = శిరస్సుననుండఁగా, అఖిలశుభే = సమస్తశుభమును, చరణయుగళస్థే= పాదద్వంద్వమందుండఁగా, కం = ఏ, అర్థం = ఇష్టార్థమును, అహం = నేను, దాస్యే

మాకిత్తును, మమ = నాయొక్క, మనః = మనస్సు, భవదర్థం = నీకొఱకు, భవతు = అగుఁగాక.

మ॥ తలఁపన్ జేతఁబసిండికొండ, సరసన్ ద్రవ్యాఢ్యుఁడున్ గీము ముం
దల మందారతరూల్లత్సురభి చింతారత్నసంతానముల్
తలపై బాలసుధాకరుండు, చరణద్వంద్వంబునందెల్ల మం
గళముల్గల్గిన నీకు నామనసుదక్కన్ లాతి యేమిచ్చెదన్॥ 27

తా॥ కైలాసవాసా! మహాదేవా! బంగారుకొండ కోదండముగా నీచేతనున్నది. మహాధనుఁడుండగు కుబేరుండు మిత్రుఁడుగా నీపజ్జ నున్నవాఁడు. కోరినమాత్రముననే యెల్ల కోరికల నిచ్చు కల్పవృక్షములు కామధేనువు చింతామణులును నీయధీనములుగా నీయింటనున్నవి. ఆహ్లాదకరుండగు చంద్రుండు భూషణంబుగా నీశిరస్సున నున్నవాఁడు. సమస్తశుభంబులును నీపాదములవలనన కలుగుచున్నవి. సాంబశివా! నేనొసంగఁదగిన దొండును గానరాదు. గావున నాచిత్తము నర్పించెదఁ గైకొనుము.

శ్లో॥ సారూప్యం తవపూజనే శివ! "మహాదేవే" తిసంకీర్తనే
సామీప్యం శివభక్తిధుర్యజనతాసాంగత్యసంభాషణే
సాలోక్యం సచరాచరాత్మకతనుధ్యానే భవానీపతే!
సాయుజ్యం మమసిద్ధమత్రభవతి స్వామిన్! కృతార్థోఽస్మ్యహం॥

టీక. భోస్వామిన్ = ఓసర్వాధ్యక్షుడా? తవ = నీయొక్క, పూజనే=పూజ చేసినప్పుడు, సారూప్యం = సమానరూపముబొందుటయు, శివమహాదేవేతి సంకీర్తనే= హేశివా హేమహాదేవా అని యిట్లు కీర్తించినప్పుడు, సామీప్యం=సమీపమం దుండుటయు,శివ...ణే- శివభక్తిధుర్య = ఈశ్వరభక్తియను భారమును వహించుచున్న, జనతా = జనసమూహముయొక్క, సాంగత్యసంభాషణే=సహవాసము, సల్లాపమును గలిగినప్పుడు, సాలోక్యం=ఒక్కలోకమందునికియు, హేభవానీపతే=ఓసాంబమూర్తీ! చ...నే- చరాచరాత్మక = స్థావరజంగమరూపమైన, తను=మూర్తియొక్క, ధ్యానే =ధ్యానముచేసినప్పుడు, సాయుజ్యం = నీతోడనైక్యమును, మమ=నాకు, అత్ర=

ఈజన్మమందు, సిద్ధం భవతి = సిద్ధించుచున్నది, (అతః=కనుక) అహం= నేను, కృతార్థః = ధన్యుఁడను, అస్మి=అగుచున్నాను.

మ॥ సరవిన్ నీపదపూజచే స్తవముచే సారూప్యసామీప్యముల్
సరసాత్మజ్ఞుల సాహచర్యకలనన్ సాలోక్యసౌభాగ్యమున్
హర! గౌరీశ! చరాచరాత్మక తనుధ్యానంబుచే నిప్పు డ
క్షరసాయుజ్యపదంబు గాంచి జగదీశా! ధన్యతంజెందితిన్॥ 28

తా॥ దేవా! నీపూజయందు సారూప్యమును, నీనామసంకీర్తనమందు సామీప్యము, నీభక్తులతోఁ గూడి కథాకాలక్షేపములు చేయుపట్ల సాలోక్యము, చరాచరాత్మకమైన నీమూర్తిధ్యానమందు సాయుజ్యమునుగూడ నా కీలోకమందే దయచేయుచుంటివిగాన ధన్యుఁడనైతిని.

శ్లో॥ త్వత్పాదాంబుజమర్చయామి,పరమం త్వాం చింతయామ్యన్వహం
త్వామీశంశరణంవ్రజామి, వచసా త్వామేవ యాచే విభో!

వీక్షాం మేదిశ చాక్షుషీం సకరుణాం దివ్యైశ్చిరం ప్రార్థితాం
శంభో! లోకగురో! మదీయ మనస స్సౌఖ్యోపదేశం కురు॥

టీక. హేవిభో = ఓసర్వవ్యాపకుఁడా! పరమం = సర్వోత్కృష్టమైన, త్వత్పాదాంబుజం = నీపాదపద్మమును, అర్చయామి = పూజించుచున్నాను, అన్వహం = ప్రతిదినమును, త్వాం = నిన్ను, చింతయామి = తలఁచుచున్నాను, ఈశం = జగత్కర్తవగు, త్వాం = నిన్ను, శరణం = జననమరణములనుండి రక్షించు దిక్కుగా, వ్రజామి = పొందుచున్నాను, వచసా = వాక్కుచేత, త్వామేవ = నిన్నే, యాచే = (అభీష్టమును) యాచించుచున్నాను, దివ్యైః = దేవతలచేతను, చిరం = చాలకాలముగా, ప్రార్థితాం = ప్రార్థింపఁబడినదియు, సకరుణాం = ప్రేమతోఁగూడినదియు, చాక్షుషీం = నేత్రముల సంబంధమైన, వీక్షాం = కటాక్షప్రసారమును, మే = నాకు, దిశ = ఇమ్ము, శంభో = సుఖకరుఁడా, లోకగురో = భక్తలోకమునకు రహస్యార్థములను దెలియఁజేయువాఁ

డా, మదీయమనసః=నామనస్సునకు, సాక్ష్యోపదేశం=బ్రహ్మోపదేశమును, కురు= చేయుము.

శా॥ నీపాదాబ్జము లర్చసేతుఁ, బరమున్ నిన్నే చిరంబెంచెదన్
నీప్రాపే గణియింతు, వాక్కున నను నిన్నే చేరి యాచించెదన్
నాపైఁజూపి, కృపాకటాక్ష మమృతాంధఃప్రార్థితంబింత సా
క్ష్యోపాధ్యాయుఁడవై భరింపు నను శంభూ! లోకరక్షాగురూ॥

తా॥ పార్వతీమనోవల్లభా! నీపాదార్చనము చేయుచుఁ బ్రతిదినము నిన్ను దలంచుచు శరణుబొంది వేఁడుకొనియెద. దయచేసి నిఖిలదేవతాప్రార్థనీయమైన నీ కరుణాకటాక్షమును నాయందు రానిచ్చి జననమరణక్లేశంబులఁ దొలఁగించుచు బ్రహ్మోపదేశ మొనర్చుము.

శ్లో॥ వస్త్రోద్ధూతవిధౌ సహస్రకరతా పుష్పార్చనే విష్ణుతా
గంధే గంధవహాత్మతాన్నపచనే బర్హిర్ముఖాధ్యక్షతా

56

పాత్రే కాంచనగర్భతాస్తి మయి చే ద్బాలేందుచూడామణే
శుశ్రూషాం కరవాణి తే పశుపతే! స్వామిన్! త్రిలోకీగురో॥

టీక. హేబాలేందు చూడామణే=ఓచంద్రశేఖరుఁడా! హేపశుపతే=సంసార బంధమోచకుఁడా! హేస్వామిన్=ఓసర్వశరీరాధ్యక్షా! త్రిలోకీగురో=మూఁడు లోకములకును రహస్యార్థములను ప్రకటించువాఁడా, తే=నీయొక్క, వస్త్రోద్ధూత విధౌ=వస్త్రోపచారము చేయుటయందు, సహస్రకరతా=సూర్యుఁడగుటయు, (వేయి కరములు గలుగుట), పుష్పార్చనే= పుష్పోపహారార్పణమందు, విష్ణుతా=విష్ణువగుటయు (వ్యాపకత్వము), గంధే=గంధోపచారమందు, గంధవహాత్మతా=వాయురూపుఁడగుటయు, అన్నపచనే=అన్నము వండుటయం(దు) (హవిరుపచారము చేయుటయందు) బర్హిర్ముఖాధ్యక్షతా = ఇంద్రుఁడగుటయు (అగ్నిముఖుల కధ్యక్షుఁడగుట), పాత్రే= పాత్రోపచారమందు (అర్ఘ్యవిధి), కాంచనగర్భతా = హిరణ్యగర్భుఁడగుటయు (ధన

పూర్ణుఁడగుట), మయి=నాయందు, అస్తిచేత్ = ఉన్నయెడల, తే=నీయొక్క, శుశ్రూషాం=సేవను, కరవాణి=చేయఁజాలుదును.

ఉ॥ అంబరమిచ్చునప్పుడు సహస్రకరత్వము, విష్ణుతాప్తి పు
ష్పంబిడ, గంధకల్పనకుఁ బావనగంధవహత్వముఁ సుపా
కంబిడ హవ్యభుక్పతితఁ గాంచనగర్భత పాత్రదానముం
దుం బొసఁగించితే సలుపుదుఁ శశిలాంఛన నీకు దాస్యముఁ॥ 30

తా॥ సర్వవ్యాపకా! నీకు వస్త్రోపచారము చేయుటకు వేయిచేతులవాఁడు గావలయు. నీకు పుష్పోపచారము జేయుటకు వ్యాపకుండు గావలయు. నీకు గంధోపచారము చేయుటకు గంధవహుండు గావలయు. వంటచేసి నీకు హవిస్సు నివేదన జేయుట కగ్నిముఖాధ్యక్షుండు గావలయు. నీకర్ఘ్యపాత్రము సమర్పించుట కాగర్భ శ్రీమంతుఁడు గావలయు. అట్టి సూర్యుండును, విష్ణువును, వాయుదేవుఁడును, దేవేంద్రుఁడును, హిరణ్యగర్భుండును నైననేకాక నీ కుపచారముచేయ నా తరమా?

శ్లో॥ నాలంవా పరమోపకారకమిదం త్వేకం పశూనాం పతే!
పశ్యన్ కుక్షిగతాన్ చరాచరగణాన్ బాహ్యస్థితాన్ రక్షితుం
సర్వామర్త్యపలాయనౌషధ మతిజ్వాలాకరం భీకరం
నిక్షిప్తం గరళం గళే నగిళితం నోద్గీర్ణమేవ త్వయా॥

టీక. హేపశూనాంపతే= ఓభూతనాథా! కుక్షిగతాన్=కడుపులోనున్న, చరాచరగణాన్=స్థావరజంగమసమూహములను, బాహ్యస్థితాన్=వెలుపలనున్నవారలను, రక్షితుం=కాపాడుటకు, పశ్యన్=ఆలోచించుచు, త్వయా=నీచేత, అతిజ్వాలాకరం=మిక్కిలి తాపము గలుగఁ జేయునదియు, భీకరం=భయంకరమును నగు, గరళం=కాలకూటవిషము, స...థం - సర్వామర్త్య=సమస్తదేవతలయొక్కయు, పలాయన=పాఱిపోవుట యనియెడు రోగమునకు, ఔషధం=మందగునట్లుగా, గళే=కంఠమందు, నిక్షిప్తం=నిలుపఁబడినదై, నగిళితం=మ్రింగఁబడలేదు, నోద్గీర్ణమేవ=

యెడల నుమియఁబడనులేదు, పరమోపకారకం = మిక్కిలి యుపకారమైన, ఇదం ఏకం = ఇదియొక్కటియే, నాలంవా = (నీమహిమ దెలియుటకు) చాలదా.

మ॥ నిలువంజాలక మర్త్యులెల్లరు భయోన్నిద్రాళులై పాఱఁ బ్రో
జ్జ్వలనాభీల హాలాహలంబొడిచి, మొప్పంబుంచు స్వీయోదర
స్థలబాహ్యస్థ చరాచరాళికి మహేశా! మ్రింగకే క్రాచకే
గళమందుంచితి వీమహోపకృతి లోకశ్రేణికిఁ జాలదే? ॥ 31

తా॥ నిఖిల లోకభయంకరమై సంతాపకరమైన కాలకూటమును భయఁపడి పాఱిపోవు దేవతల నూఱడించుటకుఁగా నీకంఠమందె యుంచుకొని ఉమియక మ్రింగక కడుపులోని వారలకును వెలుపలి వారలకును బాధగలుగకుండ మహోపకార మొనర్చితివి. దేవా! నీమహిమ యెఱుంగుటకు దృష్టాంత మొక్కఁటి చాలదా!

శ్లో॥ జ్వాలోగ్ర స్సకలామరాతిభయదః క్ష్వేళః కథంవాత్వయా
దృష్టః, కించ కరేధృతః కరతలే కిం పక్వజంబూఫలం?

జిహ్వాయాంనిహితశ్చ సిద్ధఘుటికావా కంఠదేశేభృతః
కిం తేనీలమణిర్విభూషణమయం శంభో! మహాత్మన్ వద॥

టీక. హేమహాత్మన్ = సర్వజ్ఞుఁడవైన యీశ్వరుఁడా! జ్వాలోగ్రః = మంటల చేత సహింపఁగూడనిదియు, స...దః- సకలామర = అందఱుదేవతలకు, అతిభయదః = మిగుల భయంకరమునునగు, క్ష్వేళః = విషము, త్వయా = నీచేత, కథంవా = ఎట్లుగా, దృష్టః = చూడఁబడినది? కించ = అంతియకాక, కరే = హస్తమందు, ధృతః= ధరించఁబడినది (చేతితోఁ దాఁకఁబడినది)? కరతలే = అరచేతియందు, నిహితః = ఉంచుకొనఁబడినది? పక్వజంబూఫలంకిం = పండిన నేరేడుపండా యేమి? జిహ్వాయాంచ= నాలుకయందును, నిహితః = వేసికొనఁబడినది, సిద్ధఘుటికావా = సకలసిద్ధికారియగు నౌషధఘుటికయా యేమి? కంఠదేశే = కంఠప్రదేశమందు, ధృతః = ధరింపఁబడినది. అయం = ఈకాలకూటవిషము, తే = నీకు, విభూషణం = అలంకారమైన, నీలమణిః కిం = ఇంద్రనీలమాణిక్యమా యేమి? వద= చెప్పుము.

శా॥ జ్వాలాభీల హాలాహలంబు, దివిషజ్జాలార్తి సంత్రాసముఁ
గ్రోలన్ గేలధరించినప్పుడది నీకున్ బక్వజంబూఫలం
బై లీలాగతి నాల్కపైనిడ మహాత్మా! సిద్ధగోళంబునై
నీలంపున్నగయయ్యెనీ గళమునన్ నిల్పన్ భవానీపతీ ॥ 32

తా॥ తీవ్రజ్వాలలు గ్రమ్ముచు సకల దేవతలకును భయంకరమైన యీ కాలకూటవిషమును కన్నులతో గాంచుటయేకాక చేతితో యెత్తి అఱచేతిలో నుంచుకొంటి వది నేరేడుపండా ఏమి? ఇదిగాక నాలుకమీఁద వేసికొన్నావు. సిద్ధగుటికయా ఏమి? మఱియును కంఠమందటులనే యుంచుకొంటి విది యింద్రనీల మాణిక్యమాఏమి? చెప్పుము.

శ్లో॥ నాలంవాసకృదేవదేవ ! భవతస్సేవా నతిర్వా నుతిః
పూజావా స్మరణం కథాశ్రవణ మప్యాలోకనం మాదృశాం

స్వామిన్నస్థిరదేవతానుసరణాయాసేన కింలభ్యతే
కావాముక్తిరితఃకుతోఽభవతిచే త్కింప్రార్థనీయం తదా॥

టీక॥ హేస్వామిన్ = సర్వభూతాధ్యక్షుఁడ వైనదేవా! భవతః = నీయొక్క, నతిర్వా = కాయకమైన నమస్కారమేని, నుతిర్వా = వాక్కుతోడి స్తోత్రమేని, పూజావా=పూజయేని, స్మరణం = మనసులో స్మరించుటయేని, కథాశ్రవణమపి = చెవులతో నీచరిత్రలు వినుటయేని, ఆలోకనం = కన్నులతో నీమూర్తిఁ జూచుటయేని, సకృదేవ=ఒక్కమాఱుమాత్రమే, భవతః = నీయొక్క, సేవా = భజనము, మాదృశాం = నావంటివారలకు, నాలంనా = (ముక్తియొసఁగ) చాలదా? ఇతః = ఈపైయుపాయమును విడిచి, ముక్తిః=మోక్షము, కావా = ఎట్టిది? కుతోఽపి = పైయుపాయములలోనే యొకదానినుండియైనను, భవతిచేత్ =ముక్తిగలుగునేని, తదా = అప్పుడు, అ...న-అస్థిర = శాశ్వతముగాని, దేవతా = దేవతలయొక్క, అనుసరణా

యాసేన = ఆశ్రయించు ప్రయత్నముచేత, కింలభ్యతే = ఏమిలాభమగును, ప్రార్థనీయం = కోరఁదగినదియు, కిం = ఏమున్నది?

మ॥ దేవా! యస్థిర దేవతానుసరణాతిక్లేశ మేలా? భవ
త్సేవాలంబనమో, నమస్కృతియొ, భక్తిస్తోత్రమో, పూజయో,
భావధ్యానమొ, నీకథాశ్రవణమో భవ్యాత్మ నీదర్శనం
బో వేఱేటికిఁజాలు ముక్తియన మాకొండేది ప్రార్థింపఁగన్?॥ 33

తా॥ ఓస్వామీ! మహాదేవా! కాయిక వాచిక మానసికంబులగు నమస్కారము, స్తోత్రము, స్మరణము మున్నగు నీసేవలయందొకొక్కటియు మోక్షమునకు సంపూర్ణసాధన మగును. ఈయుపాయములను వీడి వేఱ మోక్షములేదు. అస్థిరులయిన యితరదేవతల ననుసరించి యేమిలాభము? వారిని కోరఁదగిన దేమున్నది?

శ్లో॥ కింబ్రూమ స్తవసాహసం పశుపతే! కస్యాస్తిశంభో! భవ
ద్ధైర్యంచేదృశ, మాత్మనస్థితిరియం చాన్యైః కథంలభ్యతే

భ్రశ్యద్దేవగణం త్రసన్మునిగణం నశ్యత్ప్రపంచం లయం
పశ్యన్ నిర్భయ ఏక ఏవ విహరత్యానందసాంద్రో భవాన్ ॥

టీక. హే పశుపతే=ఓ భూతనాథా, హే శంభో = ఓ శంకరా, తవ = నీయొక్క సాహసం= తెగింపు (అసాధ్యసాధనము), కిం బ్రూమః=ఏమని చెప్పుదును, ఈదృశం= ఇటువంటి, భవద్ధైర్యం = నీధైర్యము, కస్య = ఎవ్వనికి, అస్తి = కలదు? ఇయం = ఈ, (ఇట్టి) ఆత్మనః = తన (నీ) యొక్క, స్థితిశ్చ = ఉనికియును, అన్యైః=ఇతరులచేత, కథం = ఎట్లుగా, లభ్యతే = పొందఁబడును, ఆనందసాంద్రః = ఆనందముతో నిండియున్న, భవాన్ = నీవు, భ్రశ్యద్దేవగణం = పడిపోవు దేవగణంబును, త్రసన్మునిగణం= భయపడుచున్న మునిగణంబును, నశ్యత్ప్రపంచం = మాయమై పోవుచున్న ప్రపంచమునుం గలదియగు, లయం = ప్రళయకాలమును, పశ్యన్ = చూచుచు, నిర్భయః = భయములేనివాఁడవై, ఏక ఏవ = ఒక్కఁడవే, విహరతి = విహరించుచున్నావు.

మ॥ పదవిభ్రష్టసుపర్వకంబు, భయతప్యన్మౌనిసంఘంబు న
స్యదజాండంబు లయంబుగాంచుచును సాంద్రానందరూపుండవై
ఎద నేమేనిభయంబు లేకొకఁడ నీవే లీలఁ గ్రీడింతు మే
లదిరా! సాహస మీనిజస్థితి మహాత్మా! యేరికేనుండునే? ॥ 34

తా॥ ఓపశుపతీ! ఏమి నీ సాహసము? ఏమి నీస్థైర్యము? మఱియెవ్వరేని యిట్లు నిలిచియుండఁ గలుగుదురా? నాశోన్ముఖులై దేవతలందఱు నిటునటు పాఱ జూచుచుండ మునులందఱు గడగడలాడుచు భయకంపితులగుచుండ తుదకు దృశ్యప్రపంచమంతయు నశించిపోవుచుండ నీవొక్కఁడవే గదా నిర్భయుఁడవై పరమానంద పరిపూర్ణుఁడవై మహాప్రళయమం దోటులేక విలసిల్లుచుంటివి!

శ్లో॥ యోగక్షేమధురంధరస్య సకలశ్రేయఃప్రదోద్యోగినో
దృష్టాదృష్టమతోపదేశకృతినో బాహ్యాంతర వ్యాపినః

సర్వజ్ఞస్య దయాకరస్య భవతః కింవేదితవ్యం మయా
శంభో! త్వం పరమాంతరంగ ఇతి మే చిత్తే స్మరామ్యన్వహం॥

టీక. యో...స్య-యోగ=అలభ్యవస్తువులను లభింపఁజేయుటయందును, క్షేమ=లబ్ధమైనదానిని పరిపాలించుటయందును, ధురంధరస్య=భారమును వహించినట్టియు, సకలశ్రేయః ప్రదోద్యోగినః=సమస్తశుభంబులనిచ్చెడు నట్టి యుద్యోగము గలిగినట్టియు, దృ...నః-దృష్టాదృష్ట=ఐహికాముష్మికములకు, మత=సమ్మతమైన యుపాయమును, ఉపదేశకృతినః=ఉపదేశించు నేర్పుగలిగినట్టియు, బాహ్యాంతరవ్యాపినః=బాహ్యప్రపంచమందును నిండియున్నట్టియు, సర్వజ్ఞస్య=సర్వజ్ఞుఁడవైనట్టియు, దయాకరస్య=దయఁజూచునట్టియు, భవతః=నీయొక్క (సంబంధమైనది), మయా=నాచేతను, వేదితవ్యం=తెలియఁదగినదియు, కిం=ఏమియున్నది? త్వం=నీవు, మే=నాకు, పరమాంతరంగః=అత్యంతాప్తుఁడవు, ఇతి=అని, అన్వహం=ప్రతిదినమును, చిత్తే=మనస్సునందు, స్మరామి=తలఁచుచున్నాను.

శా॥ యోగక్షేమభరంబుదాల్చి, శుభదోద్యోగంబునందుండి, స
త్త్వాగమ్యంబు మతంబుదెల్పుట కుపాధ్యాయుండవై సర్వవి
త్ప్రాగల్భ్యంబున సంతతున్ వెలుఁగుచున్ దాక్షిణ్యముఁజూపు ని
న్నేఁ గోరందగు నేది యాప్తునిగ ధ్యాసింతున్ సదా శంకరా!॥35

తా. ప్రజలయోగక్షేమభారము వహించుట, సకలశ్రేయస్సుల నొసఁగుచుండుట, ఐహికాముష్మికసాధనంబులైన యుపాయముల నుపదేశించుట, ఎక్కడఁజూచినను తానయై నిండియుండుట, సర్వజ్ఞత్వము, ఎల్లరును దయతోఁ జూచుట, ఇవి యన్నియు నీగుణములుఁగదా! పరమేశ్వరా! మహాదేవ! మహానుభావా! ఇంక నేనేమి తెలిసికొనవలయును? నీవే నాకు పరమాప్తుఁడవని యెల్ల వేళలను దలంతును. అదియే నాకు శ్రేయస్కరమగుఁగాక.

శ్లో॥ భక్తోభక్తిగుణావృతే ముదమృతాపూర్ణే ప్రసన్నే మనః
కుంభేసాంబ! తవాంఘ్రిపల్లవయుగం సంస్థాప్య సంవిత్ఫలం

సత్వంమంత్ర ముదీరయన్ నిజశరీరాగారశుద్ధిం వహన్
పుణ్యాహం ప్రకటీకరోమి రుచిరం కల్యాణ మాపాదయన్॥

టీక. హేసాంబ=ఓసాంబమూర్తి!భక్తః = భక్తుడనైన నేను, నిజశరీర=స్వకీయశరీరమనునట్టి, అగారశుద్ధిం = గృహముయొక్క పరిశుద్ధిని (దోషములు లేమి) వహన్=సంపాదించుచున్న వాడనై, రుచిరం=మనస్సునకింపైన, కల్యాణం=మంగళమనియెడు వివాహమంగళమును, ఆపాదయన్ = సంపాదింపఁ బోవుచు, భక్తిగుణావృతే=భక్తియను నూలుపోఁగులతోఁ జుట్టఁబడినదియు, ముదమృతాపూర్ణే=సంతోషమనునట్టి యుదకములతో నిండించఁబడినదియు, ప్రసన్నే = స్వచ్ఛమైనదియు నగు, మనఃకుంభే=మనస్సను కలశమందు, తవ=నీయొక్క, అంఘ్రిపల్లవయుగం = పాదంబులనురెండు పల్లవములను, సంవిత్ఫలం=జ్ఞానంబను కొబ్బరిబొండఁబును, సంస్థాప్య = ఉనిచి, సత్త్వం=సత్త్వగుణ ప్రధానమైన,మంత్రం = తారకమంత్రమును,ఉదీరయన్=ఉచ్చరించుచు, పుణ్యాహం=పుణ్యాహవాచనమును, ప్రకటీకరోమి=ప్రకాశింపఁ జేయుదురు.

మ॥ అమితానందసుధాప్రపూర్ణము, సముద్యద్భక్తిపాశావృతం
బు, మనఃకుంభమునన్ భవత్పదయుగంపుం గెంజిగుళ్ళుంచి ది
వ్యమనీషాఫలముం గదించి, హితకల్యాణాప్తికై దేహగే
హము సంశుద్ధికి సత్వమంత్రమునఁ బుణ్యాహంబుగావించెదన్ ॥ 36

తా. ఓ సాంబమూర్తీ! నేను భక్తుండనై నాశరీరం బనుగృహంబును నిష్కష్టముగా శుద్ధపఱచికొని మనఃప్రియంబగు కల్యాణంబును గావింపఁబూని యందులకుగా భక్తియను నూలుపోఁగులు చుట్టి సంతోషమను జలంబుతో నించిన నామనస్సను కలశంబున నీపాదపల్లవములను, నీజ్ఞానంబను నారికేళఫలంబును జేర్చి కలశస్థాపనముచేసి తారకమంత్రోచ్చారణపూర్వకముగాఁ బుణ్యాహవాచనము నెఱవేర్తును. ఎల్లవేళలను మనస్స్ఫూర్తిగా మీపాదపద్మములను స్మరించెద నని తాత్పర్యము.

శ్లో॥ ఆమ్నాయాంబుధి మాదరేణ సుమనస్సంఘా స్సముద్యన్మనో
మంథానం దృఢభక్తిరజ్జుసహితంకృత్వా మధిత్వా తతః

సోమం కల్పతరుం సుపర్వసురభిం చింతామణిం ధీమతాం
నిత్యానందసుధాం నిరంతరరమాసౌభాగ్య మాతన్వతే॥

టీక. సుమనస్సంఘాః = పండితబృందములు (దేవబృందములు). సముద్యత్ = గుణసముదాయముతో నొప్పుచున్న, మనః = మనస్సును, దృఢభక్తి రజ్జుసహితం= అచంచలభక్తియను త్రాటితోఁగూడిన, మంథానం=కవ్వమునుగా, కృత్వా = చేసి, ఆమ్నాయాంబుధిం=వేదసముద్రమును, ఆదరేణ=ఆసక్తితో, మథిత్వా=తరిచి, తతః= దానివలన, సోమం=చంద్రుని, కల్పతరుం=కల్పవృక్షమును, సుపర్వసురభిం=కామధేనువును, చింతామణిం=చింతామణిని, ధీమతాం = బుద్ధికి సమ్మతమైన, నిత్యానందసుధాం = శాశ్వతానందప్రదమైన యమృతమును, నిరంతరరమాసౌభాగ్యం=అవిచ్ఛిన్న లక్ష్మీసమృద్ధిని, ధీమతాం=బుద్ధిమంతులకు, కల్పద్రుమం=కల్పవృక్షమువంటివాఁడును, సుపర్వసురభిం=కామధేనువువంటివాఁడును, చింతామణిం=చింతామణివంటివాఁడును, నిత్యానంద సుధాం = అమృతమువంటి నిత్యానందస్వరూపుఁడును, నిరంతరరమాసౌభాగ్యం=మోక్షలక్ష్మీసమృద్ధిరూపుఁడును నగు, సోమం=ఉమాసమేతుఁడగు పరమేశ్వరుని, ఆతన్వతే = విస్తరించి పొందుచున్నారు.

మ॥ తలఁపుంగవ్వము భక్తి రజ్జువులచేతఁ గట్టి యామ్నాయపుం
జలధిం బ్రేమమెయిన్ మథించి, సుమనస్సంఘుంబు తాఁగైకొనన్
దలఁపుంజెట్టు, సుపర్వధేనువును, జింతారత్నముం, సోము న
స్ఖలితానందసుధం నిరంతర రమా సౌభాగ్య సాయుజ్యమున్॥37

తా. దేవతలందఱును మందరగిరిని కవ్వముగాఁ జేసి సముద్రము మథించి కల్ప వృక్షము, కామధేనువు, చింతామణి, అమృతము, చంద్రుఁడు, వీనిని సంపాదించినట్లు విద్వాంసులందఱు తమమనస్సును కవ్వముగాఁజేసి భక్తియనుత్రాడు గట్టి వేదంబులనియెడు మహాసముద్రమును తరిచి యందుండి భక్తిశాలురకు కల్పవృక్ష చింతామణి కామధేనువులవంటివాఁడును నిత్యానందస్వరూపుఁడును మోక్షలక్ష్మీస్వరూపుఁడును నగు సోమేశ్వరుని సాధించుచున్నారు.

శ్లో॥ ప్రాక్పుణ్యాచలమార్గదర్శితసుధామూర్తిః ప్రసన్న శ్శివ
సోమ స్సద్గణసేవితో మృగధరః పూర్ణ స్తమోమోచకః

చేతఃపుష్కరలక్ష్మితో భవతిచే దానందపాథోనిధిః
ప్రాగల్భ్యేనవిజృంభతే, సుమనసాం వృత్తి స్తదాజాయతే॥

టీక. ప్రా... త్తి-ప్రాక్పుణ్యాచల=పూర్వజన్మమందలి పుణ్యములగుట్టయొక్క; తూర్పుదిక్కున నుండు పుణ్యాకరమైన పర్వతము (ఉదయగిరి) యొక్క, మార్గ=మార్గమున, దర్శిత=చూపఁబడిన, సుధామూర్తిః = అమృతశరీరము (అమృతమయమగు బింబము) కలవాఁడు, ప్రసన్నః = స్వచ్ఛమైనవాఁడును, శివః=ఆనందస్వరూపుఁడు (ఆహ్లాదకరమైనవాఁడు), సద్గణసేవితః = సజ్జనపుంజముచేఁ బూజింపఁబడినవాఁడు (నక్షత్రగణముచేఁ జుట్టుకొనఁబడినవాఁడు), మృగధరః=లేడినిదాల్చినవాఁడు, పూర్ణః= అంతటను నిండినవాఁడు, (షోడశకలాపరిపూర్ణుఁడు), తమోమోచకః=అజ్ఞానము (చీకఁటి) బాపువాఁడు, సోమః = ఈశ్వరుం డనుచంద్రుఁడు, ప్రాగల్భ్యేన=ప్రౌఢిమచేత, చేతఃపుష్కరలక్షితః=హృదయాకాశమందు చూడఁబడినవాఁడు, భవతిచేత్ = అగునేని, ఆనందపాథోనిధిః = ఆనందసముద్రము, విజృంభతే = ఉప్పొంగుచున్నది,

తదా=అప్పుడు, సుమనసాం = సంస్కరింపఁబడిన చిత్తము గలవారలకు, వృత్తిః = (అం దోలలాడవలయునను) ప్రవృత్తి, జాయతే=కలుగుచున్నది.

మ॥ పరిపూర్ణుండు, సుధామయుండు, శివుఁడున్ బ్రాక్పుణ్యశైలాధ్వ వి
స్ఫురణుం, డేణధరుండు, సోముఁడు, తమంపుంబోక, సత్సేవితుం
డరయన్ మానసపుష్కరంబునకు రా నానందపాథోధి బి
ట్టు రహించున్ సుమనఃప్రవృత్తియును బుట్టున్ బోధనాశక్తిమై॥

తా. పురుషుఁడు పూర్వజన్మమందు సంపాదించుకొనిన యుదయపర్వత ప్రాయంబగు పుణ్యము మీఁదుగాఁ దనయమృతశరీరంబు భక్తలోకంబులకుఁ గనుపఱచి ప్రసన్నుఁడు ఆనందమయుండు నయి నక్షత్రపుంజంబట్లు సాధుబృందంబులు చుట్టుకొని సేవింప మృగధరుండును పరిపూర్ణుఁడును తమోనివారకుండు నగుచు చంద్రుఁడుంబోలె హృదయాకాశమందు సోమేశ్వరుండు పరమప్రబోధముతో వెలుగొందెనేని ఆనందసముద్ర ముప్పొంగును. అప్పుడు శుద్ధతరంగు లగు విబుధులచిత్తము రంజిల్లును.

శ్లో॥ ధర్మో మే చతురంఘ్రికస్సుచరితః పాపం వినాశం గతం
కామక్రోధమదాదయో విగళితాః కాలాస్సుఖా విష్కృతః,
జ్ఞానానంద మహౌషధి స్సుఫలితా కైవల్యనాథే సదా
మాన్యే మానసపుండరీకనగరే రాజావతంసే స్థితే॥

టీక. రాజావతంసే=చంద్రుఁడు శిరోభూషణముగాఁ గలవాఁడును (రాజశ్రేష్ఠుఁడును), మాన్యే=సర్వపూజ్యుఁడును (సర్వసమ్మతుఁడును) నగు శివుఁడు (రాజు), మే=నాయొక్క, మానసపుండరీకనగరే=కమలమువంటి మనస్సనియెడు నగరమందు, కైవల్యనాథే=కైవల్యముతోఁగూడిన ప్రభువై, స్థితే=ఉండఁగా, చతురంఘ్రికః=నాలుగు పాదములు గలిగిన, ధర్మః=ధర్మము, సుచరితః = సుఖముగా నాచరింపఁబడినది. పాపం = పాపము, వినాశం = నాశమును, గతం = పొందినది. కామక్రోధమదాదయః = కామము క్రోధము లోభము మోహము మదము మాత్సర్యము ననునవి, విగళితాః = తొలఁగిపోయినవి, కాలాః = పక్షము మాసము సంవత్సరము మొదలగు

కాలములు, సుఖావిష్కృతః = సుఖమును ప్రకటించుచున్నవి. జ్ఞా...ధిః-జ్ఞానానంద్య = జ్ఞానసాధనగ్రంథబాహుళ్య మనియెడు, మహౌషధిః = సిద్ధిసాధనమయిన యౌషధి, సదా = ఎల్లవేళలను, సుఫలితా = చక్కఁగా ఫలించినది. భవతి = అగుచున్నది.

మ॥ శ్రీమన్మానసపుండరీకనగరీ సింహాసనంబుల్ ద్రిరో
కీమాన్యుండగు రాజమౌళి యెపుడెక్కెన్ బాప మద్దే చనెన్
గామాదుల్ నశియించె, ధర్మమును నల్గాళ్ళం బ్రవర్తించె, వి
ద్యామూల్యంబులు గ్రంథముల్ ప్రబలె సౌఖ్యంబిచ్చెఁగాలస్థితుల్॥

తా. ధార్మికుఁడైనరాజు స్వతంత్రాధీశ్వరుఁడై నగరియందుండి పరిపాలించుచుండఁగా దోషములన్నియుఁ దొలఁగిపోయి భూమి ఫలవంతమై సర్వసమృద్ధి గలిగినట్లు నాహృదయపుండరీకమందు పరమేశ్వరుఁడు మోక్షాధినాథుఁడై నివశించియుండ నాకు కామక్రోధాద్యంతశ్శత్రువర్గము పాపములుం దొలఁగిపోయి జ్ఞానధనంబు లనియెడు నౌషధులు ఫలించి యెల్లవేళలను సుఖంబు సమకూటినది.

శ్లో॥ ధీయంత్రేణ వచో ఘటేన కవితాకుల్యోపకుల్యాక్రమై
రానీతైశ్చ సదాశివస్య చరితాంభోరాశిదివ్యామృతైః,
హృత్కేదారయుతాశ్చ భక్తికలమాః సాఫల్యమాతన్వతే
దుర్భిక్షాన్మమ సేవకస్య భగవన్విశ్వేశ భీతిః కుతః॥

టీక. హేభగవన్ = షడ్గుణైశ్వర్య సంపన్నుఁడవైన, హేవిశ్వేశ = ఓసకలభువనాధిపతీ, ధీయంత్రేణ = బుద్ధియను మోటతో, వచోఘటేన = వాక్కనుబొక్కెనచేత, కవితాకుల్యోపకుల్యాక్రమైః = కవిత్వమనియెడు కాలువలు పిల్లకాలువలు మొదలగువానిగుండా, ఆనీతైః = (హృదయ మనుపొలములోనికి) తేఁబడిన, సదాశివస్య = పరమశివునియొక్క, చ...తైః-చరితాంభోరాశి = చరిత్రలనియెడు సముద్రముయొక్క, దివ్యామృతైః = మంచినీళ్ళచేతను, హృత్కేదారయుతాః = హృదయం బనుపొలమునఁ బుట్టియున్న, భక్తికలమాః = భక్తియను వరిపైరులు, సాఫల్యం = పంటను, ఆతన్వతే = విస్తరించుచున్నవి. సేవకస్య = నీసేవకుఁడనగు, మమ = నాకు, దుర్భిక్షాత్ = కఱవువలన, భీతిః = భయము, కుతః = ఎక్కడిది?

మ॥ పలుకుం బానసుటించి యీశ్వరకథా పాథోధిదివ్యామృతం
బలవిజ్ఞానపుశేతమై లి కవిత్వోద్యత్సారణీ ధోరణిన్
దలఁపుం జేనికిఁదోలి బత్తి వరిపంటల్ జాలఁబండింప న
వ్వల నీదాసున కేటి కాటకపుటుత్పాదంబు విశ్వేశ్వరా!॥ 40

తా, హేభగవన్! విశ్వేశ్వరా! నీచరిత్రం బనుమహాసముద్రములోని దివ్యామృతము కవిత్వం బనుకాలువలు పిల్లకాలువలు మొదలగువానిగుండ వాక్కను కుండతో నాబుద్ధి యను మోటవలన హృదయమను పొలములోనికి బ్రవహించి భక్తి యను సస్యమును ఫలవంతముఁగా జేయుచున్నది. ఇఁక నెంతకఱవు వచ్చినను నాకేమి భయము. మీచరిత్రలు తలఁచుచు భక్తితో మిమ్మెప్పుడు సేవించు చుందునని భావము.

శ్లో॥ పాపోత్పాతవిమోచనాయ రుచిరైశ్వర్యాయ మృత్యుంజయ
స్తోత్రధ్యాననతిప్రదక్షిణసపర్యాలోకనాకర్ణనే,

జిహ్వాచిత్తశిరోంఘ్రి హస్తనయన శ్రోత్రై రహం ప్రార్థితో
మామాజ్ఞాపయతన్నిరూపయముహుర్మామేవ మామేఽవచః॥ 41

టీక. హేమృత్యుంజయ = మృత్యువును జయించినవాఁడా! పాపోత్పాతవిమోచనాయ = పాపంబనునుత్పాతమును బాపుటకొఱకును, రుచిరైశ్వర్యాయ = ఇష్టమైన యైశ్వర్యముకొఱకును, స్తో... నే-స్తోత్ర = (నిన్ను) స్తోత్రముచేయుట, ధ్యాన= (నిన్ను) ధ్యానించుట, నతి = (నీకు) నమస్కారము చేయుట, ప్రదక్షిణ = (నీ) ప్రదక్షిణము చేయుట, సపర్యా = (నీ) పూజసేయుట, ఆలోకన = (నిన్ను) చూచుట ఆకర్ణనే = (నీకథలు) వినుట-వీనివిషయమై, జి...త్రైః-జిహ్వా = నాలుకచేతను చిత్త = మనస్సుచేతను, శిరః = శిరస్సుచేతను, అంఘ్రి = పాదములచేతను, హస్త = చేతులచేతను, నయన = కన్నులచేతను, శ్రోత్రైః = చెవులచేతను, అహం = నేను, ప్రార్థితః = ప్రార్థింపఁబడితిని. మాం = నన్ను, ఆజ్ఞాపయ = ఆజ్ఞాపింపుము (అట్లుచేయుమని సెలవిమ్ము), తత్ = అస్తోత్రాదికమునుగూర్చి, మాం = నన్ను, ముహుః =

మాటిమాటికి, నిరూపయ = పురికొల్పుము. మే=నాకు, అవచః=మూఁగతనము మేవ=కలుగనీయకుము.

శా॥ ధ్యానస్తోత్రనతి ప్రదక్షిణసపర్యాలోకనాకర్ణన
శ్రీనొందన్ మది నాల్కయుఁ దలయు నంఘ్రిద్వంద్వముం గేల్గనుల్
వీనుల్ నన్ద్వరపెట్టుచున్నవి యఘాలిన్ బాసి యైశ్వర్యసం
ధానప్రాప్తికి మూకభావమిడ కాజ్ఞాపింపు నీదాస్యముం॥ 41

తా. ఓ మృత్యుంజయుఁడా! పాపములు నశించియిష్టార్థము సిద్ధించుటకుగా పరమేశ్వరుని స్తుతింపు మని నాలుకయు, ధ్యానింపు మని మనసును, నమస్కరింపు మనిశిరస్సును, ప్రదక్షిణము చేయు మని పాదములును, పూజించు మని చేతులును, చూడు మని కన్నులును, కథలు విను మని చెవులును, నన్ను గోరుచున్నవి. నీయాజ్ఞ లేనిదే ఆకోరిక నే నెట్లు తీర్చగలుగుదును? నాకాజ్ఞయిచ్చి పలుమా అట్లు చేయుటకు నన్నలవఱుపుము. ఇందు నాకు మూఁగతనము మతిలేమి కుంటితనము గ్రుడ్డితన

ము మొదలగునవి రాకుండఁ జూడుము. ప్రతిబంధక మేమియు లేకుండఁ జింతితార్థసిద్ధియొసఁగు మని తాత్పర్యము.

శ్లో॥ గాంభీర్యం పరిఖాపదం ఘనధృతిః ప్రాకార ఉద్యద్గుణ
స్తోమశ్చాప్తబలం ఘనేంద్రియచయో ద్వారాణి దేహాస్థితః,
విద్యా వస్తు సమృద్ధి రిత్యఖిలసామగ్రీసమేతే సదా
దుర్గాతిప్రియ దేవ మామకమనోదుర్గే నివాసం కురు॥ 42

టీక. హేదుర్గాతిప్రియ=పర్వతదుర్గమందు మిగుల ప్రీతిగలిగిన, హేదేవ=ఓయిపరమశివుఁడా, పరిఖాపదం=అగడ్తకు లక్షణమయిన, గాంభీర్యం=గాంభీర్యము (లోఁతు) ను, ఘనధృతిః=దిట్టమైనధైర్యము, ప్రాకారః=కోటగోడయును, ఉద్యద్గుణస్తోమః=పుట్టుచున్న సద్గుణపుంజము, ఆప్తబలం=నమ్మకమైన బలమును, దేహాస్థితః=శరీరమందున్న, ఘనేంద్రియచయః=కన్ను మొదలగు నింద్రియములు, ద్వారాణి=రాకపోకలకు ద్వారములును, విద్యా=ఈశ్వరుని గురించిన జ్ఞానము, వస్తు

సమృద్ధిః=పదార్థ సంపత్తియును, ఇతి=ఇట్టి, అఖిలసామగ్రీ సమేతే=దుర్గమునకుఁ గావలసిన పదార్థములన్నియు సమగ్రముగానున్న, మామకమనోదుర్గే=నామనస్సను దుర్గమందు, సదా=ఎప్పుడును, నివాసః=నివాసము, కురు=చేయుము.

మ॥ ఘనగాంభీర్యము గడ్త, మేటిధృతి ప్రాకారంబు, సాధూత్తుగుణం
బనుకూలంబు బలంబు, నింద్రియములే ద్వారాళి, విద్యాది వ
స్తునికాయంబు ధనంబు, మామక మనోదుర్గానకుఁ దాన ని
త్యనివాసం బొనరింపవచ్చుఁగద దుర్గాసక్త! భక్తప్రియా!॥ 42

తా. మిగుల దుర్గమంబగు కైలాసపర్వతమునఁ బ్రీతితో నివసించుచున్న యోదేవా! నా మనంబు గాంభీర్య మగడ్తగను, ధైర్యము ప్రాకారముగను, ఉదయించు సుగుణంబులు బలంబుగను, చక్షురాదీంద్రియములు ద్వారములుగను, పరమశివజ్ఞానము సర్వపదార్థ సంపత్తిగను దుర్గలక్షణ సమగ్రంబైయున్నది. దుర్గప్రియుండవు గావున నీవిందు నివసింపుము.

శ్లో॥ మాగచ్ఛ త్వమితస్తతో గిరిశ భో మయ్యేవ వాసం కురు
స్వామి న్నాదికిరాత మామకమనః కాంతార సీమాంతరే,
వర్తంతే బహుశో మృగా మదజుషో మాత్సర్యమోహాదయ
స్తాన్ హత్వా మృగయావినోదరుచితా లాభం చ సంప్రాప్స్యసి॥ 43

టీక. హే ఆదికిరాత = ఓయాదికిరాతమూర్తీ! భోగిరీశ = ఓకైలాసవాసా! స్వామిన్ = మహాప్రభో! త్వం = నీవు, ఇతస్తతః = ఇటునటు, మాగచ్ఛః = పోకుము, మయ్యేవ = నాయందే, వాసం = నివాసమును, కురు = చేయుము, మామకమనః కాంతారసీమాంతరే = నాహృదయంబను నరణ్యప్రాంతమున, మదజుషః = (మమ్మెవ్వరును జయింపలేరను) గర్వముతోఁగూడిన, మాత్సర్యమోహాదయః = మాత్సర్యము మోహము మొదలగు, మృగాః = అడవిమృగములు, బహుశః = అనేకములుగా, వర్తంతే = తిరుగుచున్నవి. తాన్ = వానిని, హత్వా = చంపి, మృగయావినోదరుచితాలాభంచ = వేటతోకాలముగడపుటయందలి కోరికయొక్క ఫలితమును, సంప్రాప్స్యసి = పొందఁగలవు.

మ॥ ఇదిగో ఆటవికిరాత! యేమిటికి నీ వేటాడఁ దాఁగాడ నా
హృదయారణ్యమునన్ జనించుచునిటు నిత్యక్రూరసత్త్వంబు లు
న్నడజుష్టంబులు హద్దులేక తిరుగన్ మాత్సర్యమోహాదులా
కడ పుంగూలిచి తేలుమయ్య మృగయా కౌతూహలక్రీడలన్॥ 43

తా. ఓ ఆదికిరాతమూర్తీ దేవా! నీవెందును బోక నామనమునందయుండుము. నామనంబు మహారణ్యంబు. అందు కామక్రోధాదులు క్రూరమృగంబులు మెండుగా నున్నవి. వాని వేటాడి వేటయందలి నీయానందము దీర్చుకొందువు.

శ్లో॥ కరలగ్నమృగః కరీంద్రభంగో ఘనశార్దూలవిఖండనోఽస్తజంతుః
గిరిశో విశదాకృతిశ్చ చేతః కుహరే పంచముఖోఽస్తి మే కుతో భీః॥

టీక. కరలగ్నమృగః = చేతనంటికొన్న మృగముగలవాఁడును, కరీంద్రభంగః = గజాసురుని భంగపఱచినవాఁడును (ఏనుఁగులఁజంపునదియు), ఘనశార్దూలవిఖండనః = ప్రబలుఁడైన వ్యాఘ్రాసురుని ఖండించినవాఁడును (పెద్దపులులఁ జంపునదియు), అస్తజంతుః =

తనయందు లీనమగు ప్రాణికోటిగలవాఁడును (జంతువులనిరసించునదియు), గిరిశః = పర్వతమందు శయనించువాఁడును, విశదాకృతిః = తెల్లనిశరీరగకాంతిగలవాఁడును, పంచముఖః = అయిదుముఖములుగలవాఁడును, (తెఱువఁబడిన ముఖముగలదియు) నగు పరమేశ్వరుఁడను సింహము, మే = నాయొక్క, చేతఃకుహరే = చిత్తంబను గుహాయందు, అస్తి = కలదు, మే = నాకు, భీః = భయము, కుతః = ఎక్కడిది.

గీ॥ హస్తవిన్యస్తమృగము, గజాసుభంగ
మస్తజంతువ్రజం, బురు వ్యాఘ్రహరము
తతగిరీశ పంచముఖంబు ధవళమూర్తి
హృదయ గుహానుండ నాకు నింకేటిభయము ॥ 44

తా. సింహమునకు మృగములు చేత జిక్కుచుండును. పరమేశ్వరుఁడు మృగమును చేత నిఱికించుకొనియె. అది వ్యాఘ్రముల ఖండించును. ఈయన వ్యాఘ్రాసురుని ఖండించెను. దానిఁజూచి జంతువులన్నియుఁ గనపడకుండఁబాఱిపోవును. ఆయనయందే

జంతుజాలమంతయు లయించును. ఇరువురకును పర్వతమే వాసస్థలము, శరీరకాంతి తెలుపు, పంచముఖత్వ ముభయులకు నున్నది. అట్టి మహాదేవుఁడు సింహములాగున నాచిత్తకుహరమునందు నివసించియున్నాఁడు. నాకేభీతియును లేదు.

శ్లో॥ ఛందశ్శాఖిశిఖాన్వితై ర్ద్విజవరై స్సంసేవితే శాశ్వతే
సౌఖ్యాపాదిని ఖేదభేదిని సుధాసారైః ఫలై ర్దీపితే,
చేతః పక్షిశిఖామణే త్యజ వృథా సంచార మన్యై రలం
నిత్యం శంకర పాదపద్మయుగళీ నీడే విహారం కురు॥ 45

టీక. హేచేతఃపక్షిశిఖామణే=మనస్సనియెడు పక్షిశ్రేష్ఠమా! ఛందశ్శాఖిశిఖాన్వితైః=వేదములనియెడు వృక్షములయొక్క కొమ్మలచివరలతో (వేదాంతములతో), అన్వితైః=సంబంధించిన, ద్విజవరైః=బ్రాహ్మణశ్రేష్ఠుల (పక్షిశ్రేష్ఠముల)చేత, సంసేవితే=ఆశ్రయింపఁబడినదియు, శాశ్వతే=నిత్యమైనదియు, సౌఖ్యాపాదిని=సుఖము సంపాదించునదియు, సుధాసారైః=అమృతరసముగల, ఫలైః=ఫలములతో, ఖేద

ఖేదిని = సంసారదుఃఖమును (ఆకలిని) పోఁగొట్టునదియు, దీపితే = ప్రకాశవంతమైన, శంకరపాదపద్మయుగళీనీడే= ఈశ్వరునియొక్క పాదపద్మద్వంద్వమను గూఁటియందు, విహారం=విహారమును, కురు = చేయుము, అన్యైః = ఇతరములతో, అలం = చాలును, వృథా = నిష్ఫలమైన, సంచారం=సంచారమును, త్యజ = విడువుము.

శా॥ చండశ్యాఖశిఖాయుత ద్విజవరస్ఫారంబు, నిత్యంబు, స్వ
చ్ఛందానందము ఖేదభేదియు, సుధాసారోరుసమ్యక్ఫలా
స్పందం, బిందుకలావతంసుని పదాబ్జద్వంద్వమన్ గూట నో
డెందంపుం ద్విజరాజ! నిల్వుమితరో డ్డీనంబు లింకేటికిన్॥ 45

తా. ఓచిత్తపక్షిసత్తమా! ఇటునటు దిరిగి యేల వృథా శ్రమపడియెదవు! పరమేశ్వరుని పాదద్వంద్వము చక్కని చిలుకగూఁడు దాని కెన్నఁడును చలనంబులేదు. అందు చక్కని వెలుతురుగలదు. అది మిగుల సౌఖ్యావహము. అమృతఫలముగలిగి దుఃఖనివారకమై యొప్పుచున్నది. అందు విహరించి యానందింపుము. చూడు. అనేక

ద్విజసత్తము లాయాశాఖల శిఖరంబులను సంబంధించియుండి దాని నాశ్రయించుచుం దురు. నామనస్సు పరమశివుని పాదారవిందములనుమాత్రము దలంచుచుండుఁగాక యని తాత్పర్యము.

శ్లో॥ ఆకీర్ణే నఖరాజికాంతివిభవై, రుద్యత్సుధావైభవై
రాధౌతేఽపి చ పద్మరాగలలితే, హంసవ్రజై రాశ్రితే,
నిత్యం భక్తివధూగణైశ్చ, రహసి స్వేచ్ఛావిహారం కురు
స్థిత్వా మానసరాజహంస గిరిజా నాథాంఘ్రిసౌధాంతరే॥ 46

టీక. హే మానసరాజహంస=ఓమనస్సను రాజహంసమా! నఖరాజికాంతివిభవైః=గోటివరుసలయొక్క కాంత్యతిశయములచేత, ఆకీర్ణే = నిండియున్నదియు, ఉద్యత్సుధావైభవైః = దినదినము వృద్ధిఁబొందుచున్నచంద్రునియమృతకిరణములు వ్యాపించుటచే (సున్నపుపూతలచే), ఆధౌతే=శుభ్రపడినదియు, అపిచ = మఱియును, పద్మరాగలలితే = పద్మములయొక్క యెఱుపువంటి యెఱుపుతో నొప్పినదియు (పద్మ

రాగమణులు చెక్కఁబడినదియు), హంసవ్రజైః = హంసమంత్రధ్యానపరుల సమూహముల చేత (హంసలగుంపులచేత), ఆశ్రితే = సేవింపఁబడినదియు నగు, గిరిజానాథాంఘ్రి సౌధాంతరే = పార్వతీపతియొక్క పాదంబను మేడలోపల, రహసి = రహస్యమందు, భక్తివధూగణైస్సహ = భక్తియను భార్యలతోఁగూడ, నిత్యం=ఎప్పుడును, స్వేచ్ఛా విహారం = ఇష్టమైనసంచారమును, కురు=చేయుము.

చ॥ వరనఖరాజిరుక్చ్ఛయ విభాసితముల్, విలసత్సుధారస
స్ఫురితము, పద్మరాగరుచిజుష్టము,హంసగణాశ్రితం, బుమా
వరచరణారవిందమణిసౌధమునందు వసించి భక్తిసుం
దరతరుణీవిలాసకలనల్ గను మానసరాజహంసమా॥ 46

తా. ఓ నామానసరాజహంసమా! నీ వాపార్వతీకాంతుని పాదంబను సౌధాంతరాళమునం దేకాగ్రముగ భక్తికాంతాసమేతవై స్వేచ్ఛావిహారము ననుభవించి యానందింపుము. ఆపాదసౌధము గోళ్ళవరుసమెఱుంగుసమృద్ధిగా వెలుంగ నాచంద్రశేఖ

రుని మస్తకంబున నిత్యోదితుండైయుండు చంద్రుని యమృతకిరణప్రసారము సున్న ప్ర బూతగను పద్మములవంటి రక్తిమ పద్మరాగముల చెక్కడముగను జెలువొందియున్నదిం మఱియు హంస (హంసమంత్రము జపించువారియొక్క, హంసములయొక్క) సముదాయములచే నిత్యము నాశ్రయింపబడుచున్నది.

శ్లో॥ శంభుధ్యానవసంతసంగిని,హృదారామేఽఘజీర్ణచ్ఛదా
స్రస్తా, భక్తిలతా చ్ఛటావిలసితా పుణ్యప్రవాళశ్రితాః
దీప్యంతే గుణకోరకా,జపవచః పుష్పాశ్చ సద్వాసనాః
జ్ఞానానందసుధామరందలహరీ సంవిత్ఫలాభ్యున్నతిః॥ 47

టీక. శంభుధ్యాన = ఈశ్వరధ్యానంబను, వసంతసంగిని=వసంతర్తుసంబంధముగల హృదారామే = హృదయంబను పూవులతోఁటయందు, స్రస్తాః = రాలిపోయిన, అఘజీర్ణచ్ఛదాః = పాపంబులనునట్టి పండుటాకులును; విలసితాః=శోభమానములైన, పుణ్యప్రవాళశ్రితాః=పుణ్యములనునట్టి చిగురుటాకులను బొందినవియు

గుణకోరకాః=సద్గుణములనునట్టి మొగ్గలుగలవియు, జపవచఃపుష్పాః=జపవాక్యములను నట్టి పుష్పములుగలవియు, సద్వాసనాః=సత్కర్మసంస్కారములనునట్టి సువాసనలు గలవియు నగు, భక్తిలతాచ్ఛటాః = భక్తియను తీవజొంపములును; జ్ఞానానందసుధా మరందలహరీ = జ్ఞానము, ఆనందము నను అమృతమకరందములయొక్క ప్రవాహము; సంవిత్ఫలాభ్యున్నతిః=బ్రహ్మజ్ఞానమను ఫలాభివృద్ధియును, దీప్యంతే=ప్రకాశించు చున్నవి.

శా॥ ఏనః పర్ణము లెండిరాలి, సుకృతాహీన ప్రవాళంబులన్
జానై, సద్గుణ జాలకంబు జపవాచాసూనమై, మానసో
ద్యానంబందలి భక్తి వల్లిక శివధ్యానంపుఁ బేరామనిన్॥
జ్ఞానానంద సుధామరందలహరీ సంవిత్ఫలాప్తిన్ గనెన్॥ 47

తా. దేవా! మీధ్యానంబు వసంతకాలముగా సంప్రాప్తమగుటవలన నాహృద యంబను పూలతోటలోపాపములన్నియు పండుటాకులుగా రాలిపోయినవి. పుణ్యములు

చిగురుటాకులుగా మొలకలెత్తినవి. వానిమీఁద సద్గుణములు మొగ్గలుగా బయలుదేరినవి. నవనవలాడుచు మీభక్తితీవలు సాగుచున్నవి. అందు జపవచనంబులు పుష్పములుగ నుదయించినవి. సత్కర్మసంస్కారములు సువాసన వెదజల్లుచున్నవి. జ్ఞానానందము లమృతమకరందములుగాఁ జాఱుచున్నవి. బ్రహ్మజ్ఞానము ఫలంబుగా స్ఫురించుచున్నది. ఇట్లు నాహృదయ ముద్యానగుణంబు లన్నియుంగల్గి యొప్పారుచున్నది. కనుక నే హృదయారామ మనఁదగియున్నదని తాత్పర్యము.

శ్లో॥ నిత్యానందరసాలయం, సురమునిస్వాంతాంబుజాతాశ్రయం
స్వచ్ఛం, సద్ద్విజసేవితం, కలుషహృత్సద్వాసనావిష్కృతం,
శంభుధ్యానసరోవరం, వ్రజ మనో హంసావతంస! స్థిరం
కిం క్షుద్రాశ్రయపల్వలభ్రమణసంజాతశ్రమం ప్రాప్స్యసి॥ 48

టీక. హేమనోహంసావతంస=ఓమానసరాజహంసమా! ని...యం-నిత్యానంద=శాశ్వతానందమను, రస=ఉదకమునకు, ఆలయం=ఉనికిపట్టును. సు...యం-

సుర=దేవతలయొక్కయు, ముని = పరమహంసలయొక్కయు, స్వాంత=హృదయము లను, అంబుజాత=పద్మములను, ఆశ్రయం=ఆధారమును, స్వచ్ఛం=నిర్మలమును, సద్ద్విజసేవితం = యోగ్యులయినద్విజుల (రాజహంసల) చేత సేవింపఁబడినదియు, కలుషహృత్=పాపహారమును, స...తం-సద్వాసనా=సత్కర్మవాసనలచేత(సువాసనలచేత), ఆవిష్కృతం=ప్రకటింపఁబడినదియునగు, శం...రం-శంభుధ్యాన=ఈశ్వరధ్యానంబను, సరోవరం = మంచిసరస్సును, స్థిరం = స్థిరమైనదానిని, వ్రజ = పొందుమూ, క్షు...మం-క్షుద్రాశ్రయ= అల్పుల నాశ్రయించుటయను, పల్వలభ్రమణ=పడియలనుగుఱించిన త్రిప్పుటచేత, సంజాత = పుట్టిన, శ్రమం=ఆయాసమును, కిం = ఏల, ప్రాప్నోసి= పొందెదవు.

మ॥ అలఁతుల్ సేరెడు పల్వలంబులకు నేలాపోయి కీడొంద, న

స్ఖలితానంద రసాలయంబు,మునిరాట్స్వాంతాబ్జమూలంబు దు

ష్కలుషచ్ఛేది, సువాసనాఢ్యము, ద్విజస్ఫారంబు, స్వచ్ఛంబు శం
భ్వలఘుధ్యాన సరోవరంబునకుఁబొమ్మా యోమనోహంసమా॥ 48

తా. ఓ నామనోరాజహంసమా! క్షుద్రదేవతల నాశ్రయించుటవల్ల కొన్నిపాపములు తొలఁగినఁ దొలఁగుఁగాక. శాశ్వతానందము చేకూఱదు. అది కేవలము నీరునిలిచెడు చిన్నచిన్నగుంటలకెల్లఁబోయి శ్రమజెందుటగాని వేఱుకాదు. అట్టివట్టియాయాస మేలపడియెదవు? శంభుధ్యానముచేయుము. అది మహాసరోవరము. అందు శాశ్వతానందము జలముగను, దేవతలు, మునులు మున్నగువారిచిత్తములు కమలములుగను స్థిరముగా నిండియుండును. బ్రాహ్మణ క్షత్రియాదులగు పెద్దలెల్లరును హంసాదిపక్షులుగా నిత్యము సేవించుచుందురు. అది పాపములెల్లఁ బాపును. సత్కర్మసంస్కారమునగాని లభింపదు. మంచిమంచివాసనలను వెదజల్లుచుండును. తక్కిన చెఱువులవలె నది యొకప్పుడును తఱుఁగునదికాదు. బహిరంగసాధనములను విడచి యంతరంగసాధనము నవలంబింపుమని ముఖ్యాభిప్రాయము.

శ్లో॥ ఆనందామృతపూరితా హరపదాంభోజాలవాలోద్యతా
స్థైర్యోపఘ్నముపేత్య భక్తిలతికా శాఖోపశాఖాన్వితా,
ఉచ్చైర్మానసకాయమానపటలీ మాక్రమ్య నిష్కల్మషా
నిత్యాభీష్టఫలప్రదా భవతు మే సత్కర్మ సంవర్ధితా॥ 49

[illegible]

టీక. ఆ...తా-ఆనందా=(శివభక్తియందలి) ప్రేమయను, అమృత=ఉదకముతో, పూరితా=నింపబడినదియు, హ...తా-హర=శివునియొక్క, పదాంభోజ=పాదపద్మమను, ఆలవాల=పాదునుండి, ఉద్యతా=పుట్టిపెరిగినదియు, స్థై...ఘ్నం-స్థైర్య=చిత్తస్థైర్యంబను, ఉపఘ్నం=ప్రాకను, ఉపేత్య=పొంది, శాఖోపశాఖాన్విత=చిలవలు పలవలచే గూడుకొన్నదియు, ఉచ్చైః=ఉన్నతమైన, మా...లీం-మానస=మనస్సను, కాయమాన=పందిళ్ళయొక్క, పటలీం=సమూహమును, ఆక్రమ్య=అలముకొని, నిష్కల్మషా=చీడ మొదలగువానిచే శిథిలముగాక, సత్కర్మసంవర్ధితా=పురా

కృత పుణ్యకర్మముల (దోహదక్రియల) చేత వృద్ధిబొందింపఁబడినదియు నగు, భక్తి లతికా=భక్తియనుతీఁగ, మే=నాకు, నిత్యాభీష్టఫలప్రదా=శాశ్వతమైన నాయభీష్ట ఫలము నిచ్చునది, భవతు = అగుగాక.

చ॥ హరచరణాబ్జసేవ గుణమౌసుమఁటప మదఁబుప్రులన్ బెఱింగి, ని
బ్బరమగు తాల్మికంబమునఁ బ్రాకుచు రెమ్మలఁగొమ్మలన్ మనో
హరహృదయంపుఁ బందిటను నల్లి, సుకర్మలఁ బెంపుఁజెంది, యే
కొఱఁతయులేనిభక్తిలత కూర్చుత నిత్యఫలప్రసాదముల్॥ 49

తా. పరమేశ్వర సేవానురక్తి సీమపోలగను పరిశుద్ధాంతఃకరణములు పాదుగను చిత్తస్థైర్యము ప్రాకుడుకంబముగను నమరఁ బయలుదేరి ఊహలపల్లవల నల్లుకొనుచుఁ గ్రమముగా నున్నతమైన నామనస్సనియెడు పందిరి [illegible]కొని చీడమున్నగు దోషములచే శిథిలము గాకుండనున్న యీభక్తిలతా[illegible]కృత పుణ్యకర్మమను దోహదక్రియలచేఁ బెంపొంది నామనోభీష్టమగు శాశ్వతఫలంబును ఫలించుగాత.

శ్లో॥ సంధ్యారంభవిజృంభితం,శ్రుతిశిరస్థానాంతరాధిష్ఠితం
సప్రేమభ్రమరాభిరామ, మసకృ త్సద్వాసనాశోభితం,
భోగీంద్రాభరణం, సమ స్తసుమనఃపూజ్యం, గుణావిష్కృతం,
సేవే శ్రీగిరిమల్లికార్జునమహాలింగం శివాలింగితం

టీక, సం...తం-సంధ్యారంభ=సాయంకాలమందు, విజృంభితం=తాండవనృత్యమునవిజృంభించునట్టియు (పుష్పములువికసించునదియు), శృ...తం-శృతిశిరస్థానాంతర=వేదములకు శిరస్థానము లైనయుపనిషత్తులను నితరస్థలమందు (చెవులయందును, తలమీఁదను), అధిష్ఠితం=బోధ్యముగానున్నదియు (అలంకారముగనున్నదియు), స...మం-సప్రేమ=ప్రేమతోఁగూడిన, భ్రమరా(ర)=భ్రమరాంబికచేతను (తుమ్మెదలచేతను), అభిరామం=మనోహరమైనట్టియు, అసకృత్=ఎల్లప్పుడును, సం...తం-సద్వాసనా=సాధువులయొక్క భావనచేత (మంచిసువాసనచేత), శోభితం=ఒప్పునట్టియు, భో...ణం-భోగీంద్ర=వాసుకి (భోగవంతులకు), ఆభరణం=భూషణముగాఁ

కలిగినట్టి భోగపురుషులకు ఆభరణమయినటువంటి, సమస్తసుమనఃపూజ్యం-సమస్త=సమస్తమయిన, సుమనః=దేవతలకు పూజ్యం=పూజచేయతగినటువంటి, సకలమయిన పుష్పములలోపల శ్రేష్ఠమయినటువంటి, గుణవిష్కృతం=సత్వగుణప్రకాశితమయినట్టి గంధాది గుణములచేత ప్రకాశితమయినట్టి శ్రీగిరిమల్లికార్జునమహాలింగం-శ్రీగిరి=శ్రీశైలమందున్నట్టి మల్లికార్జున=మల్లెతీగెతో గూడుకొన్న మద్దిచెట్టుతో సమానమైనట్టి, మహాలింగం=సాంబశివుని, సేవే=సేవించుచున్నాను.

మ॥ తతసంధ్యోద్ధత, మున్నతశ్రుతిశిరస్థానాంతరన్యస్త, మం
చితరాగభ్రమరాభిరామము, గుణశ్రీకంబు, భోగీడలం
కృత, ముద్యత్సుమనః ప్రపూజ్యము శివాంగీకార్య, ముద్వాసనా
యతమా శ్రీగిరిమల్లికార్జునమహాద్యల్లింగముం గొల్చెదన్ ॥ 50

తా॥ పార్వతీదేవిచేత ఆలింగనముచేయబడి సాయంకాలమందు భక్తానుగ్రాహకమయినట్టియు పుష్పవికాసమును బొందినట్టియు, అనగా భక్తులను అనుగ్రహించునట్టి

వేదాంతస్థానములయందున్నట్టియు శిరస్సునందును చెవులయందునున్నట్టి, ప్రేమతో గూడుకొన్న భ్రమరాంబతోడను తుమ్మెదచేతనుకూడుకొన్నట్టి, మాటిమాటికి సత్పురుష భావనచేతను మంచివాసనచేతను ప్రకాశించునట్టివానుకి ఆభరణముగాకలిగినట్టియు భో పురుషులకు ఆభరణమయినట్టియు సకలదేవతలకు పూజ్యమయినట్టియు సకలపుష్పము కు శ్రేష్ఠమయినట్టి సత్వగుణప్రకాశకమయినట్టియు గంధాదిగుణములచేత ప్రకాశించునట్టి, శ్రీగిరిమల్లికార్జునమహాలింగమును అనగా మల్లికార్జున అన్నప్పుడు మల్లెపుష్పమును అర్థమవుచున్నది గనుక ఆలాగంటిసాంబశివుని సేవించుచున్నానని తా॥

శ్లో॥ భృంగీచ్ఛానటనోత్కటః కరిమద గ్రాహీస్ఫురన్మా
ధవాహ్లాదో నాదయుతో మహాసితవపుః పంచేషుణాచాదృతః
స్సత్పక్షస్సుమనోవనేషుసపునస్సాక్షాన్మదీయే మనోరాజీ
వే భ్రమరాధిపో విహరతాం శ్రీశైలవాసీవిభుః॥

టీ॥ భృంగీచ్ఛానటనోత్కటః-భృంగీ = భృంగియను ప్రమథునియొక్క, నటన =

నాట్యమందు, ఉత్కటః = ఇచ్ఛగలిగినట్టియు భృంగి=ఆడతుమ్మెదయొక్క, నటన=నాట్యమందు, ఉత్కటః=ఆసక్తి గలిగినట్టి, కరిమదగ్రాహీ=గజాసురునియొక్క మదమును గ్రహించిన స్ఫురన్మాధవాహ్లాదః = స్ఫురత్ -ప్రకాశించుచున్న, మాధవ- మోహినీరూపమును బొందిన విష్ణుదేవునియందు, ఆహ్లాదః=సంతోషముకలిగినట్టియు ప్రకాశించుచున్న వైశాఖమాసమందు సంతోషముగలిగినట్టి నాదయుతః ప్రణవనాదముతో కూడుకొన్నట్టియు ఝుంకారధ్వనితో గూడుకొన్నట్టి, మహాసితవపుః-గొప్పైన తెల్లనిశరీరముకలిగినట్టియు గొప్పైన నల్లశరీరముకలిగినట్టియు, పంచేషుణా చ=మన్మథునిచేత, ఆదృతః-స్వభావాలత్యాభావముచే తనిశ్చయింపబడినట్టియు ఆదరణచేయబడినటువంటి సుమనోవనేషు-సుమనః = దేవతలయొక్క అవనేషు = రక్షణములయందును సుమనః=పుష్పములయొక్క వనేషు-ఉద్యానాదులయందు, సత్పక్షః = విద్యమానాభిమానముకలిగినట్టియు చక్షురాదీంద్రియగోచరమయినట్టియు, శ్రీశైలవాసీ-శ్రీశైలమందు వాసముగానున్నట్టి, విభుః-ప్రభువైన భ్రమరాధిపః-భ్రమరాంబికకు పతియైన సాంబశివుడును భృంగశ్రేష్ఠమును, సాక్షాత్ = సా

క్షాత్కారముగాను, మన్మనోరాజీవే. మత్ = నాయొక్క, మనోరాజీవే = మనః-కమలమందు, విహరతాం-విహరించుగాక.

శా॥ భృంగీచ్ఛానటనోత్కటుం, డురుకరిప్రేంఖన్మదగ్రాహకుం
డుం, గామాదృతుఁడున్ మహాసితతనుండున్, మాధవాహ్లాది స
త్సంగుండున్ సుమనోవనప్రియుఁడు, నాదవ్యక్తి, శ్రీశైలమం
దుంగాపో భ్రమరాధిపుం డలరుచుండున్ నామనోబ్జంబునన్॥ 51

తా॥ భ్రమరాధిపః అన్నందున భ్రమరాంబికాపతియైన సాంబశివుడును, భ్రమరశ్రేష్ఠమును నామనఃకమలమందు విహరించుగాక అనిఅర్థమగుచున్నది కనుక తుమ్మెదయందునుండెడు ధర్మములనన్నిటిని సాంబశివునియందుకలుగచేసి స్తోత్రముచేసినాఁడు.

శ్లో॥ కారుణ్యామృతవర్షిణం ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మ
ఠం విద్యాసస్యఫలోదయాయ సుమనస్సంసేవ్యమిచ్ఛాకృతిమ్

నృత్యద్భక్తమయూరమద్రినిలయం చంచజ్జటామండలం శం
భో వాంఛతి నీలకంధర సదా త్వాం మే మనశ్చాతకః॥ 52

టీ॥ హేనీలకంధర=ఓయినల్లనికంఠముగలవాడా నల్లనియుదకమును ధరించియుండె డి మేఘుమా శంభో-సుఖకరుడవయినవాడా కారుణ్యామృతవర్షిణం-కరుణారసమనె డి అమృతమునువర్షించునట్టియు కరుణతో ఉదకమునువర్షించునట్టి ఘనవిపద్గ్రీష్మచ్ఛి దాకర్మఠం-ఘన-గొప్పైన విపత్=ఆపదలనెడు గ్రీష్మ-తాపముయొక్క ఛిదం=ఛేదిం చుటయందు కర్మఠం=కర్మశూరుడయినట్టి ఘన=గొప్పైన విపత్=సస్యాదిశోషణ రూపవిపత్తుకలిగిన గ్రీష్మ=గిష్మఋతువుయొక్క ఛిదా=ఛేదించుటయందు కర్మఠం-సమర్థమయినట్టి విద్యాసస్యఫలోదయాయ-విద్యా=విద్యయనెడి సస్య=పయిరుయొ క్క-ఫలోదయాయ=ఫలోదయముకొరకు సుమనఃసంసేవ్యం-సుమనః=దేవతలచేతను పెద్దలచేతను సంసేవ్యం-సేవింపదగినట్టియు సస్యఫలోదయముకొరకు కర్షకులచేత సేవింప దగినట్టి నృత్యద్భక్తమయూరం=నాట్యముచేయుచున్నాడెడు భక్తులనెడు నెమళ్లుకలిగినట్టి

యు నాట్యము చేయుచునుండె మేఘమందు ప్రీతికలిగిన నెమళ్లు కలిగినట్టి అద్రినిలయం-ఘ్రా సపర్వతమందుండునట్టియు పర్వతమందుండునట్టి చంచజ్జటామండలం-చంచత్-కదలుచుండెడు జటామండలము కలిగినటువంటియు మెఱుపులయొక్క సమూహము కలిగినట్టి, త్వాం-నిన్ను సదా = ఎల్లప్పుడు మే = నాయొక్క, మనశ్చాతకః-మనః = మనస్సనెడి చాతకః = వర్షబిందువులను భక్షించిజీవించెడిపక్షి వాంఛతి = కోరుచున్నది.

చం॥ పరుషవిపత్తపాతపము పారదయారసవృష్టిమాన్పుచున్
బరిణతిఁజూపి పిద్దియులసంటవు జారుజటాజటాలుఁడై
వరసుమనోగణాంబలర, భక్తమయూరులుగొల్వనద్రిపై
మురసెఁడు నీలకంధరవిభున్ మతిచాతకమిచ్ఛగించెడిన్ ॥ 52

తా॥ నీలకంధర అన్నందున నల్లని మెడకలిగిన సాంబశివునికిన్ని నల్లనియుదకము నుధరించిన మేఘమునకును అర్థమగునందున వర్షబిందువులను పానముచేసిజీవించెడి చాతకపక్షినిబోలిన నామనస్సు మేఘమునందలిధర్మములు కలిగియున్న నిన్ను కోరుచున్నది అని తాత్పర్యము.

శ్లో॥ ఆకాశేనశిఖీ, సమస్తఫణినాంనేత్రా కలాపీ, నతాను
గ్రాహీప్రణవోప దేశనినదైః కేకీతి యోగీయతే। శ్యామాశ్శై
లసముద్భవాం ఘనరుచిం దృష్ట్వానటంతం ముదా
వేదాంతోపవనే విహారరసికం తం నీలకంఠం భజే॥ 53

టీ॥ ఆకాశేన = ఆకాశముచేతను, శిఖీ = శిఖగలవాఁడు, అనగా వ్యోమకేశుఁడై నట్టిన్ని, శిఖీ = శిఖండముగలిగినట్టిన్ని, సమస్తఫణినాం=సమస్త-సకలమయిన, ఫణినాం-సర్పములకు, నేత్రా=ప్రభువైనవాసుకిచేతను, కలాపి = భూషణములుకలవాఁడైనటువంటిన్ని, కలాపములుకలిగినటువంటిన్ని, నతానుగ్రాహీప్రణవోపదేశనినదైః=నతానుగ్రాహీ = నమ్రులనుఅనుగ్రహించెడి, ప్రణవ-ఓంకారముయొక్క, నినదైః-ధ్వనులచేతను, కేకీ= కేకాధ్వనులుకలిగినట్టిన్ని, శ్యామాం = నల్లనయినటువంటిన్ని, శైలసముద్భవాం=పర్వతమందుఁబుట్టినటువంటి పార్వతినిన్ని, ఘనరుచిం= మేఘకాంతినిన్ని, దృష్ట్వా=చూచి, నటంతం = నాట్యముచేయుచున్నట్టిన్ని, వేదాంతోపవనే-వేదాంత=ఉపనిషత్తులనెడి,

ఉపవనే=క్రీడావనమందు, విహారరసికం-విహార=విహరించుటయందు, రసికం=పరవశుఁడయినట్టి, తం=అ, నీలకంఠం=నల్లనికంఠముకలిగినట్టి, సాంబశివుఁడను నెమలిని, ముదా=సంతోషముతో, అహం=నేను, భజే = సేవించుచున్నాను.

చ॥ అనఘకలాపియై ఫణికులాధిపుచే, శిఖియై సభంబుచే,
వినతజనావనప్రణవ విస్తరబోధనచేతఁ గేకియై,
ఘనరుచి శ్యామ నద్రిజను గాంచి నటించెను నీలకంఠుఁడ్రా
మినుకులతోఁటలోఁదిరుగు మేటిరసజ్ఞు భజింతునిచ్చలున్॥ 53

తా॥ అనగా నీలకంఠం అన్నందున నెమలియందుఁగలిగియుండెడు యావద్ధర్మములును సాంబశివునియందుఁ గలిగియున్నవిగాన నట్టిసాంబశివుని మిక్కిలిసంతోషముచేత నేను సర్వదా సేవించుచున్నానని తాత్పర్యము.

శ్లో॥ సంధ్యాఘర్మదినాత్యయోహరికరాఘాతప్రభూతానక
ధ్వానోవారిద గర్జితందివిషదాం దృష్టిచ్ఛటాచంచలా

భక్తానాంపరితోష బాష్ప వితతి ర్వృష్టి ర్మయూరీశివా
యస్మి న్నుజ్జ్వల తాండవం విజయతే తం నీలకంఠం భజే॥

టీక॥ సంధ్యాఘర్మదినాత్యయః-సంధ్యా=సాయంకాలసమయమనెడి,ఘర్మ దినాత్యయః-ఘర్మదినా=గ్రీష్మఋతుదివసములందు,అత్యయః=అతిక్రమించునటువంటి న్ని, మేఘప్రాదుర్భావకాలముగాను, అనగాఁ దోలుకటిగాను, హారికరాఘాతప్ర భూతానకధ్వానః = హరి-విష్ణువుయొక్క,కరా=హస్తములచేత, అఘాత=వాయింపఁ బడుటచేత, ప్రభూత=పుట్టిన,ఆనక=ఆనకమను వాద్యవిశేషముయొక్క, ధ్వానః-ధ్వని, వారిదగర్జితం-వారిద = మేఘముయొక్క, గర్జితం-ఉరుముగా, దివిషదాం=దేవతల యొక్క,దృష్టిచ్ఛటాచంచలా-దృష్టి=చూపులయొక్క,ఛటా=సమూహము,చంచలా= మెరుపుతీఁగెగాను, భక్తానాం = భక్తులయొక్క, పరితోషబాష్పవితతిః-పరితోషబా ష్ప=ఆనందాశ్రువులయొక్క,వితతిః=సమూహము,ధారావృష్టిః=ఎడతెగనివానగాను, శివా = పార్వతీదేవి, మయూరీ=ఆడునెమలిగాను, యస్మిన్ = ఏనీలకంఠునియందు,

ఉజ్జ్వలతాండవం-ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, తాండవం = నాట్యము, విజయతే=సర్వో త్కర్షమును బొందుచున్నదో, తం=ఆనీలకంఠుని, భజే=సేవించుచున్నాను.

మ॥ అల గోవిందు మృదంగపుంధ్వనియె గర్జారంభమై వేల్పుట
య్యాలచూపుంగములే మెఱుంగులయి భక్తానందబాష్పంపు సో
నలజాల్వానగ, సంజయుం దొలుకరిం గౌరీమయూరీమనం
బలరం దాండవమాడు నీలగళు నాట్యానర్గళుం గొల్చెదం॥ 54

తా॥ సాయంకాలసమయము తొలుకరిగాను, విష్ణువు వాయించు మృదంగధ్వని ఉరుము గాను, దేవతలచూపులు మెరుపులు గాను, భక్తులయొక్క ఆనందాశ్రుసమూహము వర్షము గాను, పార్వతీదేవి ఆడు నెమలి గాను, ఏనీలకంఠునియందు ఉజ్జ్వలతాండవము ప్రకాశించుచున్నదో ఆనీలకంఠు సేవించుచున్నానని తాత్పర్యము.

శ్లో॥ ఆద్యాయామితతేజసే శ్రుతిపదైర్వేద్యాయ సాధ్యాయ తే
విద్యానందమయాత్మనే త్రిజగతస్సంరక్షణోద్యోగినే।

ధ్యేయాయాఖిల యోగిభిస్సురగణై ర్గేయాయ మాయావినే
సమ్యక్తాండవ సంభ్రమాయ జటినే సేయంనతిశ్శంభవే॥ ౯౬

టీక॥ ఆద్యాయ=జగదుత్పత్తికిఁబూర్వమున్నటువంటి, అమితతేజసే-అమిత=అపరిమితమైనట్టి, తేజసె=జ్యోతిస్వరూపుఁడైన, శ్రుతిపదైః=వేదవాక్యములచేత, వేద్యాయ=తెలిసికోఁతగిన, సాధ్యాయ=భక్తానుగ్రహార్థముప్రతిష్ఠింపఁబడ్డ, విద్యానందమయాత్మనే=చిదానందాభిన్నస్వరూపముకలిగినట్టి, త్రిజగతః=త్రిలోకములయొక్క, సంరక్షణోద్యోగినే-సంరక్షణ=రక్షించుటయొక్క, ఉద్యోగినే-ఉద్యోగముకలిగినటువంటి, అఖిలయోగిభిః-అఖిల=సమస్తమయిన, యోగిభిః=యోగీశ్వరులచేత, ధ్యేయాయ=ధ్యానంచేయఁదగినట్టి, సురగణైః=దేవసమూహములచేతను, గేయాయ=గానంచేయఁదగినట్టి, మాయావినే=మాయాశక్తికలిగినట్టి, సమ్యక్తాండవసంభ్రమాయ-సమ్యక్=లెస్సగా తాండవం=నర్తనమందు, సంభ్రమాయ=త్వరకలిగినట్టి, జటినె=మునివేషధారి అయిన, తస్మై=అయిూ, శంభవే=ఈశ్వరునికొరకు, నతిః=నమస్కారము.

సీ॥ ప్రకృతికిమించి య • వ్వల వెలింగెడువాని
నమితతేజోమూర్తి • యైనవాని
తొలిపల్కుగములచే • దెలియంగఁదగువాని
నర్చాదులకు సాధ్యుఁ • డైనవాని
మహితవిద్యానంద • మయమూర్తియగువాని
నఖిలలోకములేలు • నట్టివాని
మౌనీశ్వరులచేత • ధ్యానింపఁదగువాని
జేజేకొలంబు భూ • షించువాని
గీ॥ అప్రమేయు నమేయమా • యావిహారి
తాండవారంభసంభ్రమో • ద్దండుఁడైన
మొదలిజడదారిఁ బ్రమథుల • మొదలియారి
అఘవిదారిఁ దలంచి జో • హారులిడుదు॥ 55

తా॥ అనగా జగత్తునకుఁ బూర్వమునను న్నట్టియు, మహాజ్యోతిస్వరూపుఁడైనట్టి యు వేదవాక్యములచేఁ దెలియఁదగినట్టియు, భక్తానుగ్రహార్థము ప్రతిష్ఠింపఁబడినట్టియు, సదానందస్వరూపముకలిగినట్టియు, మూఁడులోకములను సంరక్షించెడు ఉద్యోగముకలిగినట్టియు, సమస్తయోగీశ్వరులచేతను ధ్యానముచేయతగినట్టియు, దేవతలచేత గానముచేయతగినట్టియు, మాయాశక్తియుక్తుఁడైనట్టియు, లెస్సగా సాయంకాలము తాండవముచేయుటయందు త్వరకలిగినట్టియు, మునివేషధారిఅయినట్టియు, సుఖకరుఁడయిన ఆయీశ్వరునికొరకు నమస్కారము అని తాత్పర్యము.

శ్లో॥ నిత్యాయ త్రిగుణాత్మనే పురజితే కాత్యాయనిశ్రేయసే
సత్యాయాదికుటుంబినే మునిమనః ప్రత్యక్షచిన్మూర్తయే
మాయాసృష్టజగత్రయాయ సకలామ్నాయాంతసంచారిణే
సాయంతాండవసంభ్రమాయ జటినే సేయంనతిశ్శంభవే॥ 56

టీక॥ నిత్యాయ=నిత్యుఁడైనటువంటి, త్రిగుణాత్మనే=సత్వరజస్తమోగుణములు

శరీరములుగాఁ గలిగినటువంటి, అనగా బ్రహ్మవిష్ణుమహేశ్వరరూపుఁడయినటువంటి, పురజితే=స్థూలసూక్ష్మకారణరూపములను జయించినటువంటి, లేక త్రిపురములనుజయించినటువంటి, కాత్యాయనీశ్రేయసే-కాత్యాయనీ=పార్వతీదేవియొక్క, శ్రేయసే=తపఃఫలస్వరూపుఁడయినటువంటి, సత్యాయ=కాలత్రయాబాధ్యసత్యస్వరూపుఁడైనటువంటి, ఆదికుటుంబినే=ప్రాథమికసంసారిఅయినటువంటి, మునిమనఃప్రత్యక్షచిన్మూర్తయే-ముని=మునీశ్వరులయొక్క, మనః=మనస్సులకు, ప్రత్యక్ష=గోచరమయిన, చిన్మూర్తయే-చిత్స్వరూపుఁడయినటువంటి, మాయాసృష్టజగత్రయాయ-మాయా=మాయచేత, సృష్ట=సృజింపఁబడ్డట్టి, జగత్రయాయ=త్రిలోకములుకలిగినటువంటి, సకలామ్నాయాంతసంచారిణే-సకల=సమస్తమయిన, ఆమ్నాయాంత=వేదాంతములయందు, సంచారిణే=సంచరించునట్టి, సాయం=సాయంకాలమందు, తాండవసంభ్రమాయ-తాండవ=నాట్యమందు సంభ్రమాయ=త్వరకలిగినట్టి, శంభవే=ఈశ్వరునికొరకు, సేయం, నతిః=నమస్కారము.

మ॥ తలఁతు న్నిత్యు, గుణత్రయాత్ముఁ, బురహంతన్ బార్వతీసత్తపః
ఫలమున్, బ్రాక్తనపుంగుటుంబిని, మునిప్రత్యక్షచిన్మూర్తి, ని

శ్చలు, మాయాపరికల్పితాఖిలజగజ్జాలుఁ, త్రయీవేద్యు, సి
స్తులసాయంనటనోద్భటుఁ జటి, మహేశుఁ, దీనచింతామణిఁ ॥56

తా॥ అనగా నిత్యుఁడును సత్వరజస్తమోగుణస్వరూపుఁడును, స్థూలసూక్ష్మకారణస్వరూపములయిన త్రిపురములను జయించినవాఁడును, పార్వతీతపఃఫలస్వరూపుఁడును, కాలత్రయాబాధ్యసత్యస్వరూపుఁడును, ప్రథమసంసారియు, మునీశ్వరులయొక్క మనస్సులకుగోచరముగుచిత్స్వరూపుఁడును మాయచేత సృజింపఁబడ్డమూఁడులోకములుకలిగినవాఁడును, వేదాంతములయందుసంచరించువాఁడును సాయంకాలనర్తనమందు వ్యగ్రుఁడును అయిన సాంబమూర్తికొరకు నమస్కరించుచున్నాను అని తాత్పర్యము.

శ్లో॥ నిత్యంస్వోదరపోషణాయ సకలా నుద్దిశ్య విత్తాశయా
వ్యర్థం పర్యటనంకరోమి భవతస్సేవాం నజానేవిభో
మజ్జన్మాంతరపుణ్యపాకబలత స్త్వం శర్వ సర్వాంతర
స్తిష్ఠస్యేవహి తేన నా పశుపతే తే రక్షణీయోస్మ్యహం॥ 57

టీక॥ నిత్యం=ఎల్లప్పుడు, స్వోదరపోషణాయ-స్వ=స్వకీయమైన,ఉదర=కుక్షి యొక్క,పోషణాయ=పోషణకొరకు, విత్తాశయా = ధనవాంఛచేతను, సకలాన్ =సకలమైనవారలను, ఉద్దిశ్య = ఉద్దేశించి, వ్యర్థం=నిష్ప్రయోజనమైన, పర్యటనం=తిరుగుటను, కరోమి = చేయుచున్నాను, హేవిభో = సర్వవ్యాపకుఁడవైన ఓయీశ్వరుఁడా, భవతః=నీయొక్క, సేవాం = భజనమును, నజానే=గురుతెఱుఁగను, హేపశుపతే=ఓబ్రహ్మాది సమస్తజీవులకుప్రభువైన యీశ్వరుఁడా, యస్మాత్ కారణాత్ = ఏకారణమువల్ల, మజ్జన్మాంతరపుణ్యపాకబలతః -మత్ = నాయొక్క,జన్మాంతర = అన్యజన్మములయందలి,పుణ్య = సుకృతములయొక్క,పాకబలతః=పరిపక్వబలమువలనను హేశర్వ=ఓయియీశ్వరుఁడా, సర్వాంతరః-సర్వ = సమస్తమైన, అన్నమయాదికోశములవల్లను, అంతరః-సూక్ష్మరూపుఁడవై, తిష్ఠస్యేవ = ఉన్నావే, తేన=ఆహేతువుచేతను,అహం = నేను, రక్షణీ=రక్షింపఁదగిన వాఁడను,అస్మి = అగుచున్నాను.

మ॥ అకటా! నిత్యము పొట్టనింపుకొన విత్తాశన్ సదా కొంపకొంపకు నల్లాడుదుగాని నీచరణసేవం జేయ; మత్పూర్వజ

న్సుకృతంబో సుకృతంబుచేత సకలాంతర్యామివౌ నీవు,మా
నక నాయందును లేకపోవఁక ననంతా!నన్నుబ్రోవందగుఁ॥ 57

తా॥ ఓయిపశుపతే నీవురక్షించుటకు రోగ్యుఁడైన వాఁడ నగుచున్నానుగాన,
నన్ను రక్షించవలయునని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ ఏకో వారిజబాంధవఃక్షితినభోవ్యాప్తంతమోమండలం
భిత్వాలోచన గోచరోపిభవతి త్వం కోటిసూర్యప్రభః
వేద్యఃకింనభవస్యహో ఘనతరం కీదృగ్భవేన్మత్తమ
స్తత్సర్వంవ్యపనీయ మే పశుపతే సాక్షాత్ప్రసన్నోభవ॥ 58

టీ॥ హేపశుపతే= ఓయిసాంబశివుఁడా, వారిజబాంధవః= పద్మబాంధవుఁడైనసూర్యుఁడు, ఏకస్సన్= ఒక్కఁడే, క్షితినభోవ్యాప్తం= క్షితి= భూమియందును, నభః= ఆకాశమందు, వ్యాప్తం= వ్యాపించియున్న, తమోమండలం= అంధకారసమూహమును, భిత్వా= భేదించి, లోచనగోచరోపి=లోచన= నేత్ర

ములను, గోచరోఽపి= అగపడుచుండువాఁడును, భవతి= అవుచున్నాఁడు, త్వంతు=నీ
వైతే, కోటిసూర్యప్రభః= కోటిసూర్య= అపరిమితులైనసూర్యులయొక్క, ప్రభః=
కాంతివంటి కాంతిగలిగినవాఁడవై, వేద్యః= తెలిసికొనదగినవాఁడవు, కిన్న భవసి=యే
మిటికి కావు, అహో= ఆశ్చర్యము, ఘనతరం= మిక్కిలిదట్టమైనటువంటి, మత్తమః=
మత్= నాయొక్క, తమః= అజ్ఞానమును, కీదృక్= యెంతమాత్రము, భవేత్= అ
గును, తత్తస్మాత్= ఆకారణమువలన, సర్వం= సమస్తమయిన అంధకారమును, వ్య
పనీయ= పోగొట్టి, సాక్షాత్ =ప్రత్యక్షముగాను, ప్రసన్నశ్చ= అనుగ్రాహకుఁడవు,
భవ=కమ్ము.

మ॥ అరుణుఁడొక్కఁడె భూనభోంతరతమోహంకారముం బాన్చి గో
చరుఁడౌదృష్టికి, నీవుకోట్యరుణభాస్వత్కాంతివై యెందు నె
వ్వరికిం గన్పడవేమి చిత్రమిది? మాన్పంబారమోహాము త్తమ
స్స్ఫురణంబుం గరుణన్ వహింపుమిఁక, శంభూ!సుప్రసన్నత్వమున్ ॥58

తా॥ ఒకసూర్యుఁడే సకలజనులకు ప్రత్యక్షముగుచున్న వాఁడవుచు భూమ్యంతరి

క్షువ్యాపియయిన! అంధకారమునుపోఁగొట్టుచున్నాఁడు, నీవుకోటిసూర్యసమాన తేజస్కుఁడవైనను అప్రత్యక్షుఁడవై మనస్సును భేదించకయున్నావు గానయిదిచిత్రము ఆశ్చర్యముఅందువలననీవు ప్రత్యక్షుఁడవయి పాపములను నశింపఁజేయుమాయని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ హంసఃపద్మవనంసమిచ్ఛతియథా నీలాంబుదంచాతకః
కోకఃకోకనదప్రియంప్రతిదినం చంద్రంచకోర స్తథా
చేతోవాంఛతిమామకం పశుపతే చిన్మార్గమృగ్యంవిభో
గౌరీనాథభవత్పదాబ్జయుగళం కైవల్యసౌఖ్యప్రదం॥ 59

టీ॥ హేపశుపతే= ఓయిసకలభూతములకును అధిపతివైనవాఁడా, హేగౌరినాథ= ఓయిపార్వతీమనోహరుఁడవయిన ఈశ్వరుఁడా, హంసః=హంసము, పద్మవనం= కమలషండమును, యథా= ఏప్రకారముగా, సమిచ్ఛతి= ఇచ్ఛగించుచున్నదో, చాతకః=చాతకపక్షి, నీలాంబుదం= వార్షికమేఘమును, యథా= ఏప్రకారము, వాంఛతి=యిచ్ఛయించుచున్నదో, కోకః=చక్రవాకపక్షి, కోకనదప్రియం=సూ

ర్యని, యథా=ఏప్రకారము. వాంఛతి= యిచ్ఛయించుచున్నదో, చకోరః = చంద్రకిరణపాయియయిన చకోరపక్షి,ప్రతిదినం = ప్రత్యహమును,చంద్రం=చంద్రుని,యథా = ఏప్రకారముగాను, సమిచ్ఛతి=యిచ్ఛయించుచున్నదో,తథా = ఆప్రకారముగాను,మామక = నాసంబంధమైన, చేతః = చిత్తము, చిన్మార్గమృగ్యం = చిన్మార్గ = ఉపనిషన్మార్గములయందు, మృగ్యం = వెదకఁదగినటువంటి, కైవల్యసౌఖ్యప్రదం = కైవల్య= కేవలనిర్గుణబ్రహ్మభావమనెడి, సౌఖ్య = సుఖమును, ప్రదం = యిచ్చుచుండెడి, భవత్పదాబ్జయుగళం = భవత్ = నీయొక్క, పదాబ్జ= పాదకమలముల యొక్క, యుగళం = ద్వంద్వమును, వాంఛతి=అభిలషించుచున్నది.

చ॥ సితము వానకోయిల వినీలపయోధరముఁ, మరాళ మం
బురుహావనంబు, జక్కవ నభోమణి, వెన్నెలపుల్గు యామినీ
శ్వరు వలె,నామనం బుపనిషత్ప్రతిపాద్యము, ముక్తిసంస్క్రియా
కరమగునీపదాంబుజయుగం బెతలంచుఁ సుమామహేశ్వరా!॥ 59

తా॥ అనగా ఓయిసకలభూతములకును అధిపతియైన గౌరీనాథుఁడా హంసముప ద్మవనమును, చాతకము వార్షికమేఘమును,చక్రవాకముసూర్యుని చకోరపక్షిచంద్రుని ఏరీతినభిలషించుచున్నవో ఆప్రకారము నాయొక్క చిత్తము ఉపనిషన్మార్గములయం దు వెదకఁదగిన కేవలనిర్గుణబ్రహ్మభావము గలిగి సుఖమిచ్చుచున్న నీపాదకమలద్వంద్వ మునుగోరుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ రోధస్తోయహృతఃశ్రమేణపధికశ్ఛాయాంతరోర్వృష్టితః
భీతస్స్వస్థగృహం గృహస్థమతిథిర్దీనఃప్రభుంధార్మికం
దీపంసంతమసాకులశ్చ శిఖినంశీతావృత స్త్వంతథా
చేతస్సర్వభయాపహంవ్రజసుఖం శంభోఃపదాంభోరుహం॥

టీ॥ హేచేతః = ఓమానసమా, తోయహృతః = ఉదకవేగముచేత ఆకర్షింపఁబడ్డపురుషుఁడు, రోధః = తీరమును,యథా = ఏప్రకారమో, పధికః = త్రోవనడిచెడువాఁడు, శ్రమేణ = మార్గశ్రమచేత, తరోః = వృక్షముయొక్క, ఛాయాం = నీడను, యథా = ఏప్రకారమో, వృష్టితః = వర్షమువలన,భీతః = భయపడినవాఁడు

స్వస్థగృహం = సుఖముగా ఉండతగినయింటిని, యథా = ఏప్రకారముగానో, అతిథిః = అభ్యాగతపురుషుఁడు, గృహస్థం = గార్హస్థ్యధర్మయుక్తుఁడయిన సంసారిని యథా = ఏప్రకారముగానో, దీనః = దరిద్రుఁడు, ధార్మికం = దాతఅయిన ప్రభువును, యథా = ఏప్రకారముగానో, సంతమసాకులః = గాఢాంధకారపీడితపురుషుఁడు, దీపం = దీపమును, యథా = ఏప్రకారముగానో, శీతావృతః, శీత = చలిచేత, ఆవృతః = వ్యాపించబడ్డపురుషుఁడు, శిఖినం = అగ్నిహోత్రుని, యథా = ఏప్రకారముగానో, తథా = ఆప్రకారముగాను, త్వం = నీవు, సర్వభయాపహం = సకలభయములనుపోఁగొట్టి, సుఖకరం = సుఖముచేయుచున్న, శంభోః = సాంబశివునియొక్క, పదాంభోరుహం = పాదకమలమును, వ్రజ = పొందుమా.

చ॥ వడఁబడునాఁడు నీడయుఁ, బ్రవాహమునఁ బడ నోడ్డు, పెంజడిఁ
దడియగృహంబు, పేదవడ దాత, చలిఁ సెగ, చిమ్మచీఁకటిఁ
బడలిన దివ్వెఁ, గోరఁదగు భాతి, భవార్తిఁ దొలంగి సౌఖ్యముం
బడయఁదలంచితేని మనమా! హరపాదములాశ్రయింపుమా॥ 60

తా॥ ఓమానసమా, ఉదకవేగముచేత ఆకర్షింపఁబడ్డపురుషుఁడు దరినిఁద్రోవన డుచువాఁడు చెట్టునీడను వర్షమువల్ల భయపడ్డపురుషుఁడు స్వస్థముగానుండెడుగృహము ను అభ్యాగతపురుషుఁడు గృహస్థుఁడు దరిద్రుఁడు దాతను అంధకారపీడితుఁడయినపురు షుఁడు దీపమును చలిచేతవ్యాపింపబడ్డవాఁడు, అగ్నిని ఏప్రకారము పొందునో ఆప్రకారము. గాను నీవు ఆసాంబశివునియొక్క పాదపద్మములను పొందుమాయని తాత్పర్యము.

శ్లో॥ అంకోలం నిజబీజసంతతి రయస్కాంతోపలం సూచికా
సాధ్వీ నైజవిభుం లతాక్షితిరుహం సింధుస్సరిద్వల్లభం
ప్రాప్నోతీహ యథా తథా పశుపతేః పాదారవిందద్వయం
చేతోవృత్తిరుపేత్య తిష్ఠతి సదా సా భక్తి రిత్యుచ్యతే॥ 61

టీ॥ నిజబీజసంతతిః-నిజ = స్వకీయమైన, బీజ = విత్తనములయొక్క, సంతతిః= సమూహము, అంకోలం = ఊడుగవృక్షమును, యథా=ఏప్రకారమో, సూచికా=సూది అయస్కాంతోపలం = సూదంటురాతిని, యథా = ఏప్రకారమో, సాధ్వీ = పతివ్ర తాస్త్రీ, నైజవిభుం = స్వభర్తను, యథా = ఏప్రకారమో, స్వయం=తాను, లతా=

తీఁగె, క్షితిరుహం = వృక్షమును, యథా=ఏప్రకారమో, స్వయం= తాను, సింధుః=నది సరిద్వల్లభం = సముద్రుని, యథా = ఏప్రకారమో, ఇహ = దీనియందు, ప్రాప్నోతి= పొందుచున్నదో, చేతోవృత్తిః- చేతః = మనస్సుయొక్క, వృత్తిః = వ్యాపారము, పశుపతేః=మహాదేవునియొక్క, పాదారవిందద్వయం=చరణకమలయుగళమును, సదా= ఎల్లప్పుడును, తథా = ఆప్రకారముగాను, ఉపేత్య = పొంది, తిష్ఠతీతియత్ = ఉంచున్నదనెడిదిఏదిగలదో, సా = అది, భక్తిః = భక్తిఅని, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది.

మ॥ సతి యాత్మీయపతిన్, లతావితతి వృక్షం, బాత్మబీజంపు సం
తతి యంకోలము, నేళ్లపాంపతిని, వెంటన్ సూది సూదంటురా
సతమెబ్బంగిఁబెనంగుఁ, దావకపదాబ్జాతంబులందున్ మనో
గతి యబ్బంగిఁబెనంగి యుంటుటదియే కా భక్తి భక్తప్రియా!॥ 61

తా॥ స్వకీయబీజసమూహము ఊడుగచెట్టును, సూది సూదంటురాతిని పతివ్రతా స్త్రీనిజపురుషుని, తీఁగె వృక్షమును, నది సముద్రమును, ఎట్లుపొందియుండునో అట్లుచే

తో వృత్తియు శ్రీమహాదేవునియొక్క చరణకమలయుగళమును ఎల్లప్పుడును పొందియుం డుటయె అచంచలమైనభక్తిఅని చెప్పఁబడుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ ఆనందాశ్రుభిరాతనోతిపులకం నైర్మల్యతశ్ఛాదనం
వాచాశంఖముఖస్థితైశ్చ జఠరా పూర్తిం చరిత్రామృతైః।
రుద్రాక్షైర్భసితేన దేవ వపుషోరక్షాంభవద్భావనా
పర్యంకేవినివేశ్య భక్తిజననీ భక్తార్భకం రక్షతి॥ 62

టీ॥ హేదేవ = ఓయిమహాదేవుఁడా,తవ = నీయొక్క, భక్తిజననీ-భక్తి = భక్తి యనియెడు,జననీ = తల్లి,భక్తార్భకం=భక్తుడనియెడు చిన్నవానిని, ఆనందాశ్రుభిః = సంతోషబాష్పజలములచేతను,పులకం = గగుర్పాటుకలవానిగాను,ఆతనోతి = విస్తరింప జేయుచున్నది, నైర్మల్యతః = భక్తశిశునిష్ఠమైననిర్మలభావమువల్లనుండి, ఛాదనం = కప్పువస్త్రమును, ఆతనోతి = విస్తరింపఁజేయుచున్నది, వాచా శంఖముఖస్థితైః వాచా = వాక్కునెడు, శంఖ = శంఖముయొక్క, ముఖస్థితైః = ముఖమందున్నట్టి, చరిత్రామృతైః-చరిత్ర = చరిత్రలనియెడి, అమృతైః = పాలచేతను, జఠరాపూర్తిం-జఠ

ర=ఉదరముయొక్క, పూర్తిం=నిండించుటను, ఆతనోతి = విస్తరింపజేయుచున్నది రుద్రాక్షైః=రుద్రాక్షలచేతను, భసితేన = భస్మముచేతను, వపుషః = శరీరముయొక్క రక్షాం = రక్షను, ఆతనోతి = విస్తరింపఁజేయుచున్నది, భవద్భావనాపర్యంకే-భవత్=నీయొక్క, భావనా = తలఁచుటయను, పర్యంకే=మంచమందు, వినివేశ్య = ఉంచి, రక్షతి = రక్షించుచున్నది.

సీ॥ పులకలువారనామూల మానందాశ్రు
పూరంబులను లాలఁ బోసి పోసి
కలుషంబులేని విజ్ఞానంబువలని మే
ల్తలిమంపుఁబొత్తులఁ దార్చి తార్చి
మొలక పల్కులగిన్నియలతోడ నీకథా
పీయూషమున నుగ్గుఁ బెట్టిపెట్టి
కలయరిష్టములెల్లఁ దొలఁగ రుద్రాక్షలన్
బూదులన్ రక్షలు పూన్చి పూన్చి

గీ॥ అవిరతధ్యానమనెడు నుయ్యాలనునిచి
హాయిగాజోలపాడుచు నరసి యరసి
యేటఁబెంచెదువానిని? బూటఁబెంచు
భక్తుఁడను పిల్లవాని సద్భక్తిజనని॥ 62

తా॥ అనగా ఓయిమహాదేవుఁడా నీభక్తి అనెడు తల్లిభక్తుఁడను అర్భకునిఆనందాశ్రువులచేత గగుర్పాటుగలవానిగాను, నిర్మలభావమువల్లనవస్త్రము కప్పుకొన్నవానిగాను వాక్కనెడు శంఖముచేత నీచరిత్రములనెడు పాలుత్రాగినవానిగాను, రుద్రాక్షవిభూతులచేతను రక్షచేయఁబడినవానిగానుచేసి నీధ్యానమనెడు నుంచమందు పవ్వళింపఁజేసి రక్షించుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ మార్గావర్తితపాదుకాపశుపతెరంగస్యకూర్చాయతె
గండూషాంబునిషేచనంపురరిపోర్దివ్యాభిషేకాయతె
కించిద్భక్షితమాంసశేషకబళం నవ్యోపహారాయతె
భక్తిఃకింనకరోత్యహోవనచరోభక్తావతంసాయతే॥ 6

టీ॥ పశుపతేః = శివుని సంబంధమైన, అంగస్య = అవయవమునకు, మార్గావర్తిత పాదుకా-మార్గ = మార్గములయందు, ఆవర్తిత=అనుభూతమైనట్టి, పాదుకా = పాదరక్షు, కూర్చాయతె = భూమిమధ్యస్థానమువలె ఆచరించుచున్నది,పరరిపోః =త్రిపురశత్రుపైన ఈశ్వరసంబంధమైన, అంగస్య = శరీరమునకు, గండూషాంబు = పుక్కిలించిన యుదకముయొక్క, నిషేచనం = తడుపుట, దివ్యాభిషేచాయతే = దివ్యాభిషేకమువలెనే ఆచరించుచున్నది, కించిద్భక్షితమాంసశేషకబళం-కించిత్ = కొంచెము, భక్షిత = భక్షింపబడిన, మాంస = మాంసముయొక్క, శేష = మిగిలినట్టి, కబళం = కబళము, నవ్యోపహారాయతే-నవ్య = నూతనమయినట్టి, ఉపహారాయతే = నైవేద్యద్రవ్యమువలెనే ఆచరించుచున్నది, వనచరః=బోయవాఁడు, భక్తావతంసాయతే = భక్తశ్రేష్ఠుఁడువలెనె ఆచరించుచున్నాఁడు, భక్తిః=భక్తి, కిం కిం = ఏమిఏమి, నకరోతి=చేయదు, అహో = ఆశ్చర్యము.

చ॥ పలుమఱు దార్ఢ్రదొక్కఁబడు పాదుకశూలికిఁగూర్చు,పుక్కిటన్
జెలఁగెడు నీర్పురారి కభిషేకజలం బరదిన్న నీచపుం

బలలలవం బుమాపతికిఁ గారణ కానఁ జరించుబోయ భ
క్తులకు వలంతియయ్యెఁ దుదకుఁ దృఢభక్తికి సాటియున్నదే? ॥ 63

తా॥ సాంబశివునియొక్క దేహమునకు మాటిమాటికిని త్రొవనడిచిన పాదరక్షకనుబోమల నడిమిచోటుగా నాచరింపబడినద త్రిపురాంతకుఁడైన శివుని దేహమునకు పుక్కిటి నీళ్ళభిషేకముగా నాచరింపఁబఁడినవి, ఇంచుక తినగా మిగిలినసంజాడు వేడివేడినైవేద్యముగా నాచరింపఁబఁడినది, అడవినదిరుగుబోయవాఁడు భక్తాగ్రగణ్యుండుగ నాచరింపఁబఁడివాఁడు కాన భక్తియనునది యేమేమిచేయదు ఎల్లపనులనుంజేయ నేర్చునని తాత్పర్యము. ఒకానొక పరమభక్తుండిటుచేసి కైవల్యమును బొందెననిపురాణప్రసిద్ధి, ఇట్లుచెప్పుటచేత శివభక్తిగల పురుషునిపరమశివుఁడు పెక్కువిధములచే పరిశోధించి కైవల్యమిచ్చుచున్నాఁడని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ వక్షస్తాడనమంతకస్యకఠినా పస్మారసంమర్దనం
భూభృత్పర్యటనం నమత్సురశిరఃకోటీరసంఘర్షణం।

కర్మేదంమృదుళస్యతావకపదద్వంద్వస్యగౌరీపతే।
మచ్చేతోమణి పాదుకావిహరణంశంభోసదాంగీకురు॥ 64

టీ॥ అంతకస్య = యమ ధర్మరాజుయొక్క, వక్షస్తాడనం-వక్షః = రొమ్మునందు, తాడనం = తన్నుటయు, కఠినాపస్మారసమ్మర్దనం-కఠిన = కఠినమయినట్టి, అపస్మార = అజ్ఞానముయొక్క, సమ్మర్దనం = నిగ్రహించుటయు, భూభృత్పర్యటనం-భూభృత్ = కైలాసపర్వతమందు, పర్యటనం = సంచరించుటయు, నమత్సురశిరఃకోటీరసంఘర్షణం-నమత్ = నమస్కారములు చేయుచున్న, సుర = దేవతలయొక్క, శిరః = శిరస్సులయందలి, కోటీర = కిరీటములయందు, సంఘర్షణం = ఒరయుటయు, హేగౌరీపతె = ఓయి పార్వతీమనోహరుఁడవయిన ఈశ్వరుఁడా, హేశంభో = ఓయి సుఖకరుఁడవయిన మహాదేవుఁడా, మృదుళస్య = మార్దవయుక్తమయినట్టి, తావకపదద్వంద్వస్య = నీసంబంధమైన పాదయుగళముయొక్క, కర్మ = వ్యాపారము, మచ్చేతోమణిపాదుకావిహరణం-మత్ = నాయొక్క,

చేతః = మానస్సనియెడి, మణిపాదుకావిహరణం = మణిమయపాదుకలయందు విహరిం
చుటను, సదా = ఎల్లప్పుడు, అంగీకురు = అంగీకరించుమా.

ఉ॥ ఘోరతమంబడంపఁ గఁజకుంగిరికోనఁజరింప, దుంతబా
భారవ్రతుఁ డిటఁ బురిదపైఁ బడదన్న,నమత్సుపర్వకో
టీరపురాయిడిఁ నలిగెడిఁగద నీమృదుపాదముల్ జగ
ద్భార మదీయచిత్తమణి పాదుకలందుఁజరింపరాదొకో॥ 64

పాఠాంతరము.

మ॥ కటుకుఁగొండఁజరింప, దండధరువక్షఃపీఠిఁదాడింప ని
ష్ఠురకీ[illegible]క్రతువుఁబడంపఁగ, నమస్సుర్వాణగీర్వాణశే
[illegible] కోటీ[illegible], వేదవీథి[illegible]ల్ నీమృదుపాదముల్
చరియింపంగవె మన్మనోమణిమయా చత్పాదుకాపాళిపై ।

తా॥ అనగా సుఖకరుఁడవును పార్వతీభర్తవునైన యీశ్వరుఁడా యమధర్మ రాజుయొక్క రోమ్ము తన్నుటయు, అజ్ఞానముయొక్క నిగ్రహించుటయు, కైలాస పర్వతమందు సంచరించుటయు, నమస్కరించుచుండెడు దేవతలయొక్క శిరస్సులయం దలి కిరీటములయందు ఒరయుటయుఁగల అతిమృదువయిన నీపాదద్వంద్వముయొక్క కర్మ నామనస్సనెడి మణిమయపాదుకలయందు విహరించుటగా అంగీకరించుమూయని తాత్పర్యము.

శ్లో॥ వక్షస్తాడనశంకయావిచలితో వైవస్వతో నిర్జరాః
కోటీరోజ్జ్వలరత్నదీపకలికానీరాజనంకుర్వతే।
దృష్ట్వాముక్తి వధూ స్తనోతినిభృతాం శ్లేషంభవానీపతే।
యచ్చేత స్తవపాదపద్మభజనంతస్యేహాకిందుర్లభం॥ 65

టీ॥ హేభవానీపతె = ఓయిపార్వతీ మనోహరుఁడవయిన ఈశ్వరుఁడా, యచ్చేతః-యత్ = ఏపురుషునియొక్క, చేతః = చిత్తము, తవ = నీయొక్క, పాదపద్మ భజనం-పాదపద్మ = పద్మములవంటి పాదములయొక్క, భజనం = సేవచేయునది,

భవతి=అవుచున్నదో, తం=వానినిచూచి, వైవస్వతః=యమధర్మరాజు, వక్షస్తాడన శంకయా-వక్షః=రొమ్మయొక్క, తాడన=తన్నుటయొక్క, శంకయా-శంక చేతను, విచలితః = పలాయమానుఁడగుచున్నాఁడు,నిర్జరాః=దేవతలు,కోటిరోజ్జ్వలరత్న దీపకళికానీరాజనం-కోటీర=కిరీటములయందు,ఉజ్జ్వల=ప్రకాశించుచున్నట్టి, రత్నదీప=దీపములవంటిరత్నములయొక్క, కళికా=అంకురములచేతను, నీరాజనం=నివాళిని, కుర్వతే చేయుచున్నారు, ముక్తివధూః=ముక్తికాంత, నిభృతాశ్లేషం = గాఢాలింగనమును, తనోతి = చేయుచున్న,తస్య = ఆభక్తునికి,ఇహ = ఈలోకమందు, దుర్లభం = పొంద నశక్యమయినవస్తువు, కిం = ఏమియున్నది.

చ॥ ఎదపయిఁ దన్ను నంచు యముఁడింతట నంతట బాఱు, వేల్పుల్
గదిసి కిరీటరత్నకలికాతతి నారతులెత్తుచుంద్రు, తా
నెదురయి ముక్తికాంత దనియించును గాటపుఁగౌఁగిలింతలన్
మది భవదీయపాదములనాఁటినవానికి కేటిలోటిలన్॥ 65

తా॥ అనగా ఓయిపార్వతీమనోహరుఁడవయిన ఈశ్వరుఁడా! ఎవనియొక్క చిత్తము నీపాదపద్మసేవయందు ఆసక్తముగుచున్నదో వానినిచూచి యముఁడుముందునీవు రోమ్మన తన్నుటనుతలంచి భయపడి దూరముగా పరుగెత్తిపోవుచున్నాఁడు. దేవతలు తమకిరీటములయందు దీపములవలెనుండు రత్నములయొక్క అంకురములచేత నారతులిచ్చుచున్నారు. ముక్తికాంత గాఢాలింగనము చేసికొనుచున్నది. గనుక ఆభక్తునికి ఈలోకమందు పొందనశక్యమైన వస్తువేదియులేదు. సర్వమును స్వాధీనముయియుండునని తాత్పర్యము.

శ్లో॥ క్రీడార్థం సృజసి ప్రపంచమఖిలం క్రీడామృగాస్తే జనాః
యత్కర్మాచరితం మయాచ భవతః ప్రీత్యైభవత్యేవతత్
శంభో! స్వస్యకుతూహలస్య కరణం మచ్చేష్టితం నిశ్చితం
తస్మాన్మామకరక్షణం పశుపతే! కర్తవ్యమేవ త్వయా॥ 66

టీ॥ హేశంభో = ఓయిసుఖకరుఁడవయిన ఈశ్వరుఁడా, అఖిలం = సమస్తమయి

న, ప్రపంచం = లోకమును, క్రీడార్థం = విలాసమే ప్రయోజనముగాగలుగునట్టుగాను, సృజసి = సృజించుచున్నావు, తే = నీకు, జనాః = జనులు, క్రీడామృగాః = ఆటలాడుకొనుమృగములగుచున్నారు, మయా = నాచేత, యత్కర్మాచరితం = ఏఏకర్మమాచరింపబడుచున్నదో-తత్ = ఆకర్మ, భవతః = నీయొక్క, ప్రీత్యై = ప్రేమకొరకు, భవత్యేవ = అవుచున్నది, మచ్చేష్టితం-మత్ = నాయొక్క, చేష్టితం = వ్యాపారము, త్వస్య = నీయొక్క, కుతూహలస్య = సంతోషమునకు, కరణం = కారణము, భవతి = అవుచున్నది, తస్మాత్ = అందువల్ల, పశుపతే = ఓయి సకలభూతములకున్ను అధిపతివైనవాఁడా, మామకరక్షణం = నాసంరక్షణము, త్వయా = నీచేత, కర్తవ్యమేవ = చేయతగ్గదే అగుచున్నది.

శా॥ నీయాడించుమృగంబు లీజనులు తండ్రీ! లోకముం జేత క్రీ
డాయత్నంబిడక మాకృతంబులగు చేష్టల్ కర్మముల్గాని బా
గోయోగో యవి నీముదంబున కెగాదో యింకమాదో సమే
దో యేలామము బ్రోవకుండెదవు శంభూ! లోకరక్షాగురూ॥ 66

తా॥ ఓయిఈశ్వరుఁడా! సమస్తప్రపంచమును విలాసమే ప్రయోజనముగా సృజించుచున్నావు, నీకు నీజనులందఱు విలాసముకొరకు నిర్మింపబడ్డ మృగములవుచున్నారు నాచేతనేయేకర్మ ఆచరింపబడుచున్నదో ఆకర్మ నీకుప్రీతికొరకు అవుచున్నది. నాయొక్క చేష్ట నీసంబంధమయిన సంతోషమునకు కారణమవుచున్నది కాన సకల భూతములకును అధిపతివైన నీవే నన్ను సంరక్షింపవలసినవాఁడవు.

శ్లో॥ బహువిధ పరితోష బాష్పపూరస్ఫుటపులకాంకిత
చారుభోగభూమిం। చిరపదఫలకాంక్షి సేవ్యమానాం
పరమసదాశివభావనాం ప్రపద్యే॥

టీ॥ బహువిధపరితోషబాష్పపూరస్ఫుటపులకాంకితచారుభోగభూమిం-బహువిధ=అనేకవిధములైనట్టి, పరితోషబాష్ప=ఆనందాశ్రువులయొక్క, పూర=ప్రవాహసంబంధమైన, స్ఫుట =వ్యక్తమయినటువంటి, పులకాంకిత=గగుర్పాటురూపమయిన, భక్తి=భక్తియొక్క, అంకిత=చిహ్నముగాచేయబడిన, చారు=మనోహర

మైన, భోగభూమిం =భోగస్థానమైనట్టి, చిరపదఫలకాంక్షి సేవ్యమానాం-చిరపద= శాశ్వతకైలాసస్థానమనెడి, ఫల=ఫలములను, కాంక్షి=కోరుచుండెడివారలచేతను, సేవ్యమానాం=సేవింపబడుచున్నట్టి, పరమసదాశివభావనాం-పరమ=శ్రేష్ఠుఁడయినట్టి సదాశివ=సాంబునియొక్క, భావనాం =ధ్యానమును, ప్రపద్యే=శరణుపొందుచున్నాను,

మ॥ అమితానందసుధాశ్రుపూరపులకాంకారూఢభోగాది వి
శ్రమమై, శాశ్వతభాగధేయ ఫలకాంక్షాబద్ధదీక్షామన
స్కమునీట్సంతత సేవ్యమానమయి హింసారూపసంసార వి
భ్రమముం బాపెడు పార్వతీశ్వరపదాబ్జధ్యాన మాశించెదన్॥ 67

తా॥ అనగా అనేకవిధములైనట్టి ఆనందాశ్రుప్రవాహసంబంధమయినట్టిన్ని, వ్యక్తమైనగగుర్పాటురూపమైన భక్తిచిహ్నముమనోహరమైనభోగభూమియైనట్టిన్ని, శాశ్వతకైలాసస్థానమును కోరెడివారలచేత సేవింపబడుచున్నట్టి శ్రేష్ఠుఁడయిన సదాశివునియొక్క ధ్యానమునుశరణుపొందుచున్నాను అనగా నన్నురక్షించెడికొరకు ధ్యానముచేయుచున్నానని తాత్పర్యము.

శ్లో॥ అమితముదమృతం ముహుర్దుహంతీంవిమలభవత్పద
గోష్ఠమావసంతీం।సదయ! పశుపతే! సుపుణ్యపాకాంమమపరి
పాలయ భక్తిధేనుమేకాం॥

టీ॥ హేసదయ=ఓయిదయతోఁగూడుకొన్నవాఁడా,పశుపతే=పశుపాలకుఁడా, అమితముదమృతం-అమిత= అపరిచ్ఛిన్నమైనట్టి, ముదమృతం= సంతోషమనుపాలును, ముహుః= మాటిమాటికిని, దుహంతీం= పిండుచుండునదియు, విమలభవత్పదగోష్ఠం-విమల=నిర్మలమయినట్టి, భవత్పద= నీయొక్కపాదములను, గోష్ఠం=దొడ్డిపట్టునుగూర్చి, అవసంతి= నివాసముగానుండునదియు, సుపుణ్యపాకాం= విమలపుణ్యఫలభూతమయినదియునగు, మమ=నాయొక్క, భక్తిధేనుం-భక్తి= భక్తియనిగొడు, ధేనుం= గోవును, ఏకాం= ఒక్కటిని, బరిపాలయ=రక్షించుమా.

కం॥ వితత ముదమృదముఁబితుకు, సు
కృతఫలమున సంవసించు, నీశ! త్వదీయాం

చితపాదగోష్ఠమున, బశు
పతి! మద్భక్తియనుగోవుఁ బాలింపు దయన్॥ 68

తా॥ అనగా దయతోఁ గూడుకొన్న పశుపతివైన ఈశ్వరుఁడా! అపరిమితమైన సంతోషమనుపాలును మాటిమాటికి నిచ్చునదియు, నిర్మలమయిననీపాదములను దొడ్డియందుండునదియు పుణ్యఫలభూతమయినట్టి నాయొక్క భక్తియను ధేనువును ఒక్కఁడానినిరక్షించుమా అనగాలోకములోనొకఁడు పాలిచ్చునావును తాను కాపాడచాలక కాపాడతగినపురుషుని స్వాధీనమెట్లుచేయునో అట్టువలెనని తాత్పర్యము.

శ్లో॥ జడతా పశుతా కళంకితా కుటిలచరత్వంచ నాస్తిమయి
దేవ అస్తియది రాజమౌళేభవదాభరణస్యనాస్తికింపాత్రం॥ 69

టీ॥ జడతా=మూఢత్వమున్ను, జలాత్మత్వమున్ను, పశుతా=పశుత్వమున్ను కళంకితా=కళంకత్వమున్ను, కుటిలచరత్వంచ=కుటిలభావమునసంచరించుటయూ, చం

ద్రునియందున్నవి, మయి = నాయందు, నాస్తి = లేవు, హేదేవా = ఓయిమహాదేవుఁడా, హేరాజమౌళే = ఓయిచంద్రుని శిరస్సునందు భూషణముగాధరియించియుండెడువాఁడా, అస్తియది = నాయందున్నట్టులయిన, భవదాభరణస్య-భవత్ = నీయొక్క, ఆభరణస్య = ఆభరణమునకు, పాత్రం = పాత్రమయినవాఁడను, నాస్తికిం = కానివాఁడ నగుచున్నానాయేమి?

కం॥ లేదుజడత్వము, కుటిలత
లేదు కళంకితయు లేదు, లేదు పశుతయుఁ
నాదెసఁ గాదన నీభూ
షాదులకుఁ రాజమౌళి! యర్హుఁడఁగానే॥ 69

తా॥ జడత్వమున్ను పశుత్వమున్ను కళంకిత్వమున్ను కుటిలత్వమున్ను యివి చంద్రునియందున్నవి. అట్టి చంద్రుని భూషణముగా శిరస్సునధరించియున్నావు. నాయందు ఈస్వభావము లేమియులేవు. ఒకవేళనున్నట్టులయిన ఓయిమహా

దేవుఁడా చంద్రుని శిరస్సునందుధరించియుండెడువాఁడా నీవు భూషణమువుటకు పాత్రుఁడనుకానాయేమి అని తాత్పర్యము.

శ్లో॥ అరహసి రహసిస్వతంత్రబుధ్యాపరివసితుంసులభః ప్రసన్నమూర్తిః। అగణితఫలదాయకః ప్రభు ర్మే జగదధికో హృదిరాజశేఖరో స్తి॥ 70

టీ॥ ప్రసన్నమూర్తిః = ప్రసాదోన్ముఖమయినస్వరూపముకలిగినట్టిన్ని, అగణితఫలదాయకః- అగణిత = అసంఖ్యాతమయినట్టి, ఫల = మనోవాంఛాఫలమునకు, దాయకః = ప్రదాతఅయినట్టిన్ని, ప్రభుః = సృష్టికర్తఅయినటువంటిన్ని, జగదధికః = జగత్తులకధికుఁడయినటువంటిన్ని, రాజశేఖరః=చంద్రునిశిరస్సునందు ధరించియున్నట్టి ఈశ్వరుఁడు,(రాజశేఖరః = సార్వభౌముఁడనియు సర్థమౌచున్నది), మమ=నాయొక్క, హృది=మనస్సునందు, అస్తి=కలఁడు,అరహసి = బహిఃప్రదేశమందున్ను, రహసి = అంతఃకరణమందున్ను,స్వతంత్రబుధ్యా = స్వాయత్తమయినబుద్ధిచేతను, పరివసితుం = పరిచర్య చేయుటకై, సులభః = సులభుఁడయినవాఁడు, భవతి = అవుచున్నాఁడు.

మ॥ బహిరంతఃకరణస్వతంత్రమతి, సంభావించి కొల్వఁగ ను
ర్మహురానంద రసప్రసన్నకరుణాస్ఫూర్తి స్ఫురన్మూర్తి యై
మహనీయుండగు రాజమౌళి, త్రిజగన్మాన్యుం డగణ్యప్రియా
వహుఁడై నామది ప్రత్యహం బునికిసల్పఁగ జింతనా కేమిఁకన్॥ 70

తా॥ ప్రసాదోన్ముఖమయిన స్వరూపము కలిగినట్టిన్ని, అసంఖ్యాతములయిన మనోవాంఛాఫలదాయకుఁడయినట్టిన్ని, సృష్టికర్త అయినట్టిన్ని, జగత్తులకధికుఁడు అయినట్టిన్ని, చంద్రుని శిరస్సునందుధరించియున్నట్టి ఈశ్వరుఁడు, నాయొక్క మనస్సునందు కలఁడు, బహిఃప్రదేశమందున్ను అంతఃకరణమందున్ను స్వాయత్తమైన బుద్ధి చేతను పరిచర్యచేయుటకు సులభుఁడైనవాఁడు అగుచున్నాఁడు అని తాత్పర్యము.

ఈశ్లోక మొక రాజపర్యాయముగాగూడ నర్థమవుచున్నది.

శ్లో॥ ఆరూఢభక్తిగుణకుంచితభావచాపయుక్తైః శివస్మ
రణబాణగణైరమోఘైః। నిర్జిత్య కిల్బిషరిపూన్విజయీ సు
ధీంద్రస్సానంద మావహతి సుస్థిరరాజలక్ష్మీమ్॥ 71

టీక॥ సుధీంద్రః=బుద్ధిమంతుఁడు, ఆరూఢభక్తిగుణసంచితభావచాపయుక్తః-ఆరూఢ=దిట్టముగ వ్యాపించినట్టి, భక్తి=భక్తి అనెడు, గుణ=అల్లెత్రాటిచేత, సంచిత=సంచబడ్డట్టి, భావ=భావము అనెడు, చాప=ధనస్సునందు, యుక్తః=కూర్చఁబడ్డట్టిన్ని, అమోఘైః=విఫలములు కానట్టి, శివస్మరణబాణగణైః-శివ=ఈశ్వరుని యొక్క, స్మరణ=స్మరణములనెడు, బాణగణైః=బాణసమూహములచేతను, కిల్బిషరిపూన్-కిల్బిష=పాపములనెడు రిపూన్=శత్రువులను, నిర్జిత్య=నిశ్శేషముగా జయించి, విజయీ=జయముకలవాఁడగుచు, నందం=ఆనందముతో కూడుకొన్నట్టుగాను, సుస్థిరరాజలక్ష్మీం-సుస్థిర=సుస్థిరులయిన బ్రహ్మాదులకు, రాజ=ప్రభువయిన పరమశివుని యొక్క, లక్ష్మీం=సారూప్యలక్ష్మిని, ఆవహతి=పొందుచున్నాఁడు.

గీ॥ భావమను వింట నారూఢభక్తిగుణము
మోపి పరశివచింతనామోఘశరము
లేసి, కిల్బిషరిపుల జయించి సుమతి
ప్రమదమునఁగాంచు సుస్థిరరాజలక్ష్మి॥ 7

తా॥ అనగా లోకమందు నొకానొకరాజు బాణముల చేతను, సకలశత్రువులనుజయించి, శత్రు రాజలక్ష్మిని యెట్లుపొందుచున్నాఁడో ఆప్రకారము భక్తుఁడయినవాఁడు భక్తిపూర్వకమయిన శివస్మరణములచేతను పాపములకునశింపఁజేసి శివసాయుజ్యమందుచున్నాఁడని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ ధ్యానాంజనేన సమవేక్ష్యతమఃప్రదేశం భిత్వామహాబలిభి రీశ్వరనామమంత్రైః। దివ్యాశ్రితం భుజగభూషణము ద్వహంతి యేపాదపద్మమిహ తెశివ తేకృతార్థాః॥

టీ॥ హేశివ = ఓయిసాంబశివుఁడా, ధ్యానాంజనేన, ధ్యాన = ధ్యానమనెడు, అంజనేన = కాటుకచేతను, సమవేక్ష్య = ఈశ్వరపదపద్మరూపవస్తువును లెస్సగాచూచి, ఈశ్వరనామమంత్రైః, ఈశ్వర = సాంబశివునియొక్క, నామ = పేర్లనెడి, మంత్రైః = మంత్రములచేతననెడి, బలిభిః = బలులచేతను, తమఃప్రదేశం = అజ్ఞానమనేప్రదేశమును, భిత్వా = భేదించి, యే = యేభక్తులు, దివ్యాశ్రితం, దివ్యా = దేవతలచే

తను, ఆశ్రితం=పొందబడ్డటువంటి, భుజగభూషణం, భుజగ = సర్పము, భూషణం= భూషణముగాకలిగినటువంటి, తే = నీయొక్క, పాదపద్మం=పాదకమలమును, ఇహ= యీజన్మమందు, ఉద్వహంతి = వహించుచున్నారో, తే = అభక్తులు,కృతార్థాః = జన్మసఫలత్వమునుబొందిన వారగుచున్నారు,

మ॥ పనితధ్యానమహాంజనంబునఁ, దమోవాటిం బ్రపాటించి యా
త్మనిరూఢిక్ భవదీయనామజపమంత్ర శ్రీబలింగూర్చి ది
వ్యనిషేవ్యంబు, భుజంగభూషణము నీ భావత్క పాదారవిం
ద నిధానంబునుజూఱగొన్న తఁడెకా ధన్యుం డుమానాయకా॥ 72

తా॥ అనగా లోకమందునొక పురుషుఁడు, ధనాంజనమును నేత్రమునకు వేసికొని ధనమునుపాతినప్రదేశమును తెలుసుకొని, బలులు మొదలయినవానిచేతను, అనిక్షేపరక్షక దేవతలను స్వాధీనపరుచుకొని, అనిక్షేపప్రదేశమును భేదించి నిధినిపొంది సంతోషమును నెట్లనుభవించునో అటువలెనే భక్తులున్ను ధ్యానాద్యుపాయములచేతను ఆపరమ

శివునియొక్క పాదారవిందమును సాక్షాత్కారముచేసుకొని, అన్యులకు సులభముకానట్టి ఆఆనందమును అనుభవించుచున్నాఁడని తాత్పర్యము.

శ్లో॥ భూదారతాముదవహద్యదపేక్షయా శ్రీభూదార
ఏవకిమతస్సుమతేలభస్వ । కేదారమాకలితముక్తిమహౌష
ధీనాం పాదారవిందభజనం పరమేశ్వరస్య॥

టీ॥ హేసుమతే = ఓయి మంచిబుద్ధిగలిగినవాఁడా, యదపేక్షయా = ఏపాదారవిందదర్శనాపేక్షచేతను, శ్రీభూదారఏవ = లక్ష్మీభూములు భార్యలుగాగలిగిన విష్ణుదేవుఁడే, భూదారతాం = వరాహభావమును, ఉదవహత్ = వహించినవాఁడాయెను, కిం = ఏమి, అతః = అందువల్లనుంచి, ఆకలితముక్తిమహౌషధీనాం - ఆకలితః = చెప్పచునుండెడి,ముక్తి=సాలోక్యాదిచతుర్విధముక్తులనెడి, మహౌషధీనాం = ఓషధులను, కేదారం = ఉత్పత్తి స్థానమయిన, పరమేశ్వరస్య = సాంబశివుని యొక్క, పాదారవిందభజనం-పాదారవింద = పాదకమలములయొక్క, భజనం = సేవను, లభస్వ = పొందుము.

గీ॥ ముక్తి యను మేటి సంజీవి మొలచునట్టి
శ్రీమహేశుపదంబు దర్శింపఁ గోరి
శ్రీహరి వరాహమయ్యె నాయూహతోనె
సిరతము భజింపుమా జగద్గురుని సుమతి॥ 78

తా॥ ఏకారణముచేత శ్రీమహావిష్ణువే తన అభిలాషను పూర్తిచేసుకొనుటకై వరాహమై శివపాదారవింద దర్శనమును కోరినవాఁడాయెనో అటువంటి శివభజనమును నీవును చేయుమోయి మంచిబుద్ధిగలవాఁడా యని తాత్పర్యము.

చేతఃపేటి

శ్లో॥ ఆశాపాశక్లేశదుర్వాసనాది భేదోద్యుక్తై ర్దివ్యగంధై రమందైః। ఆశాశాటీకస్య పాదారవిందం చేతః పేటీం వాసితాం మే తనోతి॥

టీ॥ ఆశాశాటీకస్య-ఆశా = దిక్కులే, శాటీకస్య = అంబరముగాగలిగిన ఈశ్వరునియొక్క, పాదారవిందం = పాదపద్మము, మే = నాయొక్క, చేతఃపేటీం-చేతః =

చిత్తమనెడు, పేటీం = పెట్టెను, ఆశాపాశక్లేశదుర్వాసనాదిభేదోద్యుక్తైః - ఆశాపాశ = రజ్జువులవంటి ఆశలనెడి, క్లేశ = దుఃఖములను' దుర్వాసనాది = దుర్గంధముల మొదలయినవానిని, భేద = భేదించుటయందు, ఉద్యుక్తైః = ప్రవృత్తములైనటువంటివిన్ని, దివ్యగంధైరమందైః = దేవయోగ్యపరిమళములచేతను, వాసితాం = వాసనగలిగినదిగా చేయబడ్డదిగాను, తనోతి = విస్తరింపఁజేయుచున్నది.

క॥ ఆశాశాటీరుకాఘిను
శేశయము మదాత్మపేటి, జేరిన యాశా
పాశక్లేశకదుర్గం
ధాశయముం బాపి దివ్యవాగంధమిడున్॥ 74

తా॥ దిగంబరుఁడయిన సాంబమూర్తియొక్క పాదారవిందము నామనస్సని యెడి పెట్టెను తాళ్ళవంటి ఆశలనెడిదుఃఖదుర్వాసనలను పోగొట్టుచుండునటువంటివిన్ని దివ్యములయినటువంటి విస్తారములయిన పరిమళములచేతను పుట్టింపబడిన వాసనకలిగిన

దానిగాను జేయుచున్నది, అనగా మహేశ్వరునియొక్క పాదారవిందములు నామనస్సునం దెల్లప్పుడు నుండుగాక యని ముఖ్యతాత్పర్యము.

శ్లో॥ కల్యాణినం సరసచిత్రగతిం సవేగం
సర్వేంగితజ్ఞ మనఘం ధ్రువలక్షణాఢ్యం ।
చేతస్తురంగ మధిరుహ్య చర స్మరారే
నేతస్సమస్తజగతాం వృషభాధిరూఢ॥

టీ॥ హేవృషభాధిరూఢ = వృషభమెక్కియుండెడువాఁడా, సమస్తజగతాం = సకలలోకములకును, నేతః = ప్రభువైనవాఁడా, స్మరారే = మన్మథునికిశత్రువైనవాఁడా, కల్యాణినం = శుభలక్షణయుక్తమయినదియు, సరసచిత్రగతిం-సరస=అనురాగముతోఁ గూడుకొన్నటువంటి, చిత్ర=నానావిధములైన, గతిం=ఆస్కందితాది గమనములుగలిగినదియు, సవేగం = వేగముతోఁ గూడుకొన్నదియు సర్వేంగితజ్ఞం=సర్వాంతర్భావములను దెలిసినదియు, అనఘం = నిర్దోషమైనదియు, ధ్రువలక్షణాఢ్యం = రేఖామూపావర్తనాది శుభలక్షణసహితమైనదియునగు,

చేతస్తురంగం-చేతః=మనస్సనియెడు, తురంగం = గుఱ్ఱమును, అధిరుహ్య = యెక్కి చర = సంచరించుమా॥

గీ॥ సకలభావజ్ఞ, మనఘము, సజవము, ధ్రువ
లక్షణాఢ్యంబు, కల్యాణి, లలితచిత్ర
యానమును,నైన నా మనోహయముకంటె
నీకు ముదిగొడ్డు ప్రియమయ్యెనే మహేశ ?॥ 75

తా॥ అనగా ఓవృషభతురంగా, సర్వలక్షణయుక్తమైన నామనస్సనియెడు గుఱ్ఱముపైనెక్కి సంచరింపుము అని తాత్పర్యము

శ్లో॥ భక్తిర్మహేశపదపుష్కరమావసంతీ
కాదంబినీవ కురుతే పరితోషవర్షం।
సంపూరితో భవతి యస్యమనస్తటాక
స్తజ్జన్మసస్యమఖిలం సఫలంచ నాన్యత్॥

టీ॥ భక్తిః=సేవ, మహేశపదపుష్కరం-మహేశ = సాంబశివునియొక్క, పదపుష్కరం = చరణాకాశమును, ఆవసంతీ = అంతటనావరించి, కాదంబినీవ = మేఘమాలికవలెనే, పరితోషవర్షం = ఆనందవృష్టిని, కురుతే = చేయుచున్నది, యస్య= ఏపురుషునియొక్క, మనస్తటాకః-మనః = మనస్సనెడి, తటాకః=మడుగు, సంపూరితః = నిండింపఁబడ్డది, భవతి=అగుచున్నది, తజ్జన్మసస్యం-తత్ = ఆ పురుషునియొక్క, జన్మ= ఉత్పత్తియనెడు, సస్యం=పయిరు, అఖిలం=నిశ్శేషముగునట్లుగాను,సఫలంచ = ఫలవంతమైనది, భవతి = అగుచున్నది,అన్యత్ = తదితరజన్మసస్యము, నసఫలంభవతి = సఫలమగునదికాదు.

గీ॥ భవునిపదపుష్కరముఁజెంది భక్తిమేఘ
పంక్తి గురిసెడు పరితోషవర్షమొసని
మానసతటాకమును నింపు వానిజన్మ
సస్యమఖిలంబు సఫలంబు సంస్తుతంబు॥ 76

తా॥ అనగా నెవనియొక్క మనస్సు ఈశ్వరపాదభక్తి పూరితమై యుండునో వానిజన్మము సార్థకము అని తాత్పర్యము

శ్లో॥ బుద్ధిః స్థిరాభవితు మీశ్వర పాదపద్మ
సక్తా వధూరి విరహిణీవ సదాస్మరంతీ।
సద్భావనాస్మరణ దర్శనకీర్తనాది
సమ్మోహితేవ శివమంత్రజపేన వింతే॥

టీ॥ హే ఈశ్వర = ఓయీయీశ్వరుడా, విరహిణీ = భర్తనుండి వియోగమును పొందిన, వధూరివ = భార్యవలెనె, పాదపద్మసక్తా = నీపాదపద్మమందు ఆసక్తమయి యున్నది కావుననే, సదా=ఎల్లప్పుడును, స్మరతీ = ధ్యానము చేయుచున్నట్టి, బుద్ధిః=శివమంత్రజపేన=శివుడనుమంత్రముయొక్క, జపేన = ఆవృత్తిచేతను, సంమోహితేవ = మోహమునె పొందినదానివలెను, స్థిరా = స్థిరమయినది, భవితుం = అగుటకొరకు, సద్భావనాస్మరణదర్శనకీర్తనాది - సత్ = సత్యమయిన పాద పద్మముయొక్క, భావనా = ధ్యానముచేయుటయు, స్మరణ = స్మరించుటయు,

దర్శన = చూచుటయు, కీర్తనాది = కీర్తనము చేయుటయు మొదలయినవానినిగూర్చి, వింతే = విచారపడుచున్నది.

ఉ॥ అమలభవత్పదాంబురుహమందె తగుల్కొని నాదుబుద్ధి ని
న్నె మది స్మరించుచున్ విరహిణీసతి కైవడి నీదునామమం
త్రము జపియించి, మోహపరతన్ స్థిరతన్ గనఁజింతఁజేయు, ని
త్యము దలపోయఁ, జూడఁగ, సదానినుబాడఁదలంచు నీశ్వరా॥ 77

తా॥ అనగా, ఓమహేశ్వరా భర్తృవియోగమునుబొందిన భార్యవలె నిత్యము నిన్నుగుఱించి నామనంబు స్మరించుచుఁబరవశత్వముఁజెందుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ సదుపచార విధిష్వనుబోధితాం
సవినయాం సుహృదం సముపాశ్రితాం।
మమ సముద్ధర బుద్ధిమిమాం ప్రభో
వరగుణేన నవోఢవధూమివ॥ 78

టీ॥ హే ప్రభో-సర్వార్థ=ఘటనసమర్థ-సదుపచారవిధిషు-సత్ = శ్రేష్ఠమైన నీపాదపద్మములయొక్క, ఉపచారవిధిషు=పూజావిధానములయందు, అనుబోధితాం= శిక్షింపబడినదియు, సవినయాం = వినయముతోఁ గూడుకొని యుండునదియు, సుహృదం=మంచిమనస్సును, సముపాశ్రితాం=ఆశ్రయించి యున్నదియునగు,మమ= నాయొక్క, ఇమాం=ఈ, బుద్ధిం = బుద్ధిని, వరగుణేన = శ్రేష్ఠగుణోపదేశముచేతను, నవోఢవధూమివ=నూతనముగా వివాహమైనభార్యనువలె, సముద్ధర=ఉద్ధరించుము.

గీ॥ సముచితోపచారంబుల జాడఁగఱపి
వినయ మెఱిగించి, సన్మనోవృత్తినెఱపి,
మేలిగుణమిచ్చి,క్రొత్తయిల్లాలివలెను
దిద్దికొనుమయ్య,నాదుబుద్ధిం బరేశ!॥ 78

తా॥ అనగా ఓ-ఈశ్వరా నాబుద్ధికిభక్తివినయాది గుణములఁ బ్రసాదించి రక్షింపుమని తాత్పర్యము

శ్లో॥ నిత్యం యోగిమనస్సరోజదళసంచారక్షమ స్త్వత్క్రమ
శ్శంభో తేన కథంకఠోరయమరా డ్వక్షఃకవాటక్షతిః
అత్యంతం మృదులం త్వదంఘ్రియుగళం హా మేమనశ్చింతయ
త్యేతల్లోచనగోచరం కురువిభో హ స్తేన సంవాహయే॥ 17

టీ॥ హేశంభో = ఓయి సుఖకరుఁడవయిన ఈశ్వరుఁడా, త్వత్క్రమః-త్వత్ = నీయొక్క, క్రమః = పదవిన్యాసము, నిత్యం = ఎల్లప్పుడున్ను, యోగిమనస్సరోజదళసంచారక్షమః- యోగి= యోగీశ్వరులయొక్క, మనః= మనస్సనెడి, సరోజ= పద్మముయొక్క, దళ= రేకులతోఁడను, సంచార= కూడుటయందు, క్షమః = సమర్థమైనది, తేన = అమృదువైనపాదముచేతను, కఠోరయమరాడ్వక్షఃకవాటక్షతిః- కఠోర = కఠినమైనట్టి, యమరాట్ = యమధర్మరాజుయొక్క, వక్షఃకవాట= తలుపువంటి రొమ్ముయొక్క, క్షతిః- న్నుటను, కథం = ఎట్టుగాను, అత్యంతం = మిక్కిలి, మృదులం = మృదువైన, త్వదంఘ్రియుగళం= నీపాదయుగళమునుగూర్చి, మే = నాయొక్క, మనః= మనస్సు, చింతయతి= చింతిల్లుచున్నది, హా= కష్టము, హేవిభో= ఓయిప్రభువై

నశీశ్వరుఁడా, ఏతత్ = యీపాదయుగళమును, మే = నాయొక్క, లోచనగోచరం. లోచన = నేత్రములకు, గోచరం = అగుపడినదానినిగా, కురు = చేయుమా, తత్ = ఆ పాదకమలమును, హస్తేన = హస్తముచేతను, సంవాహయే = వహించుచున్నాను.

గీ॥ పరమయోగి మనఃపద్మవాటిఁదిరుగు
మృదులమృదులంబులైన నీ పదములీశ!
కటుకఠోరయమేశ వక్షఃకవాట
పాటనకు నెంతనొచ్చెనో పట్టసిమ్ము॥ 79

తా॥ అనగా, ఓయీశ్వరా పరమయోగీశ్వరుల హృదయకమలములయందే సంచరించు నీమృదుపదములు కఠినమైన యమునివక్షస్థలమునుదన్నుటయందు నొచ్చిన దేమో కొంచెముపట్టెదను అనుగ్రహింపుము అని తాత్పర్యము.

శ్లో॥ఏష్యత్యేషజనిం మనోస్య కఠినం తస్మిన్నటానీతిమ
ద్రక్షాయై గిరిసీమ్ని కోమలపదన్యాసః పురాభ్యాసితః।

నోచే ద్దివ్యగృహాంతరేషు సుమన స్తల్పేషు వేద్యాదిషు
ప్రాయస్సత్సు శిలాతలేషు నటనంశంభో కిమర్థంతవ॥ ౮౦

టీ॥ హేశంభో=ఓయిసుఖకరుఁడవైనయీశ్వరుఁడా, ఏషః=యీజనుఁడు, జనిం=ఉత్పత్తిని, ఏష్యతి=పొందఁబోవుచున్నాఁడు, అస్య=యీజనియొక్క, మనః=మనస్సు, కఠినం=కఠోరమయినది, తస్మిన్=ఆమనస్సునందు, నటానీతి=సంచరింపఁబోవుచున్నానను హేతువుచేతను, మద్రక్షాయై=నాయొక్కరక్షణముకొరకు, కోమలపదన్యాసః కోమల=మృదులమయినటువంటి, పద=పాదములయొక్క, న్యాసః=ఉంచుటను, గిరిసీమ్ని=పర్వతమధ్యప్రదేశమందు, పురా=నాజననమునకుముందు, అభ్యాసితః=అభ్యసింపఁబడ్డది, నోచేత్=అటుగాకపోయినచో, దివ్యగృహాంతరేషు- దివ్య=రమణీయములయిన, గృహాంతరేషు=గృహమధ్యప్రదేశములయందు, సుమనస్తల్పేషు=పుష్పశయ్యలయందు, వేద్యాదిషు=అరుగులు మొదలైనప్రదేశములయందు, ప్రాయశః=క్రమముగాను, సత్సు=శ్రేష్ఠములైన, శిలాతలేషు=పాషాణప్రదేశములయందు, తవ=నీయొక్క, నటనం=నాట్యము, కిమర్థం=ఎందుకొరకు.

మ॥ జవియించుక ధర వీఁక, వీరిమది పాషాణంబు నేనందునుం
డనగుంగా యని, నీదు కోమలపదన్యాసంబు నాకైశిలా
ద్రిని నభ్యాసము (జేసియుందు వటుగాదేని సాధకుల్ లేవె మేల్
ననపాన్పుల్ కఱవే గిరీశ! మఱియేలా శైలసంచారకుల్॥ 80

తా॥ అనగా, ఓగిరీశ నాయందనుగ్రహముచే నామనంబు కఠినపాషాణప్రాయమైనను నందేసంచరించుటకు, నాజననమునకు ముందే నీమృదుపదములను కొండరాలపైఁ దిరుగుట యందలవాటు పఱచినావని తాత్పర్యము.

శ్లో॥కంచిత్కాల ముమామహేశ భవతః పాదారవిందార్చనైః
కంచిద్ధ్యానసమాధిభిశ్చ నతిభిః కంచిత్కథాకర్ణనైః
కంచిత్కంచిదవేక్షణైశ్చ నుతిభిఃకంచిద్దశామీదృశీం
యః ప్రాప్నోతిముదాత్వదర్పితమనా జీవన్స ముక్తః ఖలు॥

టీ॥ హేఉమామహేశ=ఓయిపార్వతితోఁగూడియుండెడుయీశ్వరుఁడా,కంచిత్

కొంచెమయినటువంటి, కాలం = కాలమును, భవతః=నీయొక్క, పాదారవిందార్చనైః-పాదారవింద = కమలములవంటిపాదములయొక్క, అర్చనైః = పూజలచేతను, కంచిత్కాలం=కొంచెముకాలము, ధ్యానసమాధిభిః = ధ్యాన = ఎల్లప్పుడునునిన్ను చింతించుటయొక్క, సమాధిభిః = నియమముచేతను, కంచిత్కాలం = కొంతకాలమును నతిభిః=నమస్కారములచేతనున్ను, కంచిత్కాలం = కొంతకాలమును, కథాకర్ణనైః నీసంబంధమయినకథలువినుటచేతనున్ను, కంచిత్కాలం=కొంతకాలమును, అవేక్షణైః చూచుటచేతనున్ను, కంచిత్కాలం=కొంతకాలమును, నుతిభిః=స్తోత్రములచేతనున్ను సహితః = కూడుకొన్నవాఁడై, ముదా = సంతోషముచేతను, త్వదర్పితమనాః-త్వత్ = నీయందు, అర్పిత = ఉంచబడ్డ, మనాః = చిత్తముగలిగినట్టి, యః-ఎవడు, ఈదృశీం = ఈపూర్వోక్తమయినటువంటి, దశాం = స్థితిని, ప్రాప్నోతి = పొందుచున్నాఁడో, సః = ఆపురుషుఁడు, జీవన్ సన్ = జీవించియున్నవాఁడైనను, ముక్తః ఖలు = ముక్తుఁడయినవాఁడు గదా.

మ॥ పరమానందముతోఁ భవచ్చరణసేవం గొంతఁ, గొంత నీ
స్మరణన్, నీనుతులన్ రవంతయు, నమస్కారంబులన్ సుంత, నీ
చరితంబుల్ వినఁగొంచెమించుక దినృత్యాదికన్, నెవ్వాఁడు త్వ
త్పరుఁడై కాలముఁబుచ్చునో యతఁడు, జీవన్ముక్తుఁ డార్యాపతీ!॥ 81

తా॥ అనగా, ఎవఁడు తనజీవితకాలములోఁగొంతయైన నీశ్వరపాదార్చనాది విషయములయందు నుపయోగపఱచుచు మనస్సు తదధీనము చేయుచున్నాఁడో యతఁడు జీవన్ముక్తుఁడని తాత్పర్యము.

శ్లో॥ బాణత్వంవృషభత్వమర్ధవపుషా భార్యాత్వమార్యాపతే!
ఘోణిత్వం సఖితామృదంగవహతా చేత్యాదిరూపం దధౌ
త్వ త్పాదేనయనార్పణంచ కృతవాన్ త్వద్దేహభాగోహరిః
పూజ్యా త్పూజ్యతర స్సఏవహినచేత్కోవా తదన్యోధికః॥

టీ॥ హే-ఆర్యాపతే=ఓయి పార్వతీపతియైన ఈశ్వరుఁడా, హరిః=విష్ణువు,

యస్మాత్కారణాత్=ఏకారణమువలన బాణత్వం = బాణమగుటయు, వృష భత్వం=వృషభవాహన భావమును, అర్ధవపుషా=సగము శరీరముచేతను, భార్యాత్వం = కళత్రభావమును, ఘోణిత్వం = వరాహభావమును, సఖితా=స్నేహభావమును, మృదంగవహతా = మృదంగమను వాద్యవిశేషమును వహించుటయు, ఇత్యాది = ఇదిమొదలయిన రూపం = రూపమును, దధౌ=ధరించినవాఁడాయెను, త్వత్పాదే-త్వత్=నీయొక్క, పాదే = పాదమునందు, నయనార్పణంచ=నేత్రముంచుటయు, కృతవాన్ = చేసినవాఁడాయెను, కించ = ఇంతేకాదు, త్వద్దేహభాగః-త్వత్ = నీయొక్క, దేహ = దేహముయొక్క, భాగః=భాగముకలిగినవాఁడును, అయ్యెను. తస్మాత్ = అందువల్ల, సఏవ = ఆవిష్ణువే, పూజ్యాత్ =పూజనచేయతగిన బ్రహ్మాదులకంటెను, పూజ్యతరః = మిక్కిలి పూజచేయతగినవాఁడు, అభవత్ = అయ్యెను నచేత్ =అటుగాకపోయినచో, తదన్యః = ఆవిష్ణువుకంటెఅన్యుఁడు. అధికః=అధికుఁడయినవాఁడు, కోవా=యెవఁడు?

మ॥ శరమై, సూకరమై, మృదంగధరుఁడై, సామైసతీరత్నమై
తురగంబై, చెలిమై, యనేకములు మూర్తుల్ గాంచి, నేత్రంబు సీ
చరణాబ్జంబున నిల్పి, సీతనువునంశంబంది, తాఁ బూజ్యులం
దురుపూజ్యుండగు శౌరికంటె, నెవఁ డాఢ్యుం డద్రికన్యాపతీ!॥ 82

తా॥ అనగా, ఓపార్వతీశా, మహావిష్ణువు నీతత్త్వమెఱుంగుటకనేకములగు నవ తారములనెత్తి నిన్ను సేవించి ధన్యుఁడయ్యెను అని తాత్పర్యము.

శ్లో॥ జననమృతియుతానాంసేవయా దేవతానాం
నభవతి సుఖలేశ స్సంశయో నాస్తి తత్ర ।
అజని మమృతరూపం సాంబమీశంభజంతే
యఇహపరమసౌఖ్యం తేహిధన్యాలభంతే॥

టీ॥ జననమృతియుతానాం-జనన = ఉత్పత్తియు, మృతి = మరణమును, యుతానాం = పొందినటువంటి దేవతానాం = దేవతలయొక్క, సేవయా = భజనముచే

త్రను, సుఖలేశః-సుఖ=సుఖముయొక్క, లేశః = లేశము, నభవతి=పుట్టదు, అత్ర=
దీనియందు, సంశయః=సందేహము, నాస్తి = లేదు, యః=యెవఁడు, ఇహ=
ఈజన్మమందు, అజనిం=ఉత్పత్తిశూన్యుఁడయినటువంటి, అమృతస్వరూపమయినటు
వంటి, అనగా మరణరహితమయినటువంటి, రూపము = కలిగినటువంటి, సాంబం=
పార్వతీదేవితోఁ గూడుకొన్నటువంటి, యీశం=యీశ్వరునిగూర్చి, భజంతే = సేవ
సేయుచున్నారో, తే = వారలు, ధన్యాహి=ధన్యులుగదా.

మ॥ జననంబుల్ మరణంబుగల్గు విపజ్జాతంబులం గొల్చుచుం
డిన లేశంబుసుఖంబు లేదు, విను లేనేలేద, యీజన్మమం
దు, ననాద్యంతు, సుమామహేశు, నమృతాత్ముంగొల్చిసేవించు ధ
న్యనరశ్రేష్ఠులుచూఱగొంద్రు పరసౌఖ్యప్రాజ్య సామ్రాజ్యముల్॥

తా॥ పుట్టుటయును గిట్టుటయును కలిగిన క్షుద్రదేవతలంగొలిచిన లేశముసుఖము
లేదు ఆద్యంతరహితుఁడై మోక్షదాయకుఁడైన పరమేశ్వరుని సేవించినవారే శాశ్వత
ముగు పరసౌఖ్యమును జెందుచున్నారు.

శ్లో॥ శివతవపరిచర్యా సన్నిధానాయగౌర్యా
భవమమగుణధుర్యాం బుద్ధికన్యాం ప్రదాస్యే।
సకలభువనబంధో సచ్చిదానందసింధో
సదయహృదయగేహే సర్వదా సంవసత్వం॥

టీ॥ హేశివ=ఓయిసాంబశివుఁడా, భవ=భవుఁడను నామధేయముగలవాఁడా, సకలభువనబంధో-సకల=సమస్తమయిన, భువన=లోకములకు, బంధో = బంధువయినవాఁడా, సచ్చిదానందసింధో= సచ్చిదానందములకు సముద్రునివలెనుండెడివాఁడా, సదయ దయఁ గూడుగొన్నవాఁడా, గౌర్యాసహ=పార్వతీదేవితోఁగూడను, తవ=నీయొక్క, పరిచర్యాసన్నిధానాయ - పరిచర్యా = సేవకొరకు, సన్నిధానాయ = సమీపమందుండెడుకొరకు, మమ = నాయొక్క, గుణధుర్యాం = సకల సద్గుణభారవాహకమయిన, బుద్ధికన్యాం-బుద్ధి = బుద్ధియనెడు, కన్యాం = కన్యకను, ప్రదాస్యే = దానముచేయుచున్నాను, త్వం=నీవు, హృదయగేహే-హృదయ = మనస్సనెడి, గేహే=గృహమందు, సర్వదా = యెల్లప్పుడును, సంవస = ఉండుమూ,

శా॥ ఓనిర్వ్యాజకృపానిధీ! భువనబంధూ! సచ్చిదానందసిం
ధూ! నాచిత్తగృహంబునన్ నిలువరాదో, నీవు నీభార్యయున్
గానీ, దాస్యమొనర్పనాదు మతిఁ బూనన్ గన్యామణిన్ సద్గుణ
శ్రీనిన్ నీపదసన్నిధిన్ నిలిపితిన్ జేకొమ్మిదే దాసిగాన్॥ 84

తా॥ వినయాదిగుణములు కలిగిన నాబుద్ధి ఓపరమేశ్వరా ! నీకుఁ బరిచర్యఁ జేయుటకు దాసిగానిచ్చుచున్నాను. నాయొక్క మనస్సను గృహంబున నిత్యమువసించి అనుగ్రహింపుము.

శ్లో॥ జలధిమథనదక్షో నైవ పాతాళభేదీ
నచవనమృగయాయాం నైవలుబ్ధః ప్రవీణః
అశనకుసుమభూషా వస్త్రముఖ్యాం సపర్యాం
కథయ కథమహం తే కల్పయానీందుమౌళే॥

టీ ఇందుమౌళే = చంద్రుని శిరస్సునందు ధరించినవాఁడా! తే = నీకు

అశన...ఖ్యాం, అశన=ఆహారము, కుసుమ = పుష్పము, భూషా = భూషణము, వస్త్ర = వస్త్రమును, ముఖ్యాం = ప్రధానములు గాఁగలిగిన, సపర్యాం = పూజో పచారమును, కథం=ఎట్లుగా, కల్పయాని=కలిగించెదను? కథయ = చెప్పుము, అహం = నేను, జలధిమథనదక్షః-జలధి = సముద్రమును, మథన = తరుచుటకు. దక్షః = చాలినవాఁడను, నైవ= కాను. పా...దీ-పాతాళ=పాతాళలోకమును భేదీ = భేదించువాఁడను, నచ = కాను. వ...యాం-వన = అడవియందు, మృగ యాయాం = వేఁటాడుటయందు, ప్రవీణః = నేర్పుగల, లుబ్ధః = బోయవాఁడను, నైవ = కాను.

మ॥ కలశాబ్ధిన్ మథియింపలేను, ఫణిలోకంబేగిరాలేను, కా
నల వేఁటాడెడుపాటివాఁడను పుళిందగ్రామణిన్ గాని కే
తెలివిన్ నీ కశనప్రసూనకములం దివ్యన్మణీభూషహా
ర లసచ్చేలములంబొనర్చెద సపర్యాచర్య నార్యాపతీ!॥ 85

తా. చంద్రశేఖరా! సముద్రము మథింపఁజాలిన వాఁడనా కాను. నీ కిష్టమైన కాలకూటాహారముగాని పుష్పమువలె శిరోభూషణంబుగ చంద్రునిగాని యెట్లీనే ర్తును? పాతాళలోకము భేదించువాఁడనైనఁ గాను. నీకిష్టమైన భుజగభూషణ మెట్లు గల్పించఁగలను? అడవులలో మృగముల వేఁటాడ నేర్చిన బోయవాఁడనైనఁగాను. నీకభిమతంబైన గజచర్మవస్త్రి మెట్లీయఁగలను? దేవా! నిన్ను నే నెట్లు పూజింపఁగలు గదు నీూ చెప్పుము?

శ్లో॥ పూజాద్రవ్యసమృద్ధయో విరచితాఃపూజాంకథం కుర్మహే
పక్షిత్వం నచవాకిటిత్వమపిన ప్రాప్తంమయాదుర్లభం
జానేమస్తకమంఘ్రి పల్లవముమాజానేన తెహంవిభో
నజ్ఞాతంహి పితామహేన హరిణాతత్వేనతద్రూపిణా॥

టీ. ఉమాజానే=పార్వతీదేవిభార్యగాఁ గలవాఁడా! పూ...యః= పూజా ద్రవ్య=పూజించుటకుఁ గావలసిన వస్తువులయొక్క, సమృద్ధయః= అతిశయములు,

విరచితాః = సమకూర్పఁబడినవి. పూజాం=పూజను, కథం = ఎట్లుగా, కుర్మహే = చేయుదుము? దుర్లభం = పొందశక్యము గాని, పక్షిత్వం = హంసపక్షిరూపముగుటయు, న-చ-వా=లేనిచో, కిటిత్వమపి = వరాహరూపముగుటయైనను, మయా = నాచేత, నప్రాప్తం=పొందఁబడలేదు. అహం = నేను, తే = నీయొక్క, మస్తకం = శిరస్సును, అంఘ్రిపల్లవం = చిగురువంటిపాదమును, నజానే=ఎఱుఁగను. విభో = సర్వవ్యాపకుఁడా! తద్రూపిణా = హంసకిటిరూపములు బొందిన, పితామహేన = బ్రహ్మదేవుని చేతను, హరిణా=విష్ణుమూర్తి చేతను, తత్త్వేన=యథార్థముగా, నజ్ఞాతంహి=తెలియఁబడలేదుగదా!

మ॥ సముపార్జించితి దేవ! నీకునయిపూజాద్రవ్యముం గాని పం
తముతో మూర్ విధిహంసరూపము, రమాజారుండు భూధారరూ
పమునుందాల్చి, దివిన్ భువిన్ వెదకి, పోల్పన్ లేనినీయుత్తమాం
గము, నీపాదము నేనెఱింగికొని శక్యంబౌనె పూజింపఁగన్॥ 86

తా. పార్వతీ మనోహరా! పూజాద్రవ్యములు విశేషముగా సమకూర్పబడి యుండనిమ్ము. అపుడుమాత్రము నిను పూజించుట యెట్లు? నీ శిరస్సును తెలియదు నీ పాదములును దెలియవు. హంసరూపము, వరాహరూపము, దుర్లభములు. అవి నాకు గలిగినవి కావు. ఆరూపములు దాల్చిన బ్రహ్మదేవుఁడు, విష్ణుమూర్తియు మాత్ర మేపాటి తెలిసికొనగలిగిరి? యథార్థము తెలియనేలేదు గదా!

శ్లో॥ అశనం గరళం ఫణీకలాపో వసనం చర్మచ వాహనం మహోక్షః। మమదాస్యసికిం కిమస్తిశంభో తవపాదాంబుజభక్తిమేవ దేహి॥

టీ. శంభో = ఓ శంకరుఁడా! తవ = నీకు, అశనం = భోజనము, గరళం = విషము కలాపః = భూషణము, ఫణీ = పాము. వసనం = వస్త్రము, చర్మ = ఏనుగుతోలు, వాహనంచ = వాహనమును, మహోక్షః = ముసలియెద్దు, కిం = ఏమి, దాస్యసి = ఇచ్చెదవు? మమ = నాకుఁగావలసినది, కిం = ఏమి, అస్తి = ఉన్నది? తవ = నీయొక్క, పాందాంబుజభక్తిమేవ- పాదాంబుజ = పాదపద్మములయందు, భక్తిమేవ = భక్తిమాత్రమే, దేహి = ఇమ్ము.

గీ॥ అన్నమువిసంబు, నగలెన్నఁబన్నగములు
వసనమొకతోలు వార్వంబు ముసలియెద్దు
ఇంకనేమీయఁగలవు నాకేమివలదు
పార్వతీశ; భవత్పాదభక్తినిమ్ము॥ 87

తా. సౌఖ్యనిధీ ! నీవు భుజించునది విషము, అలంకరించుకొనునది పాము, కట్టుకొనునది యేనుఁగుతోలు, ఎక్కి తిరుగు వాహనము ముసలియెద్దు, ఇంక నాకిష్టమయినది నీయొద్ద నేమియున్నది? నీవేమి యిచ్చెదవు? నీపాదభక్తి యొక్కటే చాలు నదియిమ్ము!

శ్లో॥ యదాకృతాంభోనిధి సేతుబంధనః కరస్థలాధఃకృతపర్వతాధిపః।భవానితేలంఘిత పద్మసంభవ స్తదాశివార్చా స్తవభావనక్షమః॥

టీ. శివ = ఓసాంబమూర్తీ! యదా = ఎప్పుడు, కృ...నః-కృత = చేయఁబడిన, అంభోనిధి = సముద్రమందు, సేతుబంధనః = వారధినిర్మాణముగలవాఁడను,

కర...పః-కరస్థల=అఱచేతితో, అధఃకృత = దిగువఁగాఁజేయఁబడిన, పర్వతాధిపః=వింధ్యపర్వతముగలవాఁడను, లంఘి...వః-లంఘిత= అతిశయింపఁబడిన, పద్మసంభవః = బ్రహ్మదేవుఁడు గలవాఁడను, (అగుదునో) తదా = అప్పుడు, తే = నీయొక్క,అర్చా స్తవ-అర్చా = పూజయందును, స్తవ = స్తోత్రమందును, భావన=ధ్యానమందును, క్షమః = సమర్థుఁడను, భవాని = అగుదును.

శా॥ నేనే వారిధిఁగట్టు రాఘవుఁడ నేనిన్, వింధ్యభూమీధ్రముఁ
జేనొక్కింగల కుంభసంభవుఁడ నేనిన్, బద్మజుం మించు వి
జ్ఞాన శ్రీనిధి నేని, తావకపదార్చాకీర్తనధ్యాన ని
ష్ఠానిష్ణాతుఁడనై గణింతునగద యీశా! నీదు సాన్నిధ్యముల్॥ 88

తా. సాంబశివా! సముద్రమునకు వారధి గట్టిన శ్రీరాములును అఱచేతితో వింధ్యపర్వతము నేలకణఁచిన యగస్త్యులును, బ్రహ్మదేవునికన్న నెక్కువవాఁడును నేనగుదునేని క్రమముగా నీపూజాస్తోత్ర ధ్యానములు చేయుటకు సమర్థుఁడనుగ నుందును.

శ్లో॥ నతిభి ర్నుతిభి స్త్వమీశ పూజా
విధిభి ర్ధ్యానసమాధిభి ర్న తుష్టః
ధనుషా ముసలేనచా శ్మభిర్వా
వద తే ప్రీతికరం తథాకరోమి॥

టీ. ఈశ = ఓ ఈశ్వరుఁడా! త్వం=నీవు, నతిభిః = నమస్కారముల చేతను, నుతిభిః = స్తోత్రములచేతను, పూజావిధిభిః = పూజావిధానములచేతను, ధ్యానసమాధిభిః = ధ్యానసమాధులచేతను, ధనుషా = వింటి దెబ్బలచేతను, ముసలేనచ = రోకలిపోట్లచేతను, అశ్మభిర్వా = రాళ్లు రువ్వుటచేతనుంబలె, తుష్టః=సంతోషించినవాఁడవు, న=కావు. తే=నీకు, ప్రీతికరం=(పైరెంటిలో) ప్రియమైనది, వద = చెప్పుము,తథా= అటు, కరోమి = చేయుదును.

చ॥ నతులున్, సన్నుతులున్, సమర్చలును ధ్యానప్రక్రియల్ నీకు స
మ్మతిగావేని వచింపు మేకతన యుష్మత్ప్రీతియౌనో జగ

త్పతి ! కోదండముఁ దాల్తునో, ముసలముఁ బాటింతునో సాహసో
ద్ధతి నీతోఁ డఁబెనంగి రువ్వుదునో మీఁదన్ గండశైలంబులన్॥ 89

తా. పరమేశ్వరా! నమస్కారములు, స్తోత్రములు, పూజలు, ధ్యానములు సమాధులు మున్నగువానితోఁ దృప్తినొందక వింటిదెబ్బలు, రోకలిపోట్లు, రాళ్లు రువ్వుట మొదలగువానితోఁ బరమప్రీతి నొందితివని పురాణగాథలువింటిని. ఇందు నీకేదిప్రియమో చెప్పుమటు చేయుదును.

శ్లో॥ వచసా చరితం వదామి శంభో
రహముద్యోగ విధాసు తే ప్రసక్తః
మనసాకృతి మీశ్వరస్య సేవే
శిరసాచైవ సదాశివం నమామి॥

టీ. అహం = నేను, తే = నీయొక్క, ఉద్యోగ = ఉన్నతయోగముల యొక్క, విధాసు = విధానములయందు, అప్రసక్తః = పరిచయములేని వాఁడను, వచ

సా = వాక్కుచేత, శంభోః=సుఖస్వరూపుఁడవగు, తే = నీయొక్క, చరితం = చరితమును, వదామి = చెప్పుచున్నాను. మనసా = మనస్సుచేత, ఈశ్వరస్య=ఈశ్వరుఁడవైన, తవ = నీయొక్క, ఆకృతిం=ఆకారమును, సేవే = సేవించుచున్నాను. శిరసా = శిరస్సుచేత, సదాశివం = నిత్యసుఖస్వరూపుఁడవైన, త్వామేవ = నిన్నే, నమామి=నమస్కరించుచున్నాను.

క॥ తలఁపుననిను గొలుచుటయుఁ
దలచే మ్రొక్కుటయు, వాక్కుననునీచరితం
బులు గీర్తించుటగాకే
కలుములువలదయ్య నాకు గౌరీరమణా! ౯౦

తా. దేవా! ఉత్తమంబులైన శివయోగంబులయందు పరిచయము లేదు. చిత్తమంత స్థిరముగా నిలువదు కావున వాక్కుతో మీచరిత్రంబులు పలుకుచు మనస్సున మీయాకృతిధ్యానించుచు శిరస్సుతో మీపాదపద్మములకు నమస్కరించుచు శక్తివంచనలేక సేవించెదను.

శ్లో॥ ఆద్యావిద్యా హృద్గతానిర్గతాసీ
ద్విద్యా హృద్యాహృద్గతా త్వత్ప్రసాదాత్
సేవేనిత్యం శ్రీకరం త్వత్పదాబ్జం
భావేముక్తేర్భాజనం రాజమౌళే॥

టీ. రాజమౌళే = ఓచంద్రశేఖరా! త్వత్ప్రసాదాత్ = నీయనుగ్రహమువలన, హృద్గతా = హృదయము నంటియున్న, ఆద్యా= మొట్టమొదటిదియగు, అవిద్యా = యజ్ఞానము, నిర్గతా = తొలగిపోయినది. అసీత్ = అయ్యెను యా = ఏజ్ఞానము. హృత్ = హృదయగ్రంథిని హరించునదియో, (సా = అ), విద్యా = జ్ఞానము,హృద్గతా=హృదయమునఁ బ్రవేశించిన (దయ్యెను). శ్రీకరం=సంపత్కరమును, ముక్తేః = మోక్షమునకు, భాజనం=ఆధారమైనదియునగు, త్వత్పదాబ్జం = నీపాదపద్మమును, భావే=మనస్సునందు, నిత్యం=ఎప్పుడును, సేవే=ధ్యానించుచున్నాను.

గీ॥ నాదుమదిఁదొల్తనున్న యజ్ఞానమణఁగి
హృద్యమగువిద్య నీకృపనెసఁగెఁగాన

రాజమౌళి! నిశ్రేయసభాజనంబు
శ్రీకరము నీపదాబ్జమూసింతు నెపుడు॥ 91

తా. సాంబశివా! నీ యనుగ్రహమువలన నాయజ్ఞానము తొలంగిపోయి హృదయగ్రంథిభేదకం బగుసుజ్ఞానంబు గలిగినది. లక్ష్మీకరంబును మోక్షప్రదంబునునగు నీపాదయుగ్మము సేవించెదను.

శ్లో॥ దూరీకృతాని దురితాని దురక్షరాణి
దౌర్భాగ్యదుఃఖదురహంకృతి దుర్వచాంసి
సారం త్వదీయ చరితం నితరాం పిబంతం
గౌరీశ మామిహ సముద్ధర సత్కటాక్షైః॥

టీ. గౌరీశ=ఓపార్వతీరమణా! దురక్షరాణి=బ్రహ్మలలాటమందువ్రాసినదుష్టలిపిసూచకములును, దురితాని=పాపకర్మముచేతఁ గలిగినవియు, దౌ...సి-దౌర్భాగ్య=దురదృష్టమును, దుఃఖ=దుఃఖము, దురహంకృతి=దుష్టములగు దేహాదులయందు 'అహం'

అనుభావమును, దుర్వచాంసి=పరుషభాషణమును, సత్కటాక్షైః=నీకడకంటి చూపులచేత, దూరీకృతాని=దూరముగాఁబోఁగొట్టఁబడినవి. సారం=సారమైన, త్వదీయ చరితం=నీచరిత్రను, నితరాం=మిక్కిలి, పిబంతం=వినుచున్న, మాం=నన్ను, ఇహ= ఈజన్మమందు, సముద్ధర=ఉద్ధరింపుము.

మ॥ దురితంబుల్ సమసెన్, శిరక్షరపుఁబంక్తుల్ మాసె, దౌర్భాగ్యదుః
ఖ రిరంసల్ నశియించెఁ, బోయె దురహంకారంబు, దుర్వాక్కులున్
దొలఁగెన్ నీకృపచేత నో భువనబాంధవా! కావుమా సారవ
చ్చరితోదారభవత్కథాసుధల నీజన్మంబు వేగించెదన్ ॥ 92

తా. సాంబశివా! ఉత్పత్తికాలమున బ్రహ్మ నుదుట వ్రాసిన వ్రాతలను సూచకంబులై పాపకర్మములవలన గలిగిన దురదృష్టము, దుఃఖము, దురహంకారమును నీకటాక్ష వీక్షణముచేఁ బాసినవి. ఇంక సారభూతమైన నీచరిత్రంబులు వినుచుందును. నన్నీ జన్మమునుండి తరింపఁజేయుము.

శ్లో॥ సోమకళాధరమౌళౌ కోమల
ఘనకంధరే మహామహసి
స్వామిని గిరిజానాథే మామక
హృదయం నిరంతరం రమతామ్॥

టీ. మామకహృదయం = నామనస్సు, సోమకళాధరమౌళౌ = శిరస్సున చంద్రకళ ధరించినట్టియు, కో...రే-కోమల = కోమలమైన, ఘన = మేఘమువంటి, కంధరే = మెడగలిగినట్టియు, స్వామిని = సర్వనియామకమైనట్టియు, గిరిజానాథే = పార్వతీరూపమైన; మహామహసి = మహాజ్యోతియందు, నిరంతరం = ఎల్లప్పుడును, రమతాం = క్రీడించుగాక.

క॥ సోమకళాధరమౌళిన్
హైమవతీనాథుఁ గోమలాంభోదగళున్

స్వామిని, మహానుభావుని
మామక హృదయాంబు వలచి మఱిరమియింపుఁ ॥ 93

తా. శిరస్సున చంద్రరేఖ, కోమలమైన మేఘమువంటి కంఠమునుఁగలిగి సర్వాని యంతరయై పార్వతీపరమేశ్వర రూపముతో వెలయుచున్న పరజ్యోతిస్స్వరూపమైన పరబ్రహ్మమునందు నాచిత్తమెప్పుడును విహరించుచుండుఁగాక.

శ్లో॥ సా రసనా తే నయనే తావేవ
కరౌ స ఏవ కృతకృత్యః
యా యే యౌ యో భర్గం వదతీ
క్షేతే సదార్చతస్స్మరతి॥

టీ. యా = ఏనాలిక, భర్గం=పరమశివునిబోధించు 'భర్గ' శబ్దమును, వదతి= పలుకుచుండునో, యే = ఏకన్నులు, భర్గ=శివుని, ఈక్షేతే = చూచుచుండునో, యౌ = ఏచేతులు, భర్గం = శివుని, సదా = ఎల్లప్పుడును, అర్చతః=పూజించుచుండు

నో, యః = ఏభక్తుఁడు, భర్గం=శివుని, స్మరతి = తలంచుచుండునో, సా = అదియే, రసనా = నాలుక, తే = అవియే, నయనే = కనులు, తావేవ = అవియే, కరౌ = చేతులు, సఏవ = వాఁడే, కృతకృత్యః = కృతార్థుఁడు.

క॥ అదె నాలుక, యదె కన్గవ
యదె కరయుగమతఁడె ధన్యులందుఁ ధన్యుం
డెదిశివుఁబలుకునొ, కనునో
మదిఁబూజించెడినొ యెవ్వఁడెంచు సుభక్తిన్॥ 94

ఎల్లప్పుడీశ్వరనామముచ్చరించుచుండు నాలుకయే నాలుక. ఎల్లవేళలనీశ్వరుని చూచుచుండు కన్నులే కనులు. ప్రతిదినమీశ్వరుని పూజించుచుండు చేతులే చేతులు. నిరంతరము పరమేశ్వరుని ధ్యానించుచుండు భక్తుఁడే కృతకృత్యుండునగును. తక్కినవి నిరర్థకంబులని తాత్పర్యము.

శ్లో॥ అతిమృదుతామసుచరణా
పతికఠినం శీమనో భవానీశే

ఇతివిచికిత్సాం సంత్యజ
శివకథ మాసీద్గిరౌతథా ప్రవేశః॥

టీ. శివ = ఓమంగళ స్వరూపుఁడా! భవానీపతే = ఓపార్వతీపతీ!, మమ = నాయొక్క, చరణౌ = పాదములు, అతిమృదుళౌ = మిగులకోమలమైనవి, తే = నీయొక్క, మనః = మనస్సు, అతికఠినం = మిక్కిలికఠినమైనది, ఇతి = అని, విచికిత్సాం = సంశయమును, సంత్యజ = విడువుము. తథా = అట్టి, గిరౌ = పర్వతము మీఁద, ప్రవేశః = సంచారము, కథం = ఎట్లు, ఆసీత్ = అయ్యెను?

గీ॥ మృదులమృదులంబు లగునాదుపదము లేడ
పరుషపరుషంబయిన నీదు భావమేడ
యనినసదిచెల్లునయ్యా యయ్యైన
కొండయందెట్లుతిరిగెను కొండఱేఁడ॥ 95

తా. దేవా! భవానీసనాథా! ఈభక్తునిచిత్తము మిక్కిలి కఠోరముగా నుండు

ను. కోమలమైన నాపాదములతో దానిఁకుండు సంచరించుటయెట్లని మీరు సంశయింపఁ బనిలేదు. అంతకఠోరముగా నుండు పర్వతముమీఁదఁ గౌరీసమేతులై మీరుసంచరించుటలేదా?

శ్లో॥ ధైర్యాంకుశేన నిభృతం రభసా
దాకృష్య భక్తిశృంఖలయా
పురహర చరణాలానే హృదయ
మదేభం బధాన చిద్యంత్రైః॥

టీ. పురహర=త్రిపురములు జయించినవాఁడా, హృదయమదేభం= (నా) మనస్సను మదపుటేనుఁగును, ధైర్యాంకుశేన=ధైర్యంబనెడి యంకుశముతో, రభసాత్= వేగమువలన, ఆకృష్య= వశపరచుకొని, భక్తిశృంఖలయా= భక్తియనుగొలుసుతో, చరణాలానే= మీపాదంబను యేనికకట్రాడునందు, చిద్యంత్రైః= ఈశ్వరమహిమ జ్ఞానంబులనెడి యంత్రములతో, నిభృతం =కదలకుండ, బధాన = బంధింపుము.

మ॥ మదవన్నామక చిత్తవారణము నంబానాథ! ధైర్యాంకుశ
ప్రదరంబూని మదోద్ధతింగెడపి దివ్యజ్ఞానయంత్రస్థలిఁ
గదియంజేరిచి భక్తినామనిగళోద్ఘాతంబుతోఁ దర్భవ
త్పదంబను కట్టుకంబమునకుఁ బంధించి సాధింపుమా॥ 96

తా. పురహరుండవైన ఓమహాదేవా! శత్రుపురంబులు జయించినరాజు మత్తగజంబుల నంకుశంబుతో వశపఱచుకొని గొలుసులతో బిగించి యుపాయమున కట్టుఁగంబంబులం గట్టియుంచునట్లు నామనోగజంబును స్థైర్యమంకుశముగా నీవశము చేసికొని భక్తియను సంకెలతో నీమహత్త్వజ్ఞానము ముడివెట్టి నీపాదంబున బంధింపుమా.

శ్లో॥ ప్రచరత్యభితః ప్రగల్భవృత్త్యా
మదవా నేష మనః కరీగరీయాన్
పరిగృహ్యానయేన భక్తిరజ్జ్వా
పరమస్థాణుపదం దృఢ న్నయాముమ్॥

టీ. పరమ = ఓఅపరిచ్ఛిన్న స్వరూపుఁడా!, మదవాక్ = మదముగలిగిన, గరీయాక్ = గొప్పదియగు, ఏషః = ఈ, మనఃకరీ = చిత్తగజము, ప్రగల్భవృత్త్యా = అపరానిగమనముతో, అభితః = అంతటను, పరిచరతి = సంచరించుచున్నది, అముం = దీనిని, భక్తిరజ్వా = భక్తియనుత్రాడుతో, నయేన = అనునయముతో, పరిగృహ్య = పట్టుకొని, స్థాణు = స్థిరమయిన, పదం = స్థానమును, దృఢం = మరలతిరిగిరాకుండ, నయ = పొందింపుము.

క॥ మత్తిల్లి యిచ్చవచ్చిన
యెత్తున నెల్లెడఁజరించుచుసీ నాచిత్తో
న్మత్తగజంబుం జేర్పుము
దాత్తప్రభక్తి యనుమేటిస్థాణు పదంబుక్॥ 97

తా. ఓఅపరిచ్ఛిన్నానందమూర్తీ! ఈనామానసమత్తగజము నిలుపుటకు వీలుపడని గమనముతో నలువంకలఁ బరువు లిడుచున్నది. దీని నీభక్తియను త్రాడుతో గట్టి కొల్లగాఁబట్టుకొని పునరావృత్తి రహితముగా స్థిరమైన బ్రహ్మపదము జేర్పుము.

His ideal of poetry compared with a girl.

శ్లో॥ సర్వాలంకారయుక్తాం సరళపదయుతాం సాధువృత్తాం సువర్ణాం
సద్భిస్సంస్తూయమానాం సరసగుణయుతాం లక్షితాం లక్షణాఢ్యామ్
ఉద్యద్భూషావిశేషా ముపగతవినయాం ద్యోతమానార్థరేఖాం
కళ్యాణీం దేవగౌరీప్రియ మమ కవితా కన్యకాం త్వం గృహాణ॥

టీ. గౌరీప్రియ = గౌరీదేవి ప్రియురాలుగాఁగల, దేవా = మహాదేవా!, స...క్తాం-సర్వ = సమస్తమైన, అలంకార = ఉపమ, ఉత్ప్రేక్ష మొదలగు అలంకారముల తోడను (భూషణములతోడను), యుక్తాం = కూడినదియు, స...తాం-సరళ = మృదువైన, లేక సుబోధమైన (మందముగు)పద= శబ్దములతో (నడకలతో), యుతాం= కూడినదియు, సాధువృత్తాం = సలక్షణమైన ఆర్యావృత్తము మొదలగువృత్తములు గలదియు (మంచినడతగలదియు), సువర్ణాం=పరుషములుగాని అక్షరములుగలదియు (చక్కనిరూపముగలదియు), సద్భిః = కావ్యలక్షణము (శరీరలక్షణము) దెలిసిన పెద్దలచేత సంస్తూయమానాం = కొనియాడఁబడుచున్నదియు, సరసగుణయుతాం=శృంగారాది

రసములు మాధుర్యాదిగుణములు వీనితోఁగూడినదియు (భర్తకిష్టంబగు గుణములతోఁ గూడినదియు), లక్షితాం = ప్రతిపాద్యవస్తువుగలదియు (వరింపఁదగినదిగా నెన్నఁబడినదియు), లక్షణాఢ్యాం = సర్వలక్షణముల నొప్పునదియు, ఉ...షాం-ఉద్యత్ = ఎక్కువగా బ్రకాశించుచున్న, భూషావిశేషాం= అలంకారవిశేషముగలదియు (సుశీలత్వముగలదియు), ఉపగతవినయాం-ఉపగత= తెలియఁబడిన, వినయాం=(కవియొక్క)వినయముగలదియు (పొందఁబడినసమ్రతగలదియు), ద్యో...ఖాం-ద్యోతమాన=స్పష్టముగా స్ఫురించుచున్న, అర్థరేఖాం = అర్థములపరంపరగలదియు (భాగ్యరేఖగలదియు), కల్యాణీం=అర్థపుష్టిగా భాషించునదియునగు, మమ = నాయొక్క, కవితాకన్యకాం = కవితయనుకన్యకను, త్వం = నీవు, గృహాణ = స్వీకరింపుము.

మ॥ సకలాలంకృతసంస్కృతంబు, సుమనస్సంస్తూయమానంబు స
ర్వకలాలక్షణలక్షితాఢ్యము, సువర్ణద్యోతమానార్థముల్,
ప్రకటశ్రీగుణముల్, సువృత్తమును శుంభద్భూషణంబైనమా
మకకావ్యంబను కన్యకామణిని, ప్రేమంగొమ్ము గౌరీప్రియా॥

తా. గౌరియందు ప్రేమగలవాఁడవైన ఓమహాదేవా ! ఈనాకవితాకన్య కన్య కాలక్షణంబులు గలిగి కల్యాణమునకుఁ దగియున్నది. లోకమందుకన్య సర్వాభరణంబులు కలిగియుండును. ఇయ్యదియు సర్వాలంకారములుఁ గలిగియున్నది. కన్యక సరళపపదంబు (మందగమనంబు)లనొప్పారు. ఇయ్యదియు మృదువై సుబోధంబులగు పదంబులతో సొంపు నింపుచున్నది. కన్యక సాధువృత్త (సత్కర్మములయందు ప్రవర్తించునది) యగును. ఇయ్యదియు లక్షణ విరుద్ధముగాని వృత్తములు కలిగియున్నది. 'సువర్ణ' మనఁగా కన్యకు సురూపంబును గవితకుఁ బరుషంబులుగాని యక్షరములుం గలవు. శరీరలక్షణమెఱిఁగిన వారాకన్యను మెచ్చుకొందురు. కావ్యలక్షణవేత్త లీకవితనుఁ గొనియాడుచున్నారు. కన్యకు సరసమైన గుణములుండును. దీనికి శృంగారాదిరసంబులును మాధుర్యాది గుణంబులుంగలవు. కన్యవరుల యెన్నికవడిసినట్టు లియ్యదియు నొక్కాకయంశమును గూర్చిన యెన్నికగలదియై యున్నది. సర్వలక్షణసంపత్తి యిరువురకుం గలదు. కన్య వినయము గలదియగును. కవితయుఁ గవివినయముఁ దెలుపఁగలిగి యున్నది. కన్యకు సుశీలత్వము ఆభరణ విశేషముగాఁ బ్రకాశించును. కవితయందును విశేషాలంకా

రములు ప్రకాశించుచున్నవి. కన్యయం దర్థరేఖలనఁగా భాగ్యరేఖలు స్ఫురించుచుం డును. కవితయందును పదార్థపరంపర స్ఫురించుచున్నది. అర్థపుష్టి గలిగిన భాషణము సాధారణము గాఁగలదు. ఇట్టి నాకవితాకన్యను నీకిచ్చెదను బ్రతిగ్రహింపుము.

శ్లో॥ ఇదం తే యుక్తం వా పరమశివ కారుణ్యజలధే
గతౌ తిర్యగ్రూపం తవపదశిరోదర్శనధియా
హరిబ్రహ్మాణౌ తౌ దివిభువి చరంతౌ శ్రమయుతౌ
కథం శంభోస్స్వామిన్కథయ మమ వేద్యోసి పురతః॥

టీ. పరమశివ=సకలదేవతా సార్వభౌముఁడవైన శివుఁడా!, కారుణ్యజలధే=కరుణాసముద్రుఁడా ! తవ=నీయొక్క, పదశిరోదర్శనధియా=పాదములను, శిరస్సునుఁ గనుఁగొనవలయునను బుద్ధితో, తిర్యగ్రూపం=తిర్యగ్జంతువు (పంది, హంస)ల రూపమును, గతౌ = పొందిన, తౌ=ఆ, హరిబ్రహ్మాణౌ= విష్ణుమూర్తియు, బ్రహ్మదేవుఁడును, దివి = ఆకాశమందును, భువి=భూమియందును, చరంతౌ=సంచరించుచున్నవారలై,

శ్రమయుతాః=ఆయాసముతోఁ గూడినవారలు, (స్యాతాం=అయిరి.) శంభో=సుఖప్రదుఁడా!, స్వామిన్=సర్వలోకాధినాథా!, మమ = నాయొక్క, పురతః = ముందరను, వేద్యః=కనుఁగొనఁదగినవాఁడవు, కథం=ఎట్లుగా, అసి = అగుదువు?, కథయ=చెప్పుము, ఇదం = ఇది, తే = నీకు, యుక్తం వా=తగునా?

మ॥ సరవిఁ దావకపాదశీర్షక దిదృక్షాదీక్షమైమున్న శ్రీ
హరియుఁ దామరసప్రసూతియును, దిర్యగ్రూపులై భూనభోం
తరమాద్యంతముపంతముంగొని శ్రమన్గాలించిగాలించి తా
వరయంజాలనినీపదంబిఁక ననంతా! కాంతునే నేక్రియఁ॥ 99

తా. పరమశివా ! మీపాదదర్శనమునకై పందిరూపముందాల్చి శ్రీహరియు శిరోదర్శనమునకై హంసరూపముదాల్చి బ్రహ్మయుఁ బాపమిట్లు తిర్యగ్జంతువు లగుటయే గాక భూమ్యంతరిక్షము లందంతటదిరిగి పలువిధములఁ బాటుపడికాని ఫలముగాంచకుండిరి. ఓశంకరా! స్వామి! సరియే? ఇప్పుడు మీరు నాయెదుట ప్రసన్నులై నాకెట్టు

తెలియవగుదురో తెలవిందు. శివుఁడు భక్తపరాధీనుఁడు గాన హరిబ్రహ్మలకలవి గాని తన దర్శనము భక్తులకొసంగునని ముఖ్యాభిప్రాయము.

శ్లో॥ స్తోత్రేణాలమహం ప్రవచ్మి న మృషా దేవావిరించాదయ
స్తుత్యానాంగణనా ప్రసంగసమయే త్వామగ్రగణ్యంవిదుః
మాహాత్మ్యాగ్ర విచారణ ప్రకరణే ధానాతుషస్తోమవ
ద్ధూతాస్త్వాం విదురుత్తమోత్తమఫలంశంభో భవత్సేవకాః॥

టీ. శంభో = సుఖకారణమైనవాఁడా!, భవత్సేవకాః= నీభక్తులయిన, విరించాదయః = బ్రహ్మాదులగు, దేవాః = దేవతలు, స్తుత్యానాం= స్తుతింపఁదగిన వారల యొక్క, గణనాప్రసంగసమయే= లెక్కనుగుణించి చర్చించునప్పుడు, త్వాం=నిన్ను, అగ్రగణ్యం= మొదటగణింపఁ దగినవానిఁగా, విదుః= తెలిసికొనుచున్నారు,మా...ణే- మాహాత్మ్య = సృష్టిస్థితిలయ సామర్థ్యమునుగూర్చిన, అగ్రవిచారణ= మొదటిచర్చను, ప్రకరణే= చేయునప్పుడును, ధానాతుష స్తోమవత్ = సారములేని ధాన్యమునందలి పొట్టంతయుంబోలె, ధూతాః = కదలి పోయినవారలై, త్వాం = నిన్ను, ఉత్తమోత్తమఫలం = మిగుల సారమైన ధాన్యముగా, విదుః= తెలిసికొనుచున్నారు. స్తోత్రేణ

స్తుతిచేత, అలం=చాలును, అహం=నేను, మృషా = అసత్యము, నప్రవచ్మి=చెప్పను.

మ॥ నినుస్తోత్రవ్యులలో గణింత్రు మొనగానింగా విధాత్రాదులె
ల్ల నజాండాదికసృష్టిలోనయిన లీలఁ వారునీముందు నెం
దునకుఁ గారిఁక, నుత్తమోత్తమఫలస్తోమంబునీకంటె లే
దని నీభక్తజనంబెఱుంగు, నిజమీశా! యింకఁజాలుఁ నుతుల్॥ 97

తా. శంభో! మహాదేవ! బ్రహ్మాదులగు ముప్పదిమూడుకోట్లదేవతలను స్తోత్రార్హులను లెక్కించునప్పుడు నిన్ను మొట్టమొదటవానిగా లెక్కపెట్టుచున్నారు. సృష్టిస్థితిలయసామర్థ్యరూపమైనమాహాత్మ్యమును గురించి చర్చించునప్పుడు, ధాన్యపురాశి యెగురఁబట్టునప్పుడు పొట్టంతయు దూరముగాఁ బోయినట్లు తామందఱు దూరమైపోయి సారమైన ధాన్యమునట్లు నిన్నుత్తమోత్తమునిగాఁగనుచున్నారు. దేవా! ఇవి వట్టిస్తుతిపాఠములుగావు. నేను చెప్పినదంతయు నిజముగాని యిసుమంతయు నసత్యము గాదు. సకల శ్రుతిస్మృతి ప్రసిద్ధము. స్వామీ! బ్రహ్మాదులందఱు మీసేవకులే గదా!

శుద్ధపత్రిక.

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
20	6	దొరకినదా	దొరకొనినదా।
28	1	నీవిచార	నవిచార
51	4	తరూల్లతున్న	తరూన్నసతున్న
59	4	బోడిచి	బోడిసి
72	1	లక్ష్మితో	లక్ష్మితో
77	4	టుత్పాదంబు	టుత్పాతంబు
98	10	స్వత్వతు	స్వత్వతు
123	11	దివ్యాభిషే.చా	దివ్యాభిషే.చాయా స్నే
127	9	వేదలిరు	తేదలిరు
	,,	నొచ్చు	నొచ్చు
138	8	నాద్యప్రియోగా	దర్భప్రక్రియోగా
159	7	గంబదివిన	గంబదివిన
174	4	త్స్వదం	త్స్వదపదస్థం